

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


ఎంపి మాగుంటకు ఇడి నోటీసులు

అవినాష్‌రెడ్డి పిటిషన్‌పై నేడు హైకోర్టు తీర్పు

3లో


ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

17-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 45, పేజీలు : 10+4 వెల : 6.50


# భగ్గుమన్న స్వప్నలోక్



గురువారం రాత్రి మంటల్లో సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్సు

మూడో అంతస్తులో చెలరేగిన మంటలు

5వ అంతస్తులో పలువురు చిక్కుకున్నట్లు అనుమానం.. ఊపిరాడక ఆరుగురు మృతి


మంటలార్పేందుకు 5 ఫైరింజన్లతో ప్రయత్నం

సంఘటన స్థలాన్ని పరిశీలించి పరిస్థితిని సమీక్షించిన మంత్రి తలసాని

దట్టమైన నల్లటి పొగతో నిండిన పరిసర ప్రాంతాలు

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 16,ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లో గురువారం రాత్రి సమయంలో స్వప్నలోక్ కాంప్లెక్సులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దక్కన్ మాల్ ఘటనను మరువక ముందే సికింద్రాబాద్ పరిధిలో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతి చెందిన వారిలో వెన్నెల, శ్రావణి, శివ, ప్రమీల, త్రివేణి, శ్రేయ, ప్రశాంత్ ఉన్నారు. వీరు ఊపిరి ఆడక చనిపోయినట్లుగా డాక్టర్లు గుర్తించారు. రిస్క్యూ టీమ్ వారిని ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే వారు ఊపిరి అందక ఇబ్బంది పడ్డారు. మొదట ఐదుగురు చనిపోగా, విషమ పరిస్థితిలో ఉన్న ప్రశాంత్ కూడా మరణించారు. స్వప్నలోక్ కాంప్లెక్సులో మూడో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పైకి ఎగసిపడ్డాయి. నాలుగు, ఐదు, ఆరు అంతస్తులో మొత్తం ప్రైవేటు కార్యాలయాలు ఉనాయి. మంటల ≫7

## కోపల్లె ఫార్మా కంపెనీలో భారీ అగ్నిప్రమాదం



**జీడిమెట్ల,మార్చి16 ప్రభాతవార్త:** జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఒక మూతపడ్డ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అయితే ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై తీవ్ర ఆందోళన చోటు చేసుకున్న చుట్టు పక్కల ప్రజలు మాత్రం తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి... జీడిమెట్ల పారిశ్రామికవాడ ఫేజ్3లో గల కోపల్లే ఫార్మా కెమికల్స్ లిమిటెడ్ కంపెనీలో గురువారం రాత్రి 8గంటల సమయంలో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ≫7

# ఇడి విచారణకు గైర్హాజర్



20న హాజరవ్వాలని కవితకు ఇడి తాజా నోటీసు

రామచంద్ర పిళ్లై కస్టడీ పొడిగింపు

అందరినీ కలిపి విచారించాలని ప్లాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి16:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో రోజుకో మలుపు తిరుగుతున్నది. ఈ కేసులో ఇప్పటికే పలువురు అరెస్ట్ అయ్యారు. వారిని సిబిఐ, ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో మరోసారి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్)నోటీసులు జారీ చేసింది. ఈనెల 20వ తేదీన వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ కవితకు ఈడీ వెల్లడించింది. అయితే అసలు గురువారంనాడు ఈడీ ఎదుట ఎమ్మెల్సీ కవిత దర్యాప్తులో భాగంగా హాజరు కావాల్సి ఉండింది. కానీ ఆమె హాజరు కాలేదు. ఈనెల 24న సుప్రీంకోర్టులో కవిత పిటీషన్ విచారణకు రానుంది. కానీ సుప్రీం విచారణకు ముందే కవిత ఈడీ ముందు హాజరు కావాలని నోటీసుల్లో వెల్లడించింది. కవిత ముందు ప్రస్తుతం మూడు ఆప్షన్లు ఉన్నాయి. మార్చి 20న ఈడీ విచారణకు హాజరుకాకపోవడం, ఈడీ సమన్లపై సుప్రీంకోర్టులో స్టే కోరడం, ముందస్తు బెయిల్‌కు వెళ్లడం మరి కవిత ఈ ఆప్షన్లను పరిశీలించే అవకాశం ఉంది. ఈనెల 11న దాదాపు 9 గంటల పాటు ఈడీ అధికారులు కవితను విచారించిన విషయం తెలిసిందే. ఈనెల 16న మరోసారి విచారణకు హాజరు కావాలని అదే రోజున నోటీసులు జారీ చేశారు. అయితే తాను హాజరుకాలేనని ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులకు కవిత లేఖ పంపారు. మరి కాసేపట్లో ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సి ఉన్న నేపథ్యంలో ఆమె తన లేఖను అధికారులకు పంపారు. సుప్రీంకోర్టులో ఈ కేసు విచారణకు ఉన్న కారణంగా ఈడీ విచారణకు రాలేకపోతున్నట్లు ఆమె పేర్కొన్నట్లు తెలిసింది. మరో రోజున విచారణకు హాజరు అయ్యేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈనెల 11న జరిగిన విచారణలో ఈడీ అధికారులు ≫2

## నేడు అత్యవసరంగా సుప్రీంకు అప్పీలు!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి16:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించ నున్నారు. గురువారంనాడు ఈడీ మరోసారి నోటీసులు ఇవ్వడంతో ఆమె.. తన పిటీషన్‌పై అత్యవసర విచారణ కోరుతూ సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. శుక్రవారం తమ పిటీషన్‌పై అత్యవసర విచారణ జరపాలని ఆమె కోరనున్నట్లు తెలుస్తోంది. సిజేఐ నేతృత్వంలోని బెంచ్ అత్యవసర విచారణ చేపట్టాలని, ఈడీ చట్ట వ్యతిరేకంగా ≫2

## స్నూప్‌గేట్ స్కాంలో సిసోడియా

సిబిఐ కేసు నమోదు



**న్యూఢిల్లీ, మార్చి 16:** ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీనేత మనీశ్ సిసోడియాపై మరో కేసు నమోదైంది. ఢిల్లీ ఫీడ్ బ్యాక్ యూనిట్‌లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సిబిఐ ఆయనపై కేసు నమోదు చేసింది. చట్టవ్యతిరేకంగా ఫీడ్‌బ్యాక్ యూనిట్‌ను రూపొందించడం, అమలు చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారురూ.36లక్షల నష్టం వాటిల్లిందని సిబిఐ అభియోగాలు మోపింది. ఢిల్లీలో 2015లో ఆప్ తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎఫ్‌బియూ యూనిట్‌ను ప్రారంభించిన విషయం విదితమే. ఢిల్లీ ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లో అవకతవకలకు సంబంధించి మనీశ్ సిసోడియాతో పాటు విజిలెన్స్ సెక్రటరీగా ఉన్న ఐఆర్ఎస్ అధికారి సుకేశ్ కుమార్ జైన్, ముఖ్యమంత్రికి ప్రత్యేక సలహాదారుగా ఉన్న రిటైర్డ్ సిఐఎస్ఎఫ్ డిఐజి రాకేశ్ కుమార్ సిన్హాపైనా సిబిఐ అభియోగాలు మోపింది. ఎఫ్‌బియుకు రాకేశ్ సిన్హా జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నారు. వీరితో పాటు ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ ≫2



గురువారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో రోడ్లపై కురిసిన వడగండ్లు

# ముంచెత్తిన వడగళ్లవాన

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో హఠాత్తుగా మారిన వాతావరణం

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో జోరుగా వడగళ్ల వాన

కాశ్మీర్‌లో మంచుకప్పినట్లు రోడ్లు

అకాల వర్షంతో రైతులకు కడగండ్లు

మామిడి పంటకు భారీ నష్టం

**మర్పల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఒక్కటే ఉక్కపోతతో వాతావరణం ఉక్కిరిబిక్కిరి చేసింది. ఒక్కసారిగా కారు మబ్బులు కమ్ముకుని ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన ఎడతెరిపి లేకుండా గంటపాటు కురిసింది. దీంతో మండల ప్రజలు ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరి అయ్యా రు. రోడ్లన్ని వడగండ్లతో కశ్మీర్‌ను తలపించాయి. ఈ జడివాన ఎక్కడ కురిసింది అనుకుంటున్నారా.. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో గురువారం వడగండ్ల వాన కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తీవ్రమైన ఎండతో వాతావరణం వేడెక్కింది. తదనంతరం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి కారుమబ్బులు కమ్ముకున్నాయి. కొద్దిసేపటికి గాలివాన కురవడం ప్రారంభమైంది. తదుపరి పెద్దపెద్ద వడగండ్లు పడటం ఆరంభమయ్యాయి. ఇండ్లపై రాళ్ళుపారేసిన మాదిరి వడగండ్లు పడుతుండటంతో ప్రజలు ఏంజరుగుతుందో అన్నభయాందోళనకు గురయ్యారు. ఇలా గంటపాటు వడగండ్ల వాన కురిసింది. దీంతోమర్పల్లి మండలకేంద్రంలోని రోడ్లన్ని మంచుతో ≫2

# మరో మూడు పరీక్ష పేపర్లు లీక్!

ప్రవీణ్ పెన్‌డ్రైవ్‌లో ఉన్నట్లు వెల్లడి

గుర్తించిన ఫోరెన్సిక్ ల్యాబ్, ప్రశ్న పత్రాల విక్రయాలపై విచారణ

ఎగ్జామ్ సెంటర్‌కు స్క్వాడ్‌గా వెళ్లి ఓ మహిళా అభ్యర్థికి 'కీ' పేపర్ అందజేత?



ప్రవీణ్, రేణుక (ఫైల్)

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి16:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పేపర్ లీకేజీ వ్యవహారంలో ఎన్నో మలుపులు తిరుగుతోంది. ఏఈ ప్రశ్నాపత్రం లీక్ కేసులో కొనసాగుతున్న సిట్ దర్యాప్తును ముమ్మరం చేశారు. పేపర్ లీకేజీలో ప్రధాన నిందితుడు ప్రవీణ్ అక్రమాలు ఒక్కోటి వెలుగులోకి వస్తున్నాయి. ఏఈ ప్రశ్నాపత్రంతోపాటు మరో 3 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు కూడా లీకైనట్టు అధికారులు భావిస్తున్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీమ్(సిట్) దర్యాప్తు కొనసాగుతోంది. ఏఈ ప్రశ్నాపత్రం మాత్రమే లీకైందని గుర్తించిన టీఎస్‌పీఎస్‌సీ అధికారులు మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) పరీక్షలను రద్దు చేస్తున్నట్టు బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ప్రవీణ్ దగ్గర ఉన్న పెన్‌డ్రైవ్‌లో ఏఈ ప్రశ్నాపత్రంతోపాటు మరో మూడు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు కూడా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఈనెల 12,15,16వ తేదీల్లో జరగాల్సిన టౌన్ ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలు కూడా ఉన్నట్టు సిట్ అధికారులు అనుమానించారు. దీంతో ప్రవీణ్ వద్ద ఉన్న సెల్‌ఫోన్‌తోపాటు నాలుగు పెన్‌డ్రైవ్‌లను సిట్ అధికారులు స్వాధీనంచేసుకొని ఫోరెన్సిక్(ఎఫ్ఎస్ఎల్)ల్యాబ్‌కు పంపించారు. వాటినివిశ్లేషించిన ఎఫ్ఎస్ఎల్ అధికారులు ప్రవీణ్ పెన్‌డ్రైవ్‌లో మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఉన్నట్టు గుర్తించినట్టు సమాచారం. వెటర్నరీ అసిస్టెంట్, టౌన్‌ప్లానింగ్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ ≫2



## తెలంగాణ సహా 6 రాష్ట్రాలకు కరోనా హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలోని ఆరు రాష్ట్రాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ఆరాష్ట్రాలను కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తంచేసింది. వైరస్ హటాత్తుగాపెరుగుతుండటంపై చర్యలుచేపట్టాలని ఆదేశాలు జారీచేసింది మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు వైరస్ కట్టడి ప్రణాళికలు వేగవంతంచేయాలని, పరీక్షలు, చికిత్స, కేసుల గుర్తింపు, వ్యాక్సినేషన్ ముమ్మరంచేయాలని సూచించింది. స్థానికంగా ఈ వైరస్ మరింతప్రభలే అవకాశం ఉన్నందున తక్షణ చర్యలుప్రారంబించాలని సూచించింది. దేశవ్యాప్తంగా నాలుగు నెలల తర్వాత మొదటిసారి 700 కేసులు గడచిన 24 గంటల్లోనమోదయ్యాయి. దీనితో క్రియాశీలకేసులు ఇపుడు 4623కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. గత ఏడాది ఇదేరోజు నవంబరులో 734 కేసులు నమోదయ్యాయి. వైరస్ ≫2

## హన్మకొండలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

యాజమాన్య వేధింపులే కారణమా?

విద్యార్థి సంఘాల నిరసనలు

కాలేజి ఫర్నీచర్ ధ్వంసం.. పలువురి అరెస్టు



నాగజ్యోతి (ఫైల్)

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** హన్మకొండ నక్కలగుట్టలోని సువిద్య జూనియర్ కళాశాలలో బుదవారం రాత్రి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మురారిశెట్టి నాగజ్యోతి బుధవారం జరిగిన ఇంటర్ మొదటి పరీక్షకు హాజరై కళాశాల హాస్టల్‌లో తన రూమ్‌లో ఉరివేసుకోగా అది గమనించిన సహచర విద్యార్థులు, మిత్రులు గమణించి కళాశాల యజమాన్యానికి సమాచారం ఇవ్వగా వెంటనే యాజమాన్యం చేరుకొని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరళించి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. మెరుగైన వైద్యం కోసం ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం నాగజ్యోతి మృతిచెందిందింది. ఇట్టి సంఘటన హన్మకొండ నగరంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామానికి చెందిన నాగజ్యోతి ఆత్మహత్య పాల్పడిన సంఘటనపై పలు అనుమానాలు నాగజ్యోతి బందువులు, తల్లిదండ్రులు పలు విద్యార్థి సంఘాలు పలు అనుమానాలు వ్యక్తంచేస్తూ నాగజ్యోతి ఆత్మహత్యకు కళాశాల యాజమాన్య వేదింపులే కారణమని కళాశాలముందు పలువిద్యార్థి సంఘాల ≫2



పట్టుబడ్డ నకిలీ నోట్ల కట్టలు

## లక్షల్లో నకిలీ నోట్లు

ఎపి-తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో చెలామణి

ముఠాను అరెస్టు చేసిన చింతూరు పోలీసులు

44.5 లక్షల నకిలీ నోట్లు స్వాధీనం

9 మంది నిందితుల అరెస్టు

**చింతూరు మార్చి 16 ప్రభాతవార్త:** నకిలీ నోట్లను దర్జాగా చెలమణి చేస్తున్న 9 మంది ముఠా సభ్యులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా యస్.పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ దొంగనోట్లను ముద్రించి చెలమణి చేస్తున్న 9 మంది ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 44.5 లక్షల నకిలీ నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నామని, నోట్ల ముద్రణ కోసం వాడుతున్న కంప్యూటర్లు, ప్రింటర్లను, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా యస్.పి. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణాలోని పాల్వంచలో పొదిలి రవి కుమార్ ఇంటివద్ద దొంగనోట్లను ముద్రించి మూడు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా చెలమణి చేస్తున్నారని, ఆ విషయం తమ దృష్టి రావటంతో తమ సిబ్బందిని అలెర్ట్ చేయటంతో నిందితులు పట్టుబడినట్టు తెలిపారు. నకీల నోట్ల ముఠ గుట్టు రట్టు చేసేటందుకు ఎటపాక సిఐ గజేంద్రకు ఆదేశాలు జారిచేయటంతో వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక యస్.ఐ.ల ఆధ్వర్యంలో నకిలీ నోట్ల చెలమణి ముఠాపై దృష్టిసారించారని. బుధవారం రాత్రి వి.ఆర్.పురం మండలం రేఖపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో దాడులు చేసి 9 మంది ఆదుపులోకి తీసుకున్నారని, వారిని విచారించటంతో మొత్తం వ్యవహారం బయటపడిందిని తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పొదిలి మురళి, జంగం శ్రీనివాస్, కఠారి సామ్రాజ్యం, గౌడుగోళ్ళ కిరణ్‌కుమార్, వేముల పుల్లారావు, కొనకాళ్ళ చిట్టిబాబు, పొదిలి శ్రీనివాస్, పాకనాటి నాగేశ్వరరావు, పసుపులేటి ఉమేష్‌చంద్రలు ఉన్నారు. వారి వద్ద నుంచి నకిలీనోట్లతోపాటు నోట్ల తయారికి వాడుతున్న క్వాలీజెన్స్ సోడియం థైసోలేట్ ద్రావణం, ఐయోడిన్, ≫2



గురువారం సిఎం కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న కొత్త ఎమ్మెల్సీ దేశపతి

## ఎమ్మెల్సీలుగా ముగ్గురు ఏకగ్రీవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి 16:** తెలంగాణలో ఎమ్మెల్యేల కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎసన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల పరిశీలన పూర్తయ్యే నాటికి నాలుగు నామినేషన్లు దాఖలు కాగా, అందులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలలో దిగిన పాలమూరి కమల నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. మిగిలిన బిఆర్ఎస్ అభ్యర్థులు చల్లా వెంకట్రామిరెడ్డి, దేశపతి శ్రీనివాస్, నవీన్‌కుమార్ కూర్మయ్యగారి నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయినట్లుగా వెల్లడించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుముగిసింది. అనంతరం ≫7



వడగళ్ల వానకు నేలమట్టమైన టమాట పంట

# ముంచెత్తిన వడగళ్లవాన

కప్పబడిన కశ్మీర్ రోడ్లను తలపించాయి. ఓ పక్క వడగండ్లు కనువిందు చేస్తున్న..మరో పక్క రైతులను దిగాలు చెందేలా చేశాయి. ఈ సీజన్‌లో రైతులు మామిడి, మొక్కజొన్న, నీళ్ళ జొన్న పంటలు మండలంలో అధికంగా పండిస్తారు. వడగండ్ల వాన కురువడంతో రైతులకు కడగండ్లు మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మర్పల్లి మండల కేంద్రంలో కురిసిన వడగండ్ల వర్షానికి మామిడి కాయలతో పాటు చెట్లకు ఉన్న ఆకులు సైతం రాలిపో వడంతో అన్నదాతకు అపార నష్టం వాటిల్లిందని అన్నదాతలు గగ్గోలు పెడుతున్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని రోడ్లన్ని దాదాపు 2 గంటల పాటు వడగండ్లతో కప్పబడింది. అటుగా వెళ్ళే వాహనదారులు కశ్మీర్, స్విడ్జర్‌ల్యాండ్‌ను తలపించేలా వడగండ్ల వాన కురిసిందంటూ ముచ్చటించుకున్నారు. మర్పల్లి మండల కేంద్రంతో పాటు బూచన్‌పల్లి, కొత్లాపూర్, పట్లూరు, కొంశట్‌పల్లి గ్రామాలలో వడగండ్ల వాన కురియగా, మిగతా గ్రామాల్లో తేలికపాటి వర్షం కురిసింది. ఇలాంటి వడగండ్ల వాన ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో కురువలేదని పలువురు వృద్ధులు పేర్కొంటున్నారు. ఏదిఏమైనా..వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వచ్చేలా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ సహా 6 రాష్ట్రాలకు కరోనా హెచ్చరిక

విస్తరించకుండా తక్షణ కట్టడి కార్యాచరణ అమలుచేయాలని సూచించింది. క్షేత్రస్థాయినుంచి కట్టడి కార్యాచరణ వేగవంతం కావాలని కొవిడ్19 ప్రమాణాలను విధిగా పాటించేలాచూడాలని సూచించింది. ఆరోగ్యకార్యదర్శి రాజేష్ భూషన్ ఈమేరకు రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలకు లేఖలురాసారు. కొవిడ్‌పరీక్షలను వేగవంతంచేయాలని కోరింది. ప్రస్తుతం మొత్తంకేసుల్లో క్రియాశీలకేసులు 0.01శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కొవిడ్ రికవరీరేటు 98.80శాతంగా ఉంది. అయినా కూడా ఆరు రాష్ట్రాల్లో మళ్లీ విజృంభిస్తుండటంపై జాగ్రత్తలుతీసుకోవాలనికోరింది. దేశవ్యాప్తంగా రికవరీలు 4,41,57.297 ఉన్నాయని, మరణాల రేటు మొత్తంకేసుల్లో 1.19శాతంగా ఉందని, 220.64 కోట్ల కొవిడ్ వ్యాక్సిన్ టీకాలు ఇప్పటివరకూ వేసినట్లు కేంద్రం ప్రకటించింది.

# లక్షల్లో నకిలీ నోట్లు

ఎప్సన్ కలర్ ప్రింటర్,కెనాన్ బ్లాక్ ప్రింటర్,సిపియు,మోనిటర్,ల్యామినేటర్,బండిల్స్, స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 9 మంది నిందితులపై దుర్గి, మాచర్ల, విస్సన్నపేట, జంగారెడ్డిగూడెం,చేబ్రోలు,అశ్వరావుపేట వంటి ప్రాంతాల్లో కేసులు ఉన్నాయని తెలిపారు. ఇంకా ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయాల్సి ఉందని,ఇప్పటికే ఈ ప్రాంతాల్లో కొంత మేర నకిలీ నోట్లు చెలమణి ఆయ్యాయని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యస్.పి.కోరారు.ఈ సందర్భంగా దొంగనోట్ల కేసును ఛేధించటంలో కీలకపాత్ర వహించిన సిఐ గజేంద్రకుమార్ ఎటపాక,యస్.ఐ పార్ధసారధి ఎటపాక,యస్.ఐ.దుర్గాప్రసాద్ వి.ఆర్.పురం,యస్.ఐ.వెంకటేష్ కునవరం,వారి సిబ్బంది విక్టర్‌బాబు, జయచంద్ర,రామాజనేయులు, వెంకటేశ్వరరాజు,రవి,నిర్మలకుమార్,యస్.వి.ప్రసాద్,చినబాబు,వెంకటరత్నం,పియస్‌డి శ్రీనివాస్,శ్రీనుబాబు, దుర్గారావు,రామకృష్ణ,సూర్యకుమార్ ,నజీర్, వీరబాబులను యస్.పి.అభినందించారు.ఈ సమావేశంలోఓయస్‌డి రంపచోడవరం కృష్ణకాంత్, చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి పాల్గోన్నారు.



గురువారం కోచిలోని ఐఎన్ఎస్ విక్రాంత్ వద్ద రాష్ట్రపతి ముర్ము

# మరో మూడు పరీక్ష పేపర్లు లీక్!

పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు ప్రవీణ్ పెన్‌డ్రైవ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే దీనిపై టీఎస్‌పీఎస్సీ అధికారులు గానీ, సిట్ అధికారులు గానీ ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో దశలో ఉన్నందున ఎలాంటి వివరాలు వెల్లడించినా నిరుద్యోగుల్లో ఆందోళన నెలకొంటుందని.. సమాచారం వెల్లడించడం సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. గత నెల ఫిబ్రవరి 25న కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌కు చెందిన కంప్యూటర్‌లోకి చొరబడిన ప్రవీణ్,రాజశేఖర్‌రెడ్డి... అందులోని పరీక్షా పత్రాలను పెన్‌డ్రైవ్‌లోకి కాపీ చేసుకున్నారు. కంప్యూటర్‌లో ఎక్కువ ఫైల్స్ ఉండటంతో రాజశేఖర్‌రెడ్డి ప్రశ్నాపత్రాలను గుర్తించలేకపోయాడు.దీంతో అందులో ఉన్న సమాచారాన్ని మొత్తం పెన్‌డ్రైవ్‌లలోకి బదిలీ చేశాడు. 4 పెన్‌డ్రైవల్‌లలో ఫైల్స్‌ని కాపీ చేసి వాటిని ప్రవీణ్‌కు ఇచ్చాడు. పెన్‌డ్రైవ్‌లోని సమాచారాన్ని ప్రవీణ్ తన కంప్యూటర్‌లోకి కాపీ చేసుకొని... అందులో ఏఈ ప్రశ్నాపత్రాన్ని ప్రింట్ చేసుకుని రేణుకకు ఇచ్చినట్లు తేల్చారు. రాజశేఖర్ ఫైల్స్‌ను కాపీ చేసే సందర్భంలో ఇప్పటికే ముగిసిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు సైతం పెన్‌డైవ్‌లోకి బదిలీ అయినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో పాటు టౌన్‌ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్‌తో పాటు ఈనెల చివరలో జరగబోయే పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు కూడా ఉన్నట్లు తేలింది. ప్రవీణ్ ఎన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు కాపీ చేసుకున్నాడు... వాటిలో ఏయే ప్రశ్నా పత్రాలు విక్రయించాడనే దానిపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులు ఇప్పటికే 9 మందిని కస్టడీకి తరలించిన విషయం తెలిసిందే. నిందితులను పోలీసుల కస్టడీకి తీసుకొని ప్రశ్నిస్తే పూర్తి వివరాలను తెలుస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రధాన నిందితుడు ప్రవీణ్ ఏఈ ప్రశ్నాపత్రం రేణుకకు విక్రయించగా మిగిలిన ప్రశ్నపత్రాలు ఎవరికి విక్రయించడానే దానిపై సిట్ అధికారులు దృష్టి సారించి.. ఆ కోణంలో విచారణను కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఒక ఎగ్జామ్ సెంటర్‌కు ప్రవీణ్ వెళ్లినట్లు సిట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏఈ పరీక్ష జరిగిన మార్చి 5వ తేదీన స్క్వాడ్‌గా ప్రవీణ్ వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. స్క్వాడ్‌గా వెళ్లి ఓ మహిళా అభ్యర్థికి కీ' పేపర్ ఇచ్చినట్లు అనుమానిస్తున్నారు. ప్రవీణ్ మొత్తం ఎన్ని పేపర్లు లీక్ చేశాడనే కోణంలోనూ సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే టిఎస్‌పిఎస్సీలో ఉన్న సిబ్బంది నెట్‌వర్క్ సెక్షన్‌ను అధికారులు పూర్తిగా పరిశీలించారు. ఇప్పటి వరకు అరెస్టయిన 9 మందే కాకుండా మరికొంత మంది సైతం ఉన్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఇడి విచారణకు గైర్హాజర్

అడిగిన పత్రాలను న్యాయవాది భరత్ ద్వారా కవిత పంపారు. ఈడీకి రాసిన లేఖలో మహిళలను కార్యాలయానికి పిలిచి విచారించొద్దు, ఆడియో,వీడియో విచారణకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అధికారులు తన నివాసానికి వచ్చి విచారణ చేయవచ్చని కోరారు. ఈనెల 11న జరిగిన విచారణకు పూర్తిగా సహకరించానని, ఈడీ ప్రశ్నలకు తాను తెలిసిన మేరకు సమాధానాలు చెప్పానని పేర్కొన్నారు. ఈనెల 11న రాత్రి 8 గంటల వరకు విచారించారని, 16న మళ్లీ రావాలని 11వ తేదీన సమన్లు ఇచ్చారని, వ్యక్తిగతంగా రావాలని సమన్లలో పేర్కొనలేదన్నారు. తన ప్రతినిధిగా తన న్యాయవాది భరత్‌ను ఈడీకి పంపుతున్నానని, మీరు అడిగిన వివరాలు భరత్ ద్వారా పంపానని, తన హక్కుల రక్షణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించానని, ఈ నెల 24న నా పిటీషన్ సుప్రీంకోర్టులో విచారణకు రానుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే మరో తేదిని ఖరారు చేస్తూ కవితకు ఈడీ నోటీసులు జారీ చేసింది.
మరోవైపు ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జారీ చేసిన సమన్లను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మరోసారి విచారణకు హాజరు కావాలని ఆదేశించిన నేపథ్యంలో ఈమె సర్వోన్నత న్యాయస్థానంలో పిటీషన్ వేశారు. ఈ కేసును ఆమె తరఫు న్యాయవాదులు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందు ప్రస్తావించి... అత్యవసర విచారణ చేపట్టాలని కోరగా... కానీ సీజేఐ(సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి) వెంటనే విచారణ చేపట్టడానికి నిరాకరించారు. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీ వరకు వాయిదా వేశారు. ఇక కవిత ఈడీ విచారణ నేపథ్యంలో బుధవార ఉదయమే ఆమె ఢిల్లీ చేరుకున్నారు. ఆమె అక్కడ మహిళా రిజర్వేషన్లపై విపక్షాల నేతలతో కలిసి రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాగా, ఆమె 16న ఉదయం ఈడీ విచారణకు హాజరవుతానని చెప్పినప్పటికీ తర్వాత ఆమె హాజరు కాలేదు. ఆమెకు మద్దతుగా నిలిచేందుకు రాష్ట్రమంత్రులు కెటిఆర్,హరీశ్‌రావు,ఎర్రబెల్లి దయాకర్‌రావు,శ్రీనివాస్‌గౌడ్,సత్యవతి రాథోడ్ పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఢిల్లీకి వెళ్లారు.

**కవితను ఈడీ వేధిస్తోంది: లాయర్ సోమా భరత్**

ఎమ్మెల్సీ కవితపై ఈడీ అధికారులు అన్యాయంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని ఈమె తరఫు న్యాయవాది సోమా భరత్ అన్నారు. అనారోగ్యం అని అసత్య ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మహిళను ఇంటి వద్దే విచారించాలని తెలిపారు. కవితకు ఈడీ సమన్లపై సుప్రీంకోర్టులో తాము దాఖలు చేసిన పిటీషన్ ఈనెల 24న విచారణకు రానుందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చే తదుపరి ఆదేశాల ప్రకారమే తాము ముందుకెళ్తామని స్పష్టం చేశారు. విచారణకు మళ్లీ ఎప్పుడు రావాలో ఈడీ చెప్పలేదని ఆయన పేర్కొన్నప్పటికీ ఆ తర్వాత 20వ తేదీ రావాల్సిందేనని ఈడీ నోటీసులు జారీ చేసింది.

**రామచంద్ర పిళ్లై కస్టడీ 20 వరకు పొడిగింపు**

కాగా, మార్చి 16న రామచంద్ర పిళ్లైనిరౌస్ ఎవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపర్చింది. రామచంద్ర పిళ్లై కస్టడీ పొడిగించాలని ఈడీ కోర్టును కోరింది. ఈ మేరకు పిళ్లైకు ఈనెల 20 వరకు కస్టడీ పొడిగించింది. కవితతో కలిసి విచారించాలి. అయితే కవిత ఇవాళ గురువారంనాడు విచారణకు హాజరుకాలేదని ఈడీ తెలిపింది. అందర్ని కలిపి విచారిస్తే ఎలా అని స్పెషల్ కోర్టు ధర్మాసనం ఈడీని ప్రశ్నించింది. లిక్కర్ కేసులో కవిత అనుమానితురాలని ఈడీ కోర్టుకు తెలిపింది. కవితను పిళ్లైతో కలిపి విచారించాలని ఈడీ కోర్టును కోరింది.

**హైదరాబాద్ ఈడీ ఆఫీస్ వద్ద భారీ భద్రత**

ఢిల్లీలో ఈడీ కార్యాలయంలో కవిత విచారణకు హాజరు కావాల్సిన ఉన్న నేపథ్యంలో హైదరాబాద్‌లో ఈడీ ఆఫీస్ వద్ద భద్రత ఏర్పాటుచేశారు. కవితకు మరోసారి ఈడీ నోటీసులకు నిరసనగా బిఆర్ఎస్ కార్యకర్తలు ముట్టడిస్తారేమోనని ముందు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టారు. ఈడీ కార్యాలయం ద్వారాన్ని మూసివేశారు.

# నేడు అత్యవసరంగా సుప్రీంకు అప్పీలు!

వ్యవహరిస్తోందని ఈమేరకు తనకు జారీ చేసిన నోటీసులు రద్దు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆమె తన లాయర్ ద్వారా కోరనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, ఇప్పటికే ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై ఈనెల 24వ తేదీన విచారణ జరపుతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే గురువారం ఈడీ విచారణకు ఆమె హాజరు కాకపోవడం, ఆ వెంటనే 20వ తేదీన తమ ఎదుట హాజరు కావాల్సిందేనని ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో... హైదరాబాద్‌కు తిరుగుపయనం కావాల్సిన ఆమె... అక్కడే ఢిల్లీలో ఉండే న్యాయ నిపుణుల సలహాలు తీసుకున్నారు. అనంతరం ఆమె సుప్రీంను ఆశ్రయించాలని నిర్ణయించుకున్నారు. ఒకవేళ కవిత పిటీషన్‌ను మార్చి 17న సుప్రీంకోర్టు విచారిస్తే ఆమెను ఈడీ విచారించడంపై స్పష్టత రానుంది.




కళాశాల వద్ద ఫర్నీచర్‌ను ధ్వంసం చేసిన దృశ్యం

# హన్మకొండలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ఆధ్వర్యంలో గురువారం కళాశాల ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. కోపోద్రిక్తులైన విద్యార్థి సంఘాల నాయకులు, నాగజ్యోతి బంధువులు కళాశాలలోని ఫర్నిచర్‌ను ద్వంసం చేశారు. ఇంతలోనే పోలీసులు రంగ ప్రవేశం చేసి సమస్యను సర్దుమనిగేలా భారీ పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి విద్యార్థి సంఘాల నేతలను సముదాయించారు. కాగా కళాశాల యాజమాన్య నిర్లక్ష్యమే నాగజ్యోతి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలని, కళాశాల యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాలను వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. కాగా నాగజ్యోతి తల్లిదండ్రులు, బంధువులు నాగజ్యోతి మృతి పట్ల విలపించిన తీరు పలువురిని కంటతడిపెట్టించింది. కాగా హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో కళాశాల యాజమాన్యం పాత్ర ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. కాగా తమ కూతురు పై చదువులు చదివి మంచి ఉద్యోగం ఏస్తుందని భావించి కళాశాలకు పంపిస్తే శవమై వచ్చిందని నాగజ్యోతి తల్లిదండ్రులు బోరున విలపించారు. కళాశాల యాజమాన్య వేదింపులా... మరిలేక సిబ్బంది వేదింపులా..? మరైమైనా ఇతర కారణాలు ఉన్నాయా..? కోనంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ధర్నా నిరసన చేసే క్రమంలో కాలేజీ యాజమాన్యం కానీ, ప్రిన్సిపాల్ కానీ స్పందించకపోవడంతో పలు విద్యార్థి సంఘాలు యజమాన్య నిర్లక్ష్యం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

**కుదిరిన రాజీ... మృతురాలి కుటుంబానికి పదిలక్షల నష్టపరిహారం...?**

విద్యార్థి సంఘాల, మృతురాలి బంధువుల ఆందోళనతో దిగివచ్చిన కళాశాల యాజమాన్యం మృతురాలి నాగజ్యోతి కుటుంబీకుల బంధువుల మధ్య పాలకుర్తి నియోజకవర్గ అధికార పార్టీ నేతలు కొందరు గురువారం సాయంత్రం రాజీ కుదిర్చినట్లు తెలిసింది. మృతురాలి నాగజ్యోతి కుటుంబానికి నష్టపరిహారం క్రింద కళాశాల యాజమాన్యం రూ. పదిలక్షలు నష్టపరిహారాన్ని కళాశాల యాజమాన్యం చెల్లించే విధంగా పెద్ద మనుషులు తీర్మాణించడంతో గొడవసర్దుమనిగింది. కాగాగురువారం సాయంత్రం రాజీ కుదురడంతో మృతురాలి నాగజ్యోతి స్వస్థలమైన కొడకొండ్ల మండలం ఎడునూతల గ్రామానికి మృతుదేహాన్ని తరళించారు.

## వారం - వర్జ్యం

17-3-2023 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
దశమి ఉ.10-47; ఉత్తరాషాఢ రా.12-05
వర్జ్యం ఉ.09-11 ల 10-40
తిరిగి వర్జ్యం రా.03-48 ల 05-17
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ప్రయాణ సూచన.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**మిథునం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్య సమస్యలు.

**కర్కాటకం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలు. సామాన్య ధన లాభం.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను కలుస్తారు.

**కన్య:** ఊహించని వార్తలు వింటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంతానాభివృద్ధి గురించి చేసే ఆలోచనలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వాహన యోగం. ఆలోచనలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కుంభం:** గృహ లాభం. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి.

**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను కలుస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## స్నూప్‌గేట్ స్కాంలో సిసోడియా

సంయుక్త ఉపడైరెక్టర్ ప్రదీప్ కుమార్ పంజ్ లతో పాటు ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లో పనిచేస్తోన్న సతీష్ క్షేత్రపాల్, గోపాల్ మోహన్‌లపైనా కేసు నమోదయింది. ఇక ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీశ్ సిసోడియాను సిబిఐ ఇదివరకే అరెస్టు చేసింది. దాంట్లో జైలుకు వెళ్లిన ఆయన్ను ఇటీవల ఈడీ అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్న విషయం విదితమే. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ప్రకారంచూస్తే నేరపూరిత కుట్ర, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం, ప్రభుత్వ ఉద్యోగిగా నమ్మకం వమ్ముచేయడం, మోసం లక్ష్యంగా ఫోర్జరీ, ఫోర్జరీ పత్రాలను అసలు పత్రాలుగా చూపించడం వంటివాటితోపాటు ఖాతాల్లో అవకతవకలు, ప్రభుత్వ ఉద్యోగికి నేరపూరిత ప్రవర్తన అన్న సెక్షన్లపై కేసులునమోదుచేసింది. ఫీడ్‌బ్యాక్‌యూనిట్‌ను ఆప్‌ప్రభుత్వం 2015లో ఏర్పాటుచేసింది. రాజకీయ నిఘా సమాచారం సేకరించడం, గూఢచర్యం చేసేందుకు ఈ విభాగం ఏర్పాటయింది. ఢిల్లీప్రభుత్వ పరిధిలో అవినీతిని కట్టడిచేసేందుకు ఈ ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లు పనిచేస్తాయి. 2016లో ఏర్పాటయిన ఎఫ్బీయు ఒక కోటి రూపాయలు గూఢచర్య సేవల వ్యయంకోసం కేటాయించిందని సిబిఐ ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచింది. ఈ ప్రాజెక్టుకు కేటాయించిననిధులను కూడా దుర్వినియోగంచేసిందని ఆరోపణలున్నాయి. ఫిబ్రవరి 17వ తేదీనే హోంమంత్రిత్వశాఖ సిబిఐకు ఎఫ్ఐఆం నమోదుచేసేందుకు అనుమతినిచ్చింది. 1988 అవినీతినిరోధక చట్టం సెక్షన్ 17 ప్రకారం కేసునమోదయింది. లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ కేసును హోంశాఖ సిఫారసుచేసింది. సిసోడియా మరికొందరిపై ప్రాథమిక ఆధారాలున్నాయని, వారిని ప్రసాక్యూట్‌చేసేందుకు రుజువులున్నట్లు తెలిపింది. లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా కూడా కేసు దర్యాప్తునకు సిబిఐ కి అనుమతిచ్చారు. సిల్వర్ షీల్డ్ డిటెక్టివ్స్ పేరిట ఆప్ ప్రభుత్వం ఒక కొత్త యూనిట్‌ను ఏర్పాటుచేసి రహస్యసమాచారం సేకరణకు ఉపక్రమించిందని, నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఈనిధుల్లో కొత్తం మత్తాన్ని అవినీతి నిరోధకవిభాగం సలహాదారు గోపాల్‌మోహన్ పర్యవేక్షణలో జరిగేదన్నారు. స్నూప్‌గేట్ ఆపరేషన్‌గా పేర్కొంటున్న ఈ కుంభకోణాన్ని ఢిల్లీ బిజెపి తూర్పారబట్టింది. ఎంపిలు, ఎమ్మెల్యేల సమాచారం సేకరించడం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అధికారులు, జడ్జిలనుంచి సైతం నిఘా సమాచారం సేకరించే కుట్రలుచేసిందని ఆరోపించారు. విజిలెన్స్ విభాగానికి చెందిన అంశాలే 60శాతం నివేదికలు వచ్చినట్లు తేలింది. 40శాతం రాజకీయ నాయకులపై గూఢచర్యంకు సంబంధించిన నివేదికలని తేల్చింది. 17 మంది కాంట్రాక్టు ఉద్యోగులతో ఎక్కువమంది వీరిలో ఐబినుంచి రిటైర్ అయినవారితోనే ప్రారంభించారు. ఎఫ్‌బియు ఏర్పాటు,పోస్టుల సృష్టికిలెఫ్టినెంట్ గవర్నర్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదన్నారు. విజిలెన్స్‌పరిధిలోనే ఈ పోస్టులు సృష్టించినా ఎఫ్‌బియు యూనిట్‌నేరుగా సిసోడియాకు రిపోర్టుచేస్తున్నదని, ఇది నిబంధనలకు విరుద్ధమని సిబిఐ తన ఎఫ్ఐఆర్‌లో వెల్లడించింది.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:16/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 285976
2nd Prize Rs.7000/- 33419
3rd Prize Rs.3500/-
45298 47616 55146 56820 63558
75412 84237 85763 93813 96006
4th Prize Rs.200/-
0135 0863 1361 2596 4880 5494 6042
6491 9736 9927
5th Prize Rs.100/-
0136 2383 3151 4440 4954 5341 6825
9063 9486 9979
6th Prize Rs.50/-
0014 1152 2636 4274 5226 7254 9234
0109 1195 2703 4286 5617 7287 9408
0140 1347 2707 4289 5691 7334 9473
0197 1450 2799 4319 5710 7533 9567
0245 1455 3062 4378 5922 7545 9625
0324 1505 3120 4679 5951 7561 9777
0480 1511 3203 4710 5984 7692 9849
0566 1532 3420 4792 6097 7821 9866
0624 1710 3508 4826 6156 7951 9884
0668 1819 3530 4949 6279 8472 9945
0744 2270 3780 4963 6284 8478
0767 2281 4128 4976 6334 8646
0801 2378 4155 4980 6388 8910
1011 2413 4165 5188 6465 9174
1110 2630 4217 5210 6523 9183

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 512657
2nd Prize Rs.7000/- 86968
3rd Prize Rs.3500/-
01406 19514 25787 33536 45322
45563 47374 69203 70663 98013
4th Prize Rs.200/-
0125 1142 2108 3022 4497 5344 6323
6738 7408 9499
5th Prize Rs.100/-
1476 1858 2184 2267 2340 3328 4660
6169 7630 8000
6th Prize Rs.50/-
0075 1194 2136 3532 5309 8130 9383
0208 1251 2256 3546 5560 8225 9476
0233 1271 2336 3761 5586 8408 9587
0675 1282 2563 3898 5763 8458 9649
0772 1422 2743 3960 5784 8514 9790
0891 1449 2766 4027 5885 8601 9835
1038 1561 2836 4119 5954 8726 9848
1045 1672 2873 4374 6361 8764 9904
1072 1804 2882 4385 6644 8783 9945
1085 1822 2922 4415 6715 8842 9971
1089 1844 2983 4515 7013 8975
1101 1890 3020 4519 7297 9024
1111 1926 3109 4657 7432 9136
1130 2042 3424 4724 7531 9140
1136 2083 3513 5178 7597 9188

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:16/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 136428
2nd Prize Rs.7000/- 39310
3rd Prize Rs.3500/-
01009 11603 32014 41804 44682
50298 59684 65996 86602 92377
4th Prize Rs.200/-
1046 1070 3757 4057 5466 6287 6513
7614 7759 8630
5th Prize Rs.100/-
0081 0476 0939 1686 2183 4293 4570
5360 7342 9014
6th Prize Rs.50/-
0041 1220 2197 3695 5881 7480 9227
0170 1287 2391 3788 5886 7551 9232
0289 1454 2652 3996 6008 7621 9359
0302 1486 2690 4029 6093 7634 9416
0338 1525 2775 4036 6097 7700 9512
0393 1806 2820 4094 6118 8020 9550
0618 1810 2945 4332 6424 8382 9765
0702 1833 3036 4751 6516 8446 9798
0837 1841 3138 4906 6807 8469 9845
0941 1920 3416 5280 6816 8784 9898
0967 2033 3424 5338 6860 8798
1001 2070 3500 5382 6999 8816
1028 2072 3566 5392 7004 9011
1038 2107 3567 5568 7258 9021
1140 2148 3570 5604 7478 9060

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 539692
2nd Prize Rs.7000/- 14731
3rd Prize Rs.3500/-
01947 02796 08080 26594 39926
45571 80557 86216 88808 94357
4th Prize Rs.200/-
2125 2769 3700 3881 4343 4807 4852
6412 7194 8234
5th Prize Rs.100/-
0254 0493 0979 1485 2379 2577 3763
5032 7061 9520
6th Prize Rs.50/-
0041 1630 2957 4514 5810 7962 9269
0077 1655 3044 4546 5925 8291 9308
0344 1682 3092 4634 6057 8298 9350
0439 1693 3275 4722 6153 8310 9402
0500 1716 3402 4748 6365 8376 9476
0517 1902 3405 4830 6388 8402 9624
0641 2231 3446 4933 6825 8440 9703
0841 2337 3497 4936 6836 8589 9715
0990 2411 3515 5002 6942 8707 9912
1137 2460 3814 5046 7083 8874 9933
1210 2478 3831 5388 7098 9033
1261 2539 4124 5481 7272 9164
1265 2751 4287 5689 7289 9175
1344 2787 4295 5732 7583 9182
1435 2860 4315 5794 7742 9188

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:16/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 891845
2nd Prize Rs.7000/- 97340
3rd Prize Rs.3500/-
10472 17992 20570 27395 30238
40531 41292 86634 87978 98032
4th Prize Rs.200/-
1370 1526 3637 3880 4470 8039 8169
8643 9481 9737
5th Prize Rs.100/-
2471 2935 3887 6027 6073 6214 6387
8127 8149 9733
6th Prize Rs.50/-
0084 1364 3010 4350 5700 6810 9386
0270 1397 3046 4548 5780 6960 9421
0280 1547 3102 4981 5790 6982 9425
0319 1617 3145 4983 6063 7086 9492
0355 1838 3154 5045 6109 7124 9588
0429 1884 3158 5066 6116 7177 9779
0448 2025 3264 5138 6130 7205 9921
0542 2123 3415 5207 6186 7460 9947
0578 2578 3518 5225 6295 7545 9949
0614 2610 3661 5339 6328 7648 9955
0778 2638 3932 5401 6414 8370
0815 2717 4199 5430 6609 8439
1105 2792 4213 5650 6756 8641
1146 2888 4220 5657 6766 9082
1262 3008 4302 5689 6784 9140

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 157964
2nd Prize Rs.7000/- 66498
3rd Prize Rs.3500/-
12445 30660 32245 33322 43491
55174 55461 69652 76789 91849
4th Prize Rs.200/-
0180 2267 5574 5710 6958 7381 7557
8595 8617 9460
5th Prize Rs.100/-
0689 1303 4855 4992 5434 5696 6925
7325 9559 9849
6th Prize Rs.50/-
0129 2238 3532 5022 6415 7930 9000
0301 2447 3535 5086 6509 7952 9408
0303 2498 3707 5348 6603 8018 9506
0340 2617 3773 5432 6653 8212 9527
0472 2621 3775 5476 6702 8241 9581
0569 2775 4013 5657 6704 8256 9587
0704 2807 4062 5714 6750 8519 9606
0738 3061 4125 5770 6888 8559 9759
1113 3095 4339 5975 7162 8582 9824
1302 3114 4381 5980 7179 8618 9897
1628 3199 4406 6031 7208 8746
1736 3222 4426 6058 7228 8749
1781 3263 4524 6212 7291 8764
1795 3426 4647 6312 7547 8786
2149 3464 4921 6337 7555 8945

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:16/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 425831
2nd Prize Rs.7000/- 96676
3rd Prize Rs.3500/-
18020 29848 41630 49863 51639
63590 70426 72364 88533 98688
4th Prize Rs.200/-
0413 0486 2220 3002 3071 3166 3452
4061 5559 9446
5th Prize Rs.100/-
1692 3387 3652 3696 3893 6606 7937
8283 9497 9908
6th Prize Rs.50/-
0001 1605 3237 4546 5862 7024 8836
0170 1613 3332 4575 6061 7302 8853
0281 1631 3333 4778 6070 7308 8870
0478 1662 3491 4817 6223 7792 9215
0508 1765 3507 4932 6278 7813 9218
0707 1788 3662 5099 6323 7903 9423
0840 2174 3716 5198 6367 7986 9536
0865 2188 3772 5228 6454 8014 9805
0898 2245 3822 5242 6496 8053 9858
0935 2263 4002 5298 6671 8220 9897
0944 2326 4109 5420 6681 8545
1193 2936 4212 5553 6720 8627
1455 3084 4348 5587 6769 8651
1476 3159 4399 5689 6955 8671
1581 3190 4538 5744 6986 8784

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 988364
2nd Prize Rs.7000/- 06936
3rd Prize Rs.3500/-
00160 01070 04461 07630 31944
74058 78111 85674 86614 95978
4th Prize Rs.200/-
0395 1897 4274 4451 4640 5026 5133
5937 5995 6673
5th Prize Rs.100/-
0130 0874 3823 3954 4539 4952 5323
6736 9621 9823
6th Prize Rs.50/-
0091 1877 3653 4998 6615 7523 8809
0196 1972 3700 5053 6652 7639 8922
0217 2124 3701 5193 6719 7839 9177
0436 2220 3722 5392 6948 8008 9357
0456 2268 3833 5413 7022 8292 9416
0628 2286 3899 5425 7037 8334 9495
0724 2473 3911 5587 7069 8356 9695
0953 2499 3912 5690 7149 8359 9746
1231 2509 3933 5816 7193 8484 9913
1247 2595 3938 5856 7194 8595 9952
1287 3078 3970 5916 7284 8623
1321 3217 4589 6115 7387 8645
1405 3235 4623 6173 7397 8714
1476 3395 4744 6394 7405 8783
1487 3475 4762 6599 7509 8808

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:16/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 128705
2nd Prize Rs.7000/- 68316
3rd Prize Rs.3500/-
20951 31934 40933 58212 70814
73805 76103 79946 86338 89579
4th Prize Rs.200/-
0452 1340 2927 4200 5772 6126 7352
7400 7597 8861
5th Prize Rs.100/-
1454 1480 1549 4804 5006 5016 7235
9304 9757 9895
6th Prize Rs.50/-
0069 1838 3060 4119 5249 7341 8745
0166 2221 3132 4183 5257 7554 8775
0175 2347 3143 4313 5338 7800 8907
0219 2441 3315 4322 5575 7839 8981
0443 2508 3331 4444 5674 7865 9004
0538 2557 3398 4462 6034 7880 9134
0550 2595 3489 4677 6140 7965 9363
0699 2613 3572 4750 6209 8028 9402
0896 2723 3712 4917 6264 8034 9440
1116 2757 3779 4950 6392 8217 9584
1319 2813 3780 5085 6444 8284
1343 2834 3840 5128 6523 8431
1489 2865 3894 5135 6980 8495
1492 2990 3897 5153 7220 8522
1829 3055 4030 5240 7299 8561

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 332849
2nd Prize Rs.7000/- 38136
3rd Prize Rs.3500/-
06746 17640 27153 32167 32411
39724 52070 53151 69478 86540
4th Prize Rs.200/-
0086 0229 0914 0959 1347 2393 3086
4263 5259 7398
5th Prize Rs.100/-
1197 1951 2341 2751 4138 4150 5346
7568 7603 7896
6th Prize Rs.50/-
0180 1625 3078 5005 6392 8232 9352
0208 1889 3083 5223 6461 8479 9373
0237 2078 3187 5395 6665 8563 9440
0369 2195 3309 5471 6901 8596 9496
0414 2216 3324 5514 7039 8600 9525
0441 2225 3801 5679 7142 8617 9611
0453 2366 4103 5688 7156 8637 9644
0550 2430 4135 5844 7330 8684 9665
0846 2472 4304 5938 7347 8738 9677
0889 2526 4519 5940 7431 8776 9713
1040 2534 4583 5973 7858 8937
1209 2763 4937 5985 7861 9091
1251 2972 4952 6101 7883 9132
1284 2986 4990 6313 8076 9152
1310 3071 4995 6385 8135 9211

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:16/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 276783
2nd Prize Rs.7000/- 87321
3rd Prize Rs.3500/-
14760 24796 25506 35759 46977
53472 53681 64126 84579 95632
4th Prize Rs.200/-
0068 0235 2188 2511 3098 6047 7499
7572 7861 8177
5th Prize Rs.100/-
1187 1203 3253 5105 5729 6794 6860
8235 8388 8471
6th Prize Rs.50/-
0048 1954 2792 5443 6208 7941 9152
0336 1963 2869 5462 6234 7958 9356
0385 1989 2991 5637 6251 7960 9601
0595 2016 3122 5739 6270 8431 9658
0668 2109 3621 5784 6502 8458 9669
0771 2131 3945 5795 6690 8487 9675
1123 2172 4289 5902 6921 8501 9692
1196 2252 4357 5907 6950 8534 9832
1361 2389 4503 5922 6972 8553 9840
1492 2489 4763 5933 7005 8575 9875
1497 2574 4916 5957 7439 8596
1621 2611 4964 5986 7559 8674
1787 2673 5047 6112 7615 8849
1886 2677 5247 6136 7640 8881
1931 2766 5274 6141 7761 8916

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 564862
2nd Prize Rs.7000/- 19575
3rd Prize Rs.3500/-
29565 35890 36572 46248 52342
58729 73404 83427 83531 97640
4th Prize Rs.200/-
0199 4453 4482 6953 8060 9522 9546
9645 9698 9983
5th Prize Rs.100/-
0939 1087 2815 2956 3693 4708 5854
7371 8213 9536
6th Prize Rs.50/-
0045 1416 2891 4442 6164 7844 9162
0228 1645 3106 4528 6197 7864 9203
0287 1649 3116 4531 6280 8038 9300
0289 1727 3174 4710 6291 8083 9415
0456 1990 3229 4972 6444 8227 9418
0736 2069 3317 4988 6548 8413 9464
0771 2073 3328 5025 7120 8506 9475
0834 2160 3711 5099 7134 8530 9510
0855 2274 3792 5454 7171 8605 9735
0971 2317 3815 5689 7308 8650 9873
1086 2501 4031 5815 7523 8878
1114 2673 4168 5837 7574 8951
1146 2690 4239 5879 7678 9050
1176 2711 4328 6013 7681 9094
1320 2828 4340 6115 7841 9101



మరణించిన అంజలి, చికిత్స పొందుతున్న మహేశ్వరి

## గొంతు కోసుకొని ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు ఆత్మహత్యాయత్నం?

### ఒకరు మృతి.. చికిత్స పొందుతున్న మరొకరు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. గొంతు కోసుకుని ట్రాన్స్ జెండర్స్ ఆత్మహత్యాయత్నం చేసుకోగా ఇద్దరిలో అంజలి అనే అమ్మాయి మృతి చెందగా మరో ట్రాన్స్ జెండర్ మహేశ్వరి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. జిల్లాలోని మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన అంజలి, నెన్నెల మండలం మన్నెగూడకు చెందిన మహేశ్వరిలు మామిడి గట్టు అటవీ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఇద్దరు ట్రాన్స్ జెండర్లు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఒకే రూంలో అద్దెకు ఉంటూ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో వారిరువురు ప్రేమించుకున్నారు. వివాహం కూడా చేసుకోవాలని అనుకున్నారు. కాగా వారిద్దరికి ఓ యువకుడితో ఏర్పడిన పరిచయం ఇద్దరి మధ్య మనస్పర్ధ లకు దారి తీసినట్లుగా తెలుస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి మామిడి గట్టు అటవీ ప్రంతంలో గొంతులు తెగి ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న ఇద్దరిని వారి స్నేహితులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అంజలి మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధరించారు. మహేశ్వరి చికిత్స పొందుతుంది. అక్కడికి వీరు ఎందుకు వెళ్లారు, ఎవరైనా తీసుకెళ్లి దాడి చేశారా, మనస్పర్థలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారా అనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఐతే అంజలి కుటుంబ సభ్యులు మాత్రం అంజలిని గొంతుకోసి హత్య చేశారని ఆరోపణ చేశారు. ఈ క్రమంలో అంజలి మృతిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు పలు కోణాల్లో విచారణ చేపట్టారు.

## దేశ వ్యతిరేక వ్యాఖ్యలేం చేయలేదు..

### సభలోనే బదులిస్తా.. లేకపోతే..: రాహుల్



**న్యూఢిల్లీ, మార్చి 16:** కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో తాను చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ తొలిసారి స్పందించారు. తానెలాంటి దేశ వ్యతిరేక ప్రసంగం చేయలేదని స్పష్టం చేశారు. పార్లమెంటు సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తే మీడియాతో ఈ మేరకు మాట్లాడారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ బ్రిటన్ వేదికగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించిన విషయం విదితమే. ఈ వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడుతున్న అధికార బిజెపి నేతలు, విదేశీ గడ్డపై భారత్ పరువు తీశారని రాహుల్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాహుల్ క్షమాపణలు చెప్పాలంటూ బిజెపి గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తోంది. మరోవైపు పార్లమెంట్ ఉభయసభల్లోనూ ఈ విషయంపై వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంటలనే విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించారు అంటూ బిజెపి చేస్తోన్న ఆరోపణలపై స్పందిస్తారా? అని రాహుల్‌ను మీడియా ప్రశ్నించగా, ఒకవేళ నన్ను అనుమతిస్తే సభలో మాట్లాడతానని, అవకాశం ఇవ్వకపోతే పార్లమెంట్ బయట మాట్లాడతాను అని చెప్పారు. మరోవైపు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ వ్యవహారంలో రాహుల్ గాంధీపై విమర్శలు చేశారు. దేశ వ్యతిరేకశక్తుల మాదిరి ఆయన మాట్లాడారంటూ మండిపడ్డారు. రాహుల్ దేశాన్ని అవమానించేందుకు యత్నిస్తే పౌరులుగా మౌనంగా ఉండలేం. కాంగ్రెస్ నాయకత్వాన్ని తిరస్కరించినంత మాత్రాన ఆయన విదేశాల్లో భారత్ పరువు తీయొచ్చని అర్థం కాదు అని మీడియాతో అన్నారు. అయితే బిజెపి విమర్శలను కాంగ్రెస్‌పార్టీ తిప్పికొడుతోంది. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వారే దానిని రక్షించాలని మాట్లాడుతుండడం దురదృష్టకరమని పేర్కొంది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 27

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 27 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,178 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4894 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,65,858 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,786 మంది కోలుకోగా (99.48శాతం) గురువారం 42 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 281కు చేరింది. గురువారం జిహెచ్‌ఎంసి పరిధిలో 12 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## పేపర్ లీకేజీ, సంక్షోభానికి సిఎం కెసిఆర్ అసమర్థత, నిర్లక్ష్యమే కారణం

### బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజీ కావడానికి, ప్రస్తుతం సంక్షోభానికి సిఎం కెసిఆర్ అసమర్థతత, నిర్లక్ష్యమే కారణమని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ మండిపడ్డారు. ఈమేరకు ఒకనప్రకటన విడుదల చేశారు. టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం ముందు దర్నా చేసిన బిజెవైఎం నాయకులను రాష్ట్రప్రభుత్వం అరెస్టు చేయడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జైల్లో నాలుగు గోడల మధ్య బంధించి బిజెపి కార్యాకర్తలను ఆపగలరని కెసిఆర్ భావిస్తే పొరాపాటు అన్నారు. బిజెపి కార్యకర్తలు అంకితభావం గల కార్యకర్తలు, ఎంత అడ్డుకోవాలని చూస్తే అంత ఉధృతంగా పోరాటం చేస్తారన్నారు. న్యాయం కోసం ఇవాళ శాంతియుత ర్యాలి చేపట్టిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈకేసులో నిజానిజాలు మరుగున పరుస్తూ విద్యార్థులను, యువతను భయభ్రాంతులకు గురి చేసేందుకే కెసిఆర్ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించుకున్నట్లు స్పష్టమవుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాల్లో అన్యాయం జరగడం ప్రత్యేక ఉద్యమంలో కీలకాంశాల్లో ఒకటిఅన్నారు. విద్యార్థులు, యువత, ఉద్యోగాలు వస్తాయనే ఆశతో ఉద్యమాన్ని ముందుండి నడిపారు అన్నారు. ఎనిమది సంవత్సరాల నియామకాల నుంచి తప్పించుకున్న తరువాత తెలంగాణ ప్రభుత్వం చాలా నియామకాలను పెండింగ్‌లో పెట్టి, కొన్ని ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. కొలువుల కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని పగలనక, రాత్రనక చెమటోడతున్నారన్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీక్ కావడంతో ఈ ప్రభుత్వం వారి ఆశలపై నీళ్ల చల్లిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో నిరాశలో కూరుకునిపోయి న్యాయం కోసం డిమాండ్ చేస్తుంటే కెసిఆర్ సర్కారు పోలీసులను ప్రయోగించి వారి పట్ల క్రూరంగా ప్రవర్తిస్తుందన్నారు. ప్రస్తుత సంక్షోభానికి కెసిఆర్ అసమర్థత, నిర్లక్షమే కారణం అన్నారు. దీనికి ఎవరైనా బాధ్యులను చేయలంటే అది కెసిఆర్ మాత్రమే అన్నారు.

# ఉగాది ఉత్సవాలకు ఏర్పాట్లు ఘనంగా చేయండి

### ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** శోభకృత నామ సంవత్సరాల ఉగాది ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు సూచించారు. ఉగాది పండగ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లపై ఆమె అధికారులతో సమీక్షించారు. బిఆర్‌కెఆర్ భవన్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా. కె. వి. రమణాచారితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వేదపండితులు, అవార్డు గ్రహీతలు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తగిన రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక, వేదిక అలంకరణ, ఆహ్వానపత్రాల ముద్రణ, సీటింగ్ ఏర్పాట్లు, సాయంత్రం కవి సమ్మేళనం కోసం సాంస్కృతిక శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. వేదిక వద్ద తాగునీటి సరఫరా, అదేవిధంగా, నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తగినభద్రత కల్పించాలన్నారు. పార్కింగ్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని పోలీసు శాఖను సిఎస్ ఆదేశించారు. ఈనెల 21,22 తేదీలలో ప్రభుత్వ భవనాల్లో సూచికల ఏర్పాటు, విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉగాది తెలుగు కొత్త సంవత్సరం ప్రారంభంకావడంతో అధికారులందరూ, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొనాలని సిఎస్ సూచించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, టూరిజం, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జిఏడి కార్యదర్శి శేషాద్రి, టిఆర్ బి కార్యదర్శి శ్రీనివాసరాజు, జలమండలి ఎండి దానకిషోర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి ఆనందర్, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, డిజి ఫైర్ సర్వీసెస్ వై నాగిరెడ్డి, భాషా సాంస్కృతిక శాఖ డైరక్టర్ హరికృష్ణలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వేరుశెనగకు రేటేది?

### వ్యాపారుల మాయా జాలం
### రూ.2,500 తగ్గిన ధరలు
### పెట్టుబడి రాక రైతుల ఆందోళన

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** వేరుశెనగకు రేటు లేక రైతులు దిక్కులు చూస్తున్నారు. జనవరి నెలలో క్వింటాల్ 8,100 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 6,000 రూపాయల నుండి 5,400 రూపాయల వరకూ రేటు తగ్గిపోవడంతో రైతులకు పెట్టుబడి కూడా రాక నష్టాలపాలవుతున్నారు. దీపావళి తర్వాత వేరుశెనగ విత్తనాలు వేసుకోగా, జనవరి రెండో వారం నుండి పంట కోతకు వచ్చింది. వానాకాలం, యాసంగి సీజన్లలో తెలంగాణ వ్యాప్తంగా 26 లక్షల 32 వేల 236 ఎకరాల్లో వేరుశెనగ పంటను సాగు చేస్తున్నారు. మార్కెట్‌లో వేరుశెనగకు మంచి డిమాండ్ ఉండటంతో రాష్ట్రంలో ప్రధానంగా నాగర్‌కర్నూల్, నల్లగొండ, వనపర్తి, మహబూబ్‌నగర్, వికారాబాద్, గద్వాల, నారాయణ్‌పేట్, రంగారెడ్డి జిల్లాల్లో వేరుశెనగ పంటను అత్యధికంగా సాగు చేస్తున్నారు. కాగా వేరుశెనగ వ్యాపారులు రానురాను కొనుగోలు ధరలను తగ్గించివేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏటా పంట మార్కెట్‌కు వచ్చే సమయంలో రేటు తగ్గించడంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. తదుపరి రేటు పెరగడంతో వ్యాపారులు లాభాల మీద లాభాలు ఆర్జిస్తున్నారు. జనవరి రెండో వారం నుండి వేరుశెనగ కోతకు వస్తున్న సమయంలో మార్కెట్‌లో వ్యాపారులు క్వింటాలుకు 8 వేల రూపాయలకు పైగా ధర చెల్లించారు. జనవరి నెల చివరిలో మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్, కర్నాటకలోని రాయచూర్ తదితర ప్రాంతాల నుండి పాలమూరు తదితర వ్యవసాయ మార్కెట్ యార్డులకు పెద్ద ఎత్తున వేరుశెనగ పంట వచ్చింది. అదే అదనుగా భావించి వ్యాపారులు రేటును తగ్గిస్తూ వచ్చారు. ఇందులో భాగంగా ప్రతీ వారం క్వింటాల్‌కు 500 రూపాయల నుండి 1,000 రూపాయలకు పైగా తగ్గుతూ వస్తోంది. ఈ మార్కెటింగ్ సీజనులో వేరుశెనగకు కనీస మద్దతు ధర 5,850 రూపాయలుగా ఉంది. గత ఏడాది ఈ ధర 5,275 రూపాయలుగా ఉండగా, దీనికి ఈ ఏడాది అదనంగా 575 రూపాయలు పెంచింది. అయితే వ్యాపారులు మాత్రం ఆమేరకు రేట్లు ఇవ్వడం లేదు. వేరుశెనగలో తాలు, తేమ శాతం ఎక్కువగా ఉందని రేటులో కోత విధిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. జనవరి నెలలో క్వింటాల్ వేరుశెనగకు 8,100 రూపాయలు చెల్లించిన వ్యాపారులు, ఫిబ్రవరి నెలలో 7,400 రూపాయలకు తగ్గించగా, ప్రస్తుతం 6,000 రూపాయల నుండి 5,500 రూపాయల వరకూ వ్యాపారులు రేటు చెల్లిస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# దస్తగిరి అప్రూవర్ కావడంపై వివేకా పిఎ కృష్ణారెడ్డి పిటిషన్

### అవినాశ్‌రెడ్డి పిటిషన్‌పై నేడు హైకోర్టు తీర్పు.. వైఎస్సార్సీలో ఉత్కంఠ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** తెలంగాణ హైకోర్టులో వైఎస్ వివేకానంద పిఏ ఎంవీ కృష్ణారెడ్డి పిటీషన్ దాఖలు చేశారు. వివేకా కేసులో దస్తగిరి అప్రూవర్‌గా అనుమతించడాన్ని కృష్ణారెడ్డి సవాల్ చేశారు. సిబిఐ కుట్ర పూరితంగా దర్యాప్తు చేస్తోందని పిటీషన్‌లో పేర్కొన్నారు. కృష్ణారెడ్డికి పిటిషన్ వేసే అర్హత లేదని హైకోర్టుకు సిబిఐ తెలిపింది. ఎంవీ కృష్ణారెడ్డి పిటీషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా పడింది. మరోవైపు వైఎస్ వివాకనంద హత్య కేసులో సిబిఐ అరెస్ట్ చేయకుండా చూడాలని ఎంపీ అవినాశ్‌రెడ్డి హైకోర్టుకు వెళ్లారు. అవినాశ్‌రెడ్డి పిటీషన్‌పై ఇరువాదనలు విన్న న్యాయస్థానం తీర్పు రిజర్వు చేసింది.

తన విచారణపై స్టే ఇవ్వాలన్న అవినాశ్‌రెడ్డి అభ్యర్థన శుక్రవారం న్యాయస్థానం తీర్పును ఇవ్వనుంది. దీంతో హైకోర్టు ఇవ్వనున్న తీర్పుపై అవినాశ్‌రెడ్డితో పాటు వైసీపీలో ఉత్కంఠ నెలకొంది. వివేకానందరెడ్డి హత్య కేసులో ఈనెల 17న సిబిఐ విచారణకు హాజరు కావాల్సిన ఎంపీ అవినాశ్‌రెడ్డి... అంతకంటే ఒక్కరోజు ముందే హైకోర్టును ఆశ్రయించారు. 'నన్ను అరెస్ట్ చేయకుండా చూడండి' అని న్యాయస్థానాన్ని కోరారు. 16వ తేదీన తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషనన రూపంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై విచారణ ముగిసేదాకా తనను 161 సిఆర్పీసీ కింద అసలు విచారించకుండా స్టే విధించాలని కోరారు.

ఈ పిటీషన్‌లో సిబిఐపై ఆయన అనేక ఆరోపణలు చేశారు. అంతేగాక వివేకా కుటుంబంలో చాలా వివాదాలు ఉన్నాయని, సొంత కుటుంబం నుంచే ఆయనకు ముప్పు ఉండిందని తెలిపారు. తన స్టేట్‌మెంట్‌ను ఆడియో వీడియో రికార్డు చేయడంతో పాటు స్టేట్‌మెంట్ కాపీని ఇచ్చేలా ఆదేశ్వాలు జారీ చేయాలని, విచారణకు తనతో పాటు న్యాయవాదిని సైతం అనుమతించేలా ఆదేశించాలని ఆయన తెలంగాణ హైకోర్టును కోరారు.

# వైఎస్సార్సీ ఎంపి మాగుంటకు ఇడి నోటీసులు

### బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన రాఘవ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి ఒంగోలు వైసీపీ ఎంపీ శ్రీనివాసులురెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) గురువారం నోటీసులు జారీ చేసింది. జారీ చేసిన నోటీసులో ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని మాగుంటను ఆదేశించింది. ఇప్పటికే ఈ కేసులో మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు రాఘవరెడ్డి అరెస్ట్ అయి జైలులో ఉన్నారు. ఈ క్రమంలో ఈడీ ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సిండికేట్ ఏర్పాటు, ముడుపులు ముట్టజెప్పడంలో... మాగుంట రాఘవ్ కీలక పాత్ర పోషించారని ఈడీ ఇప్పటికే స్పష్టం చేసింది.

ఢిల్లీ మద్యం విధానంలో మద్యం ఉత్పత్తిదారులకు రిటైల్ జోన్లు ఉండరాదనే నిబంధనలకు విరుద్ధంగా... మాగుంట ఆగ్రో ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఢిల్లీలో రెండు రిటైల్ జోన్లను రాఘవ తన గుప్పిట్లో పెట్టుకున్నారని ప్రస్తావించింది. మాగుంట ఆగ్రోఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ భాగస్వాములుగా కాగితాల్లో పేర్కొన్న పేర్లన్నీ డమ్మీలేనని ఈడీ ఇప్పటికే కోర్టుకు తెలిపింది. తండ్రి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ద్వారానే రాఘవ్... మద్యం వ్యాపారంలో భాగస్వామ్యం దక్కించుకున్నట్లు ఈ కేసులో నిందితుడుగా ఉన్న సమీర్ మహేంద్ర స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు ఈడీ తెలిపింది. అనంతరం కొత్త మద్యం విధానాన్ని అనుసరించి ఢిల్లీలో మద్యం వ్యాపారం చేయడానికి తాను చాలా ఆసక్తితో ఉన్నానని, ఇక్కడ వ్యవహారాలన్నీ రాఘవ్ చూసుకుంటారని శ్రీనివాసులురెడ్డి అన్నట్లు... కేసులో మరో నిందితుడు అరుణ్ పిళ్లై చెప్పారని ఈడీ తెలిపింది.

మద్యం విధానంలోని విషయాలను లోతుగా తెలుసుకోవడానికి తాను ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో సమావేశమయ్యా యని, ఇక్కడి వ్యాపారంలోకి ఆయన తనను ఆహ్వానించారని శ్రీనివాసులురెడ్డి తమతో అన్నట్లు అరుణ్ పిళ్లై స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వైసీపీ ఎంపీ శ్రీనివాసులు రెడ్డికి నోటీసులు జారీ చేయడం, ఈ నెల 18వ తేదీన విచారణకు రావాలంటూ పేర్కొనడంతో ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి... బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 20వ తేదీన ఆమెను వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని పేర్కొంది.

కాగా, ఇదే కేసులో మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నాడు. కాగా, రాఘవ ఈడీ కోర్టులో గురువారంనాడు బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. విచారణ ఈనెల 23కు వాయిదా పడింది.

# నకిలీ నక్సల్స్ అరెస్ట్.. లక్షా20 వేలు స్వాధీనం



నకిలీ నక్సల్స్‌ను చూపుతున్న డిఎస్‌పి

**బయ్యారం, మార్చి 16, ప్రభాతవార్త:** నలుగురు నకిలీనక్సలైట్లను బయ్యారం పోలీసులు పట్టుకొని వారినుండి లక్షా20వేల రూపాయలను స్వాదీన పర్చుకున్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో డిఎస్‌పి రమణరావు మాట్లాడుతూ గతంలో ప్రజాప్రతి ఘటనలో పనిచేసిన ఈ మాజీనక్సలైట్లు జిల్లా కారేపల్లిమండలం సీతారాంపురానికి చెందిన ఉప్పునూతల ముత్తయ్య, బయ్యారంకు చెందిన పసుల లింగయ్య, నిమ్మలలింగయ్య, ఖమ్మంలోని బల్లేపల్లి ,బిసికాలనీకి చెందిన బత్తులరామక్రిష్ణలు నక్సల్స్ పేరుతో వ్యాపారులను బెదిరిస్తూ డబ్బులు వసూళ్లకుపాల్పడుతున్నారు. పాత ఇనుపసామాన్ల వ్యాపారి కొల్లి యాదగిరి రెడ్డి బయ్యారం మండంలోని కొత్తపేట సమీపంలో ఉన్న తన వ్యవసాయ బావివద్దకు వచ్చిపోతుండం గమనించిన ఈ నకిలీనక్సలైట్లు 2002 డిసెంబరు20వతేదీన కొత్తగూడెంకు చెందిన కొల్లి యాదగిరి రెడ్డిని కిడ్నాపు చేసి నక్కలగుట్టవైపుగా తీసుకుని పోయి తాము మావోయిస్టులమని చెప్పి 20లక్షలు డిమాండ్ చెయ్యడంతో పాటు భయభ్రాంతులకు గురిచెయ్యడం నకిలీ తుపాకులనుచూపి బెదిరించడంతో లక్షా 25వేలు ఇచ్చాడు, గురువారం బయ్యారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇల్లందునుండి మహబూబాబాద్‌కు ఈ నలుగురు ద్విచక్రవాహనంలో వెళ్లతుండగా వాహనాలను అపాలని అనటంతోనే పారిపోతుండగా పట్టుకుని విచారించగా నకిలీలబాగోతం బైటకు వచ్చింది. వీరివద్దనుండి ఎయిర్ పిస్టోల్, 4సెల్‌పోన్లు, 2ద్విచక్రవాహనాలు, లక్షా20వేలరూపాయల స్వాదీనం చేసుకున్నారు ఈ నకిలీనక్సలైట్లను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని డిఎస్‌పి అభినందించడంతోపాటు రివార్డులను అందచేశారు. ఈ విలేకరుల సమావేశంలో గార్లబయ్యారం సిఐ బాలాజి, ఎస్ఐ రమాదేవి, టాస్కిపోర్స్ ఎస్ఐ రామారావు. సిసిపోలీసులు ఇంటిలిజెన్సీ సిబ్బంది హోంగార్డు మదుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను రోకలి బండంతో కొట్టి చంపింది ఎవరు?

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** పిట్టలో పిట్టకథలు చెప్పిన పిట్టల దొరక కెసిఆర్ కొడుకా కెటిఆర్, తెలంగాణను రోకలి బండంతో కొట్టి చంపింది ఎవరు? అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. 33 ప్రాజెక్టులు కట్టి తెలంగాణ బీడు భూములకు నీళ్ల పారించినందుకు వైఎస్సాఆర్ తెలంగాణాను రోకలి బండతో కొట్టిచంపినట్టా? అంటూ ప్రశ్నించారు. రుణమాఫీ, ఉచిత కరెంటు, సబ్సిడీ పథకాలు ఇచ్చి వ్యవసాయాన్ని పండగ చేసినందుకు కొట్టి చంపినట్టా? ఆరోగ్యశ్రీ, పక్కా, ఇళ్లు ఫీజు రీయంబర్స్‌మెంట్ లక్షలాది సర్కారు ఉద్యోగాల భర్తీ ఇవన్నీ ప్రజలను కొట్టి చంపినట్లేనా అన్నారు. నిజానికి తెలంగాణను రోకలి బండతో కొట్టి చంపుతున్నది నీ అయ్య కసాయి రావే అన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని నీ కుటుంబం కోసం నాలుగున్నర లక్షల కోట్ల అప్పు చేసి చంపేసినా మాట నిజం కాదా అన్నారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి నిరుద్యోగులను, రుణమాఫీ అని రైతులను చంపుతున్న నిజం కాదా అన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్డితో కమిషన్ వేయాలి

### ఉన్నతస్థాయిలో ఉన్న బాధ్యులను తప్పించాలి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో కమిషన్ వేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో కేవలం ఉద్యోగులపైనే కాకుండా ఉన్నత స్థాయిలో ఉన్న బాధ్యులను కూడా విధుల నుంచి తప్పించాలన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా పత్రం లీకేజీపై వస్తున్న వార్తలను కూడా లోతుగా పరిశీలించాలని, అవసరమైతే సాధ్యమైనంత త్వరగా ఉద్యోగార్థులకు న్యాయం చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఉద్యమంలో నియామకాలు కీలకమైన నినాదమని.. వివిధ కారణాల కారణంగా ఆలస్యమైన ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఊపందుకుందన్నారు. ఇలాంటి సమయంలో లీకేజీ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఉద్యోగాల గురించి ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తూ, లక్షలు ఖర్చు చేసి హాస్టల్స్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదన్నారు.

గ్రూప్-1 పరీక్షా పత్రాలు కూడా లీక్ అయ్యాయనే అనుమానాలు మరింత ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఇంతటి తీవ్రమైన అంశంపై ప్రభుత్వం స్పందించి మొత్తం వ్యవహారంపై వాస్తవాలను వెలికి తీసేందుకు సిట్టింగ్ జడ్జితో విచారణకు కమిషన్‌ను నియమించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## తొలి ప్రాధాన్యతలో ఎవిఎన్‌రెడ్డికి 7,543, చెన్నకేశవరెడ్డికి 6,599 ఓట్లు

### రెండో ప్రాధాన్యతా ఓట్లే కీలకం, తుది ఫలితం నేడు ఉదయం వెల్లడి

### మూడు షిఫ్టుల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** తెలంగాణలో నిర్వహించిన మహ బూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగు తోంది. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రియాంక లా వెల్లడించారు. ఏ అభ్యర్థికి 50శాతం కంటే ఎక్కువ రానందున రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపట్టినట్లు ప్రియాంక అలా వెల్లడించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఏవీఎన్‌రెడ్డికి 7,543, చెన్నకేశవరెడ్డికి 6,599 ఓట్లు వచ్చాయని ఆర్వో తెలిపారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో ఏవీఎన్‌రెడ్డికి 944 ఓట్ల మెజారిటీ వచ్చిందని, 452 ఓట్లు చెల్లలేదని ఆమె పేర్కొన్నారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో భాగంగా తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను ఎలివమినేషన్ చేస్తున్నామని వివరించారు. విజేత గెలుపునకు మ్యాజిక్ పిగర్ 12,709 ఓట్లు పొందాలని తెలిపారు. మొత్తం మూడు షిఫ్టుల్లో ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయానికల్లా తుది ఫలితం వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో భాగంగా ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. దీంట్లో భాగంగా రాత్రి పొద్దుపోయే వరకు ఏడుగురు అభ్యర్థులు ఎలిమినేషన్ అయ్యారు. రాత్రి వరకు 25,416 ఓట్లను లెక్కించారు.

మొత్తం ఈ ఎన్నికలో 21 మంది పోటీ పడగా, ప్రధాన పోటీ మాత్రం ఏవీఎన్‌రెడ్డి, చెన్నవ కేశవరెడ్డి మధ్య నెలకొంది. తర్వాత పాపన్నగారి మాణిక్‌రెడ్డి 4594 ఓట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. బీరం హర్షవర్ధన్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్ధన్‌రెడ్డి తదుపరి స్థానాల్లో ఉన్నారు. ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీ నియోజకవర్గానికి మార్చి 13న పోలింగ్ జరిగింది.

నియోజకవర్గంలోని మొత్తం 9 జిల్లాల్లో సుమారు 29,720 మంది ఓటర్లు ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం 90.40గా నమోదైంది. మొత్తం 28 టేబుళ్ల ఏర్పాటు చేసి లెక్కింపు కొనసాగిస్తున్నారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో ఎవరికి 50శాతంకు పైగా ఓట్లు రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతోంది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు
1. E-in-C (R&B),SR & CRN, "e" నిట్ నం. 1718/PR/EnC/DCE(R)/EE-R/DEE-6/2023 తేదీ: 14.03.2023 ప్రకారం (R&B) విభాగం ఖమ్మం జిల్లాలో నాన్-ప్లాన్ క్రింద 3 రోడ్ పనులకు టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.
2. టెండరుదారులు, టెండర్ షెడ్యూల్‌ను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద. చివరి తేదీ: 27.03.2023.
సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) తరఫున, స్టేట్ రోడ్స్ & CRN
DIPR.No. 3840-DP/CL/Advt/1/2022-23 తేదీ: 16.03.2023

వార్త

పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.

-గ్రెగరీలెక్

# పెరుగుతున్న పేదరికం!


ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు తగ్గించి సమసమాజాన్ని నిరి్మంచడమే ధ్యేయంగా ఎంతో కృషి చేస్తున్నామని, ఆ లక్ష్యంతో లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తు న్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నారు. దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఎవరు ప్రధాన మంత్రులు అయినా, మరెవరు రాష్ట్రాల అధినేతలైనా అందరి ధ్యేయం పేదరిక నిర్మూలనవైపే నడుస్తున్నట్లు కన్పి స్తుంటుంది. చేతల్లో కూడా కొంతమేరకు పథకాలు ప్రవేశ పెట్టి లక్ష్య సాధన కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పేదరిక నిర్మూలన కొరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి ఉంటారో లెక్కలకే అందకపోవచ్చు. కానీ ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని కోట్లు ఖర్చుపెట్టినా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశ సంపద మొత్తంలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం వేళ్లతో లెక్కబెట్టగలిగే గుప్పెడు మంది చేతుల్లో చిక్కుకుపోయినట్లు ఆర్థిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి కన్పిస్తున్నది. భారత్‌లో ఆదాయ సంపదపరంగా అసమానతలు తీవ్రంగా ఉన్నాయని ఇటీవల పారిస్‌లో జరిగిన అసమానతల అధ్యయన సంస్థ (వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్) 2022 నివేదిక స్పష్టం చేసింది. భారత్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు కూడా ఈ వ్యత్యాసాన్ని పెంచాయేమోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2021 భారత్‌లో అగ్రశ్రేణిలోని పదిశాతం జాతీయ ఆదాయంలో యాభైఏడు శాతాన్ని, వారిలోనూ అత్యున్నత స్థాయిలోనూ ఒకశాతం 22 శాతాన్ని దక్కించుకున్నది. దిగువశ్రేణిలోని యాభై శాతం కేవలం పదమూడు శాతానికే పరిమితమయింది. కేవలం కొంతమంది సంపన్నులు, అత్యధిక పేదలతో భారత్ అసమానతలలో అగ్రగామిగా నిలుస్తున్నదని ఆ నివేదిక స్పష్టం చేస్తున్నది. 1980 నుంచి భారత్‌లో చేపట్టిన ఆర్థిక సంస్కరణలే ఈ పరిస్థితికి కారణమని అభిప్రాయపడింది. 1980తో పోలిస్తే భారత్‌లో ప్రైవేట్ వ్యక్తుల సంపద రెట్టింపు అయింది. భారత్‌లో కుటుంబ సగటు సంపద తొమ్మిది లక్షల ఎనభై మూడువేలు కాగా చైనాతో పోలిస్తే అదిసగానికి కంటే తక్కువే. మధ్యతరగతి కుటుంబాల సగటు సంపద ఏడు లక్షల ఇరవైమూడు వేలుకాగా, దిగువ స్థాయిలో ఉన్న యాభైశాతం మంది సగటు సంపద కేవలం అరవైఆరు వేలు మాత్రమే. ఇటీవల కాలంలో చైనాలో ప్రైవేట్ వ్యక్తుల సంపద ఊహించని విధంగా పెరగడంతో దాన్ని సరిదిద్దడానికి ఆ దేశ ప్రభుత్వం అవినీతిపై వ్యాపార గుత్తాధిపత్యంపై దాదాపు యుద్ధమే ప్రకటించింది. వియత్నాం, బ్రెజిల్, ఇండోనేషి యా, తదితర దేశాల్లో పేదల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంటే భారత్‌లో ఇందుకు విరుద్ధంగా పెరిగిపోతున్నది. అసలు ప్రపంచం మొత్తంలోనూ పేదలు ముప్పై శాతంపైగా భారత్‌లో ఉన్నారనేది ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా ఈ పేదరికం తయారవుతున్నది. 1930లో ఆదాయపరంగా అత్యున్నత స్థాయిలో ఉన్న ఒక్కశాతం సంపన్నులు దేశం మొత్తం ప్రజల ఆదాయంలో ఇరవైఒకశాతాన్ని చేజిక్కించుకొన్నారు. 1980 ఆరం భానికి ఈవాటా ఆరుశాతం తగ్గినా మళ్లీ 2014నాటికి ఇరవైరెండు శాతానికి పెరిగింది. ప్రపంచంలో ఆదాయ పరంగా ఇంత పెద్దస్థాయిలో అసమానతలు ఉండడం, భారత్ తర్వాత దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాల్లోనే. పేదరిక నిర్మూలనకు పొరుగు దేశాలు అవలంబించి లక్ష్యాన్ని సాధిస్తున్న పద్ధతులను, విధానాలను, అనుసరించాల్సి న సమయం ఆసన్నమైందనే చెప్పొచ్చు. పారిశ్రామిక ఉత్పత్తి రంగంలో పొరుగునున్న చైనా సాధించిన ప్రగతి నుంచి అనేక పాఠాలు భారత్ నేర్చుకోవాలి. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పన, మౌలిక వసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి పెట్టిన పెట్టుబడులు లాంటి అంశాల్లో చైనా అనుసరిస్తున్న పద్ధతులను దృష్టిలో ఉంచుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామీణప్రాంతంలో జీవనోపాధి కల్పించగలిగితే పేదరికం, ఆదాయ అసమానతలను కొంత మేరకు అయినా తగ్గించ వచ్చు. భారతదేశంలో దాదాపు అరవై శాతం వరకు వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఆరంగం అనుబంధ వృత్తి వ్యాపారాల్లో ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించే అవకాశం ఉంది. ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించిన పాలక పెద్దలు గడువు దాటిపోయినా, ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు ఖర్చులు, పెట్టుబడి రెట్టింపును దాటిపోయాయి. ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, మరెన్ని పథకాలు ప్రవేశపెట్టినా, రైతులకు గిట్టుబాటు ధర అనేది ప్రధానాంశం. పెట్టిన పెట్టుబడికి తగినట్లు వ్యవసాయంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుధర రాకపోతే వ్యవసాయమే ప్రయోజనం లేకుండాపోతున్నది. రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం అనేది ఆచరణసాధ్యం కాదనే విషయాన్ని వ్యవసాయరంగ నిపుణులే ఆమోదిస్తున్నారు. పేదరికం పెరగడానికి అనారోగ్యం, మహిళలకు ఉద్యోగాల్లో సరైన వాటా లేకపోవడం లాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. పేదరికం దానంతట అదే పోతుందనుకుంటే అది ఒకభ్రమ మాత్రమే. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనేది ఎన్నో దేశాలు రుజువు చేశాయి. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు త్రికరణశుద్ధిగా అన్ని కోణాల్లో పోరాటం చేయాల్సి న తరుణమిది.

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి తనలోని ఒక్క దురలవాటును రూపుమాపుకోగలిగితే ఎంత నికృష్టుడైనా క్రమంగా ఉత్తముడవుతాడు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

# రానున్నది ఇండియా శకమేనా!

*నేడు 5వఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ రానున్న దశాబ్దంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి కృషి జరుగుతున్నది. ఇండియా అభివృద్ధి రేటు ఇలానే 2031 వరకు 11 శాతం కొనసాగితే ప్రపం చంలోనే 2వ లేదా 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు. ప్రపంచ దేశాలు 'జీరో కార్బన్ ఎమిషన్' లక్ష్యాలను తీసుకోవడానికి జంకుతున్న సమయంలో తాము 2070 నాటికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి జీరో కార్బన్ ఉద్గార దేశంగా మారుతుందని ప్రకటించిన ప్రధానమంత్రి ముందుచూపు, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ, హరితశక్తి వినియోగ ఉద్యమనేతగా అవతరించడంతో భారత్ నేడు ప్రపంచ దేశాల ముందు ఆదర్శంగా నిలవడం జరుగుతోంది.*

**బి. మధుసూదన్ రెడ్డి**

గత దశాబ్దకాలంలో ప్రపంచం దృష్టిలో భారతదేశ పరువు ప్రతిష్టలు అనూహ్యంగా పెరగడం గమనిస్తూ గర్వపడుతున్నాం. కరోనా విపత్తును ఓడించడానికి టీకా ఆయుధాన్ని సమర్థవంతంగా, సకాలంలో సంధించి భారత్ జయించిన తీరును చూసి అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాలు ఆశ్చర్యపడుతూ మంచి గుణపాఠం నేర్చుకున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని నిర్వహించి 95శాతం జనాభాకు కనీసం ఒక డోసు టీకా, 88 శాతం (12ఏళ్లు దాటిన) జనాభాకు ఇవ్వడంతోపాటు దాదాపు 100 దేశాలకు 40కోట్ల టీకాల డోసుల సహాయాన్ని చేయడంతో భారతదేశం విలువ విశ్వవ్యాప్తం అయింది. కొవిడ్-19 మహమ్మారి విజృంభణతో ఇండియా పని అయిపోయిందని ఎగతాళిగా చూసిన దేశాలు భారీ మూల్యాలను చెల్లించవలసి వచ్చింది. కరోనా ప్రళయంతో ప్రపంచ దేశాల ఆర్థిక పునాదులు కదలడం జరిగినా భారత ఆర్థికస్థితి మాత్రం నిలకడగా ఉండడం అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. 2014లో ఎన్నికైన నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకున్న పలు దేశాభివృద్ధి చర్యలతోపాటు విలక్షణ విదేశాంగ విధానాలతో తన ప్రత్యేకతలను ప్రదర్శిస్తూ స్వయం ప్రతిపత్తిని నిలుపుకుంటూ అన్ని దేశాలను సమాన దూరాలలో నిలిపి తన చాణక్యనీతిని ప్రదర్శిస్తూ, విశ్వయవనికపై అందరి ఆమోదాన్ని పొందుతూ, భారత హృదయాన్ని ఆవిష్కరించడం జరుగుతోంది. నేడు భారతదేశం ప్రతిష్టాత్మక జి-20 సమూహానికి అధ్యక్షత వహించే అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకొని ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నది. యువ భారతంలో ప్రగతి పరుగులీడడం, సుస్థిరాభివృద్ధి దిశగా పయనించడం, భవిష్యత్తులో బలీయశక్తిగా ఎదగడం చూస్తున్నాం. ఒకనాడు చులకనగా చూసిన భారతాన్ని నేడు ప్రపంచ అధినేతలు సైతం స్నేహహస్తం అందివ్వడానికి ఒక అడుగు భారత్‌వైపు వేయడం చూసి అబ్బురపడుతున్నాం. నేడు భారత విదేశాంగ విధానాలు ప్రశంసనీయంగా మారడం కూడా ఒక శుభపరిణామమే. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న సమయంలో అమెరికా, రష్యాలకు సమాన దూరాల్లో నిలుస్తున్న భారత్ తన ఆలోచనల్లో పరిపక్వతను రుజువు చేస్తున్నది. ఇజ్రాయిల్-పాలస్తీనా, ఇరాన్-సౌదీ అరేబియాల మధ్య కూడా తన సమానత్వ ధోరణిని ప్రదర్శిస్తూ ప్రపంచ దేశాల దృష్టిలో అత్యంత మిత్రదేశంగా నమ్మకాన్ని చూరగొనడం అంత సులభమేమీ కాదు. నరేంద్రమోడీ దృష్టిలో 'ఇండియా ఫస్ట్' అనే భావన ద్వారా దేశ ప్రజల హితం కోరిపటిష్ట అభివృద్ధికి అడుగులు వేయడం అభినందనీయం. నేడు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలనే విషయంలో అనేక ప్రపంచ దేశాలు తమ గొంతును భారత్ పక్షాన వినిపించడం సంతోషదాయకం.



జి-20 సమిట్‌ను ఈ యేడాది నిర్వహించనున్న ఇండియా ప్రతిష్ట పెరగడానికి ప్రపంచ జి-7 (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, యూకె, జపాన్, యూఎస్), యస్‌సిఒ (షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్) సంస్థల్లో కూడా దేశ ప్రాధాన్యం పెరుగుతున్నది. సార్క్ ప్రాంత దేశాలైన అఫ్ఘానిస్థాన్, నేపాల్, శ్రీలంక లాంటి దేశాలకు అత్యవసర విపత్తు సమయాల్లో సహాయం చేస్తూ ఆయా దేశాల అభివృద్ధిలో భారత్ పాత్ర అనూహ్యంగా పెరుగుతున్నది. నేడు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో చైనాను దాటుతూ ఇండియా మంచి ఆదరణను పొందడం హర్షదాయకం. కరోనా విపత్తుతో నేటికీ కృంగిపోతున్న చైనాలో విదేశీ పెట్టుబడులు తగ్గడం, అక్కడ నెలకొల్పిన ప్రఖ్యాత బహుళజాతి కంపెనీలు భారత్‌కు క్యూ కట్టడం మోడీ 'మేకిన్ ఇండియా' నినాద విజయంగానే చెప్పవచ్చు. ప్రస్తుతం అనేక బహుళజాతి సంస్థల అధిపతులుగా, సిఇఒలుగా భారతీయులు ప్రపంచ శాస్త్ర సాంకేతిక రంగాలను పరుగులు పెట్టించడం, ప్రపంచ దేశాలకు సుశిక్షిత మానవ మేధో వనరులను అందించడంతో ఇండియా పేరు విశ్వ వ్యాప్తంగా మారుమోగుతోంది. ఇండియాలో సేవా, ఉత్పత్తి, ఔత్సాహికుల విలక్షణ ఆలోచనాశక్తి రంగాలు కొత్త పుంతలు తొక్కుతూ భారత ప్రగతిరథాన్ని పరుగులు పెట్టించడం ప్రపంచ దేశాలను మరో కోణంలో ఆలోచింపచేస్తున్నది. నేడు 5వఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ రానున్న దశాబ్దంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి కృషి జరుగుతున్నది. ఇండియా అభివృద్ధి రేటు ఇలానే 2031 వరకు 11 శాతం కొనసాగితే ప్రపంచంలోనే 2వ లేదా 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు. ప్రపంచ దేశాలు 'జీరో కార్బన్ ఎమిషన్' లక్ష్యాలను తీసుకోవడానికి జంకుతున్న సమయంలో తాము 2070 నాటికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి జీరో కార్బన్ ఉద్గార దేశంగా మారుతుందని ప్రకటించిన ప్రధానమంత్రి ముందుచూపు, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ, హరిత శక్తి వినియోగ ఉద్యమ నేతగా అవతరించడంతో భారత్ నేడు ప్రపంచ దేశాల ముందు ఆదర్శంగా నిలవడం జరుగుతోంది. ఇండియాకు తన అభివృద్ధి ముఖ్యమని పలుమార్లు రుజువు చేసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం భీకరంగా కొనసాగుతున్న తరుణంలో అమెరికా పక్ష దేశాలకు లేదా రష్యాకు వత్తాసు పలకకుండా ఇరుపక్షాలతో తన వ్యాపారాలను కొనసాగిస్తూ 'ఇది యుద్ధ కాలం కాదని' తన ప్రత్యేక అభిప్రాయాన్ని ప్రపంచానికి చాటడం సముచితంగా, అర్థవంతంగా ఉందని విశ్వమానవాళి ఏకాభిప్రాయానికి రావడం చూస్తున్నాం. రాబోయే మన ముందు తరాలకు భారతాన్ని ఒక పటిష్ట ఆర్థిక వ్యవస్థ కలిగిన ఆరోగ్యకర దేశంగా, సూపర్‌పవర్‌గా, అసమానతలు లేని సుందర ప్రదేశంగా మారుతుందని ఆనందపడదాం. దేశాభివృద్ధిలో 1.4 బిలియన్ల భారతీయులు తమవంతు సకారాత్మక చేయూతను అందించాలి. ●

# మానసిక ఒత్తిడికి గురవుతున్న యువత!

**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**

గెలిచి తీరాలన్న కోరిక గుండెల్లో నిరంతరం కదలాడుతూ ఉండడమే ఆశావాదానికి ఆయువుపట్టు. ప్రాచీన భారతీయ సాహిత్యం ఈ విషయాన్ని అనేక ప్రక్రియల్లో ఘోషిస్తోంది. సర్వస్వాన్ని కోల్పోయినా రేపు అనేది ఒకటి మిగిలి ఉందన్న ఆశతో మనిషి జీవించాలని దాని సారాంశం. విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు.దీని ఫలితమే ఆత్మహత్యలకు దారి తీస్తుంది. ఇది రోజురోజుకుపెరిగిపోతుంది. కార్పొరేట్ విద్యావ్యవస్థ 2000 సంవత్సరంలో అడుగు పెట్టిందని చెప్పవచ్చు. అంతకుముందు సాంప్రదాయకంగా ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్వహించబడేవి. కానీ విద్యావ్యవస్థను బలోపేతం పేరుతో ఆధునిక విద్య అని, గృహ నిర్బంధ విద్యగా, మూస చదువు తీసుకొచ్చే విధంగా కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇంజినీరింగ్, మెడిసిన్ పేరుతో ప్రజల వద్ద నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసే విధంగా మూస చదువులకు నాది పలికారు. అందులో భాగంగానే ప్రస్తుతం కొనసాగుతున్న విద్యా వ్యవస్థల వల్ల అనేక మంది విద్యార్థులు అధిక ఒత్తిడికి లోనై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. జాతీయ నేర గణాంక సంస్థ కొన్ని నెలల క్రితం విడుదల చేసిన గణాంకాలు, తల్లిదండ్రులను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. దేశవ్యాప్తంగా 2020లో మొత్తం 12,526 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2021లో ఇలాంటి వారి సంఖ్య 13,089 పెరిగింది. ప్రస్తుతం దేశంలో రోజూ సుమారు 36 మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 2017-2021 మధ్య విద్యార్థుల ఆత్మహత్యలు ఏకంగా 32 శాతం పెరగడం విషాదకరమైన విషయం. అధికారిక గణాంకాల ప్రకారం 1996-2020 మధ్య రెండు లక్షలమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఆధునిక ప్రపంచంలో డిజిటలీకరణ, యాంత్రీకరణ, కృత్రిమ మేధ, విజృంభణతో ఉద్యోగ విపణిలో మార్పులు శరవేగంతో సాగుతున్నాయి. కొన్ని కొలువులకు క్రమేణా నూకలు చెల్లిపోతున్నాయి. వ్యక్తిగత సృజనాత్మక శక్తులను పరీక్ష పెట్టే నవీన ఉపాధి అవకాశాలు ఎన్నో నేడు నవతరం తలుపు తడుతున్నాయి. వాటిని అందిపుచ్చుకొని నైపుణ్యాలను నోచుకోని సగటు భారతీయ విద్యార్థి జీవితంలో ఎదిగేందుకు ప్రస్తుతం తనకు ఎన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలియడం లేదు. వేల రకాల ఉద్యోగాలున్నాయి. కానీ దేశవ్యాప్తంగా 93 శాతం విద్యార్థులకు తెలిసినవి వృత్తిపరమైన ప్రత్యామ్నాయ విద్యావిధానం ఇంజినీరింగ్, మెడిసిన్ వంటివని ఒక సర్వేలో తేలింది. మెరుగైన జీవనోపాధి వేటలో భారతీయ యువతను వెనక్కి లాగుతుంది. విద్యావ్యవస్థలోని లోపాల గురించి ప్రపంచ ఆర్థిక వేదిక తాజా నివేదిక స్పష్టం చేస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 45 కోట్ల మందికి వెంటనే చికిత్స అవసరమైన మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారికంగా ప్రకటించింది. మొత్తం ప్రపంచ జనాభాలో 25 శాతం మందిని స్వల్పస్థాయి నుంచి తీవ్రమైన మానసిక సమస్యలు వేధిస్తున్నాయని వెల్లడి చేసింది. ముఖ్యంగా మూస చదువు విధానం వల్ల సామాజిక సంబంధాలు పూర్తిగా కొరవడడం, తరగతి గది నుండి బయటి ప్రపంచానికి విద్యార్థి ఆలోచన లేకపోవడం మానసికంగా ఒత్తిడికి గురై ప్రస్తుత ఒత్తిడి చదువును తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు చెప్పవచ్చు. పరీక్షల్లో అత్యంత కీలకమైన పరీక్షగా ఇంటర్మీడియేట్ వ్యవస్థను తయారు చేసిన కార్పొరేట్ శక్తులు ఇంజినీరింగ్, మెడిసిన్, ఐఐటి పేరుతో కోట్లాది రూపాయలు అమాయక ప్రజల నుండి గుంజే విధంగా ఒక అద్భుత కల్పన సృష్టించి విద్యార్థులపై శక్తికి మించి ఒత్తిడి పెంచడం జరుగుతుంది. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించకపోయినా వారిని సమాజం పనికిరాని వారిగా పరిగణిస్తుంది. ఈ ధోరణి నవ తరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. విద్యార్థులపై తరగతి గది బోధన అధికంగా ఉండడం, అసలు బయటి ప్రపంచం అంటే ఏంటో తెలియకుండా నూతన బోధన వ్యవస్థను తయారు చేసిన కార్పొరేట్ శక్తులు అద్భుత కల్పన కల్పించి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. నూతన జాతీయ విద్యావిధానంలో 40 శాతం తరగతి బోధన, 60 శాతం సామాజిక అంశాలపై బోధన విధానం ఉండే విధంగా ఉండాలని ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు కార్పొరేట్ శక్తులు పాటించకపోవడం వల్ల నిరంతరం జరుగుతున్న తంతుగా చెప్పవచ్చు. ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని మేధావులు అంటున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న విద్యార్థుల్లో 55 శాతం 18 యేళ్లలోపువారే. ట్యూషన్లు, సమాధానాలు బట్టీ కొట్టడం, ర్యాంకులు, పరీక్షలు, మనదేశంలో పాఠశాల విద్య చాలామటుకు వీటి చుట్టూ తిరుగుతుంది. ఫలితంగా ఉదయం నుంచి రాత్రి వరకు పిల్లలకు మరో ఆలోచన ఉండడం లేదు. ఇది వారిలో తీవ్ర ఒత్తిడికి దారితీస్తుంది. జాతీయ విద్యా పరిశోధన శిక్షణాసంస్థ ఇటీవల దేశవ్యాప్తంగా 3.8 లక్షల మంది విద్యార్థులపై అధ్యయనం చేయగా అందులో పాల్గొన్న సెకండరీ స్కూల్ విద్యార్థుల్లో 55 శాతం తమ మరణాలకు విద్యావిధానమే అని సమాధానం చెప్పారు. మరో 42 శాతం మంది విద్యార్థులు భవిష్యత్తు పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శారీరకంగా మానసికంగా అలసిపోతూ వారానికి కనీసం రెండు మూడు సార్లు ఒంటరిగా ఏడుస్తూ కాలం గడుపుతున్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో యువత తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు పలు సంస్థలు జరిపిన సర్వేల ద్వారా వెల్లడవుతుంది. ముఖ్యంగా అభద్రతా భావం గల వ్యవస్థలో నేటి యువతరం నిలదొక్కుకోవడం సులభతరం కావడం లేదు. ఏదిఏమైనా కేంద్రం ఇటీవల జాతీయ వ్యూహాన్ని ప్రకటించింది. మానసిక ఆరోగ్య సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకోవాలని సూచించింది. ఆ మేరకు విద్యాసంస్థల్లో తగిన చర్యలు తీసుకోవాలి. ఒంటరితనం, భయం వంటి మానసిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులను గుర్తించి వారికి ధైర్యం చెప్పే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. చదువుపై ఒత్తిడి లేకుండా ఉండే వాతావరణంలో విద్యార్థులు చదువుకునే విధంగా ప్రణాళిక రూపొందించాల్సి న అవసరం ఎంతైనా ఉందని కేంద్రం పేర్కొంది. కాబట్టి ఇప్పటికైనా విద్యార్థుల శక్తి సామర్థ్యాలను తెలుసుకోకుండా అనవసరపు ఆర్భాటాల చదువులలో బంధించకుండా సామాజిక అవగాహన పెంపొందించే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి. అన్ని కార్పొరేట్ సంస్థలు కూడా ఇదే విద్యావిధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.●

# ప్రజల్లో ఆదరణ పెరుగుతున్న చిరుధాన్యాలు

**యేచన్ చంద్రశేఖర్**

కొవిడ్-19 సృష్టించిన అలజడితో ఈ మధ్యకాలంలో ఎవరి నోట విన్నా మిల్లెట్స్ మాట వినబడుతోంది. మిల్లెట్స్ ఆరోగ్యానికి మేలు చేకూర్చడంతోపాటు రోగనిరోధకశక్తిని కూడా పెంపొందిస్తాయని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. ఆంగ్ల పదాలు తెలుగులో అంతర్భాగంగా మారుతున్న ఈ రోజుల్లో మిల్లెట్స్‌ను తెలుగులో 'సిరి ధాన్యాలు' లేదా 'చిరు ధాన్యాలు' లేదా 'తృణధాన్యాలు' అంటారన్న విషయం మనలో కొంత మందికి తెలియకపోవచ్చు. కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జలు, వారిగులు, అరికెలు, సామలు లాంటి తృణధాన్యాలను ఈ మధ్య కాలంలో చాలా మంది వివిధరూపాల్లో ఆహారంగా తీసుకుంటున్నారు. మార్చి 2021లో జరిగిన ఐక్యరాజ్యసమితి 75వ సర్వసభ్య సమావేశంలో భారతదేశం చేసిన ప్రతిపాదనను 72 సభ్య దేశాలు సమర్థించగా ఐక్యరాజ్యసమితి తన ఆమోదాన్ని తెలిపి 2023ను 'అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం'గా ప్రకటించింది. అంతకన్నా ప్రత్యేకంగా ప్రస్తావించాల్సి న విషయమేమిటంటే మధ్యప్రదేశ్ రాష్ట్రం దిండోరి జిల్లాలోని సిల్పాడి అనే మారుమూల గ్రామానికి చెందిన లహరిబాయి అనే 27 సంవత్సరాల బైగా గిరిజన తెగకు చెందిన మహిళ దశాబ్దకాలం పాటు ఎంతో శ్రమించి 'బీజ్ బ్యాంక్' (విత్తనాల బ్యాంకు)ను స్థాపించి 150 రకాల అరుదైన తృణధాన్యాల విత్తనాలను భద్రపరిచినందుకు అంతర్జాతీయ తృణ ధాన్యాల సంవత్సరం బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయింది. తృణధాన్యాలు మాంసకృతులు, ఫైబర్, విటమిన్లతో సమృద్ధిగా ఉండే పోషకాహారం. ఇవి హృదయ ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు మధుమేహం నిరోధానికి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. మేలురకం విత్తనాలను పొదుపు చేయడం లేదా భద్రపరిచే సంప్రదాయం భారతదేశంలో అనాది కాలం నుండి సాంస్కృతిక వారసత్వంలో భాగంగా కొనసాగుతుంది. ఇది భారతీయ రైతుల ప్రాచీన జీవన విధానం. విత్తనాలను క్రమమైన పద్ధతిలో సంరక్షించడం జన్యువైవిధ్యాన్ని కాపాడడంతో సమానం. జన్యుపరంగా మార్పు చెందిన వంగడాల విత్త నాలు అభివృద్ధి చెందక ముందు రైతులు ప్రతి సంవత్సరం పొదు పుగా విత్తనాలను వ్యవసాయానికి ఉపయోగించేవారు. ఈ విధంగా విత్తనాలను పొదుపుగా వాడడం, భద్రపరచడంలో భారతీయ మహిళలు ముఖ్యమైన పాత్ర పోషించేవారు. విత్తన పొదుపు, మిశ్రమ వ్యవసాయం, సహజ వ్యవసాయం లాంటి విషయాలలో మహిళలు మంచి అవగాహన కలిగి ఉంటారని చెప్పడానికి లహరిబాయి జీవితమే చక్కని ఉదాహరణ. తృణ ధాన్యాలలో ప్రోటీన్, ఫైబర్, ఖనిజాలు, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉండడంతోపాటు ఇవి తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. న్యూట్రీ తృణధాన్యాలను వర్షాభావ పరిస్థితులలో (200-600మిమీ) శుష్క, పాక్షిక శుష్క ప్రాంతాలలో కూడా సాగు చేయవచ్చు. అధిక పోషక విలువలు కలిగి కరవును, వాతావరణ మార్పులను సైతం తట్టుకోగలగడం వీటి ప్రత్యేకత. అంతేకాకుండా వీటి వినియోగం పోషకాహార మెరుగుదలకు, ఆహార భద్రత, రైతుల సంక్షేమానికి ఎంతో దోహదం చేస్తాయి.



కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఉత్తరాఖండ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, హర్యానాతో సహా దేశంలోని దాదాపు 21 రాష్ట్రాల్లో తృణ ధాన్యాలను సాగు చేస్తున్నారు. భారతదేశం అత్యధికంగా జొన్నలు, రాగి, బాజ్రా, కుట్టు, రామదానా, కంగ్నీ, కుట్కీ, కోడో, చీనా, సామలు లాంటి అనేక రకాల తృణధాన్యాలను పండించడంలో ప్రపంచంలోనే మొదటిస్థానంతో పాటు తృణధాన్యాల ఎగుమతులలో రెండవస్థానాన్ని ఆక్రమించింది. దేశాన్ని తృణధాన్యాల సాగు, పరిశోధనలకు ప్రపంచ కేంద్రంగా మార్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ యేడాది కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడుతున్నప్పుడు తన ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ తృణధాన్యాలను 'శ్రీ అన్న్' అని పేర్కొనడం తృణధాన్యాల ప్రాముఖ్యతను తెలియచేస్తోంది. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ అధ్యయనాలు, పరిశోధనలు, సాంకేతిక సహకారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడానికి హైదరాబాద్‌లోని 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్' సమర్థవంతమైన కేంద్రంగా సహకారాన్నందిస్తుందని పేర్కొంది. 'జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా' జరుపుకుని తృణధాన్యాల పరిశోధన, అభివృద్ధిపై విస్తృతంగా కృషి చేస్తున్న ప్రభుత్వం న్యూట్రి సిరియల్స్‌కు ప్రాచుర్యం కల్పిస్తోంది. దేశంలో మూడు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'లను స్థాపించింది. తృణధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించే వంటకాలు,విలువ ఆధారిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో స్టార్టప్‌లు, వ్యవస్థాపకులకు మద్దతు ఇస్తుంది. 9 ఫిబ్రవరి 2023న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేకించి భారతదేశం ప్రతిపాదనతో 'అంతర్జాతీయ తృణ ధాన్యాల సంవత్సరం' జరుపుకుంటున్న ఈ సంవత్సరం మధ్యప్రదేశ్‌లోని దిండోరిలోని గిరిజన తెగకు చెందిన లహరిబాయి చేస్తున్న కృషి చాలా మందికి ప్రేరణనిస్తుందని విశేషంగా కొనియాడుతూ ఆమె చొరవ ప్రపంచవ్యాప్తంగా ఈ దిశగా జరుగుతున్న ప్రయత్నాలను మరొక అడుగు ముందుకు తీసుకువెళ్తుందని అభివర్ణించడం గమనార్హం. అత్యంత పోషక విలువలు గల తృణధాన్యాల సాగుకు అతి తక్కువనీరు అవసరం కావడంతో పాటు ఇవి అధిక ఉష్ణోగ్రతలను, కరవును కూడా తట్టుకోగలవు. వేలాది సంవత్సరాలుగా మధ్య,తూర్పు ఆఫ్రికా,ఆసియా ఖండంలో తృణధాన్యాలు ప్రధాన పోషకాహారంగా కొనసాగినప్పటికీ, కాలానుగుణంగా మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులాంటి కారణాల వలన అనేక దేశాలలో వాటి సాగు తగ్గుతోందని గుర్తించిన ఐక్యరాజ్యసమితి భారతదేశం చేసిన ప్రతిపాదనను 72 సభ్య దేశాలు సమర్థించడంతో మార్చి 2021లో జరిగిన 75వ సర్వసభ్యసమావేశంలో తన ఆమోదాన్ని తెలిపి 2023ను అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది. ●

# ప్రజావాక్కు



## విద్యార్థినులకు ప్రత్యేక బస్సులు

డేస్కాలర్లుగా ప్రతిరోజు కళాశాలకు వెళ్లి చదువుకొనే విద్యార్థినులకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని టిఎస్‌ఆర్టీసీ నిర్ణయించడం హర్షణీయం. నిత్యం జంట నగరాల్లో వేలాది మంది విద్యార్థినులు ఆర్టీసీ సిటీ బస్సులలో ప్రయాణిస్తున్నారు. ఈ నిర్ణయంతో వీరికిరక్షణతోపాటు చదువుకునేందుకు ప్రోత్సాహం కలుగనుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ బస్సులను ప్రత్యేకంగా నడపనున్నారు. రెగ్యులర్ బస్సులలో సీట్లు దొరకక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక బస్సులలో వారు సౌకర్యవంతంగా ప్రయాణించగలరు. ప్రస్తుతం కళాశాలలు సొంతంగా ఏర్పాటు చేసుకున్న బస్సులలో ప్రయాణించడానికి నెలకు రూ.4వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ భారం మోయడం పేద విద్యార్థులకు భారంగా ఉంది. ఈ బస్సులు నడపడంతో ఆర్టీసీకి కూడా స్థిరమైన ఆదాయం సమకూరుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## జనం చెవిలో పువ్వులు?

తాజాగా ముఖ్యమంత్రి జులై నుండి విశాఖ నుంచి పాలన అంటూ మరో వాయిదా ప్రకటన చేశారు. అందుకు కావలసిన చట్టం లేదు. ఒక జి.ఓ లేదు. గవర్నర్ ప్రసంగంలో ఆ ఊసే లేదు. ఇప్పటికే కోర్టు తీర్పు స్పష్టంగా ఉంటే తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుయుక్తి, గారడీ మాయ మాటలు తప్పితే ఇందులో నిజం లేదు. మాటల్లో నిజాయితీలేదు. చేతల్లోచిత్తశుద్ధిలేదు. ప్రతిపథకంలోదోపిడీ, వంచన,బటన్ నొక్కుడు,అరచేతిలో వైకుంఠంతప్పితే ప్రజలకు చేసిన మేలుశూన్యం. విశ్వసనీయత లేని ప్రగల్భాలతో ముఖ్యమంత్రి పదవికి విలువ లేకుండా చేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## రీకాల్ చేసే చట్టం చేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నాయకులను రీకాల్ చేసే విధానాన్ని అమలు చేయాలి. నాయకున్ని రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్నాక ఆ వ్యక్తి ఐదు సంవత్సరాల పాటు ఏం చేసినా చెల్లుతుంది అనేలా ఉంది. ఇది వ్యవస్థలో ఒక తప్పు జరుగుతుంది అదేంటంటే మంచైనా, చెడైనా నాయకున్ని ప్రశ్నించే హక్కు కూడా మనకు ఉండదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించే నాయకుని అడిగే హక్కు ఉన్న చోట మాత్రమే దోపిడీవ్యవస్థ తగ్గుతుంది. ప్రజలకు హామీలు ఇవ్వడమే కాదు వాటిని అమలు చేసే బాధ్యత కూడా పాలకులదే.

-గడ్డం వేణు, భూపాలపల్లిజిల్లా

## మీ నిజాయితీ ప్రశ్నార్థకం?

మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్‌కుమార్ మార్గదర్శి సంస్థలోఏవేవో అవకతవకలు జరిగాయంటూ మరల మీడియా ముందుకు వస్తున్నారు. గతంలో మార్గదర్శి సంస్థపై చేసిన ఫిర్యాదు సందర్భంలో ప్రజల ఆస్తులకు కాపలా కుక్కని అన్నారు. నిజానికి మార్గదర్శిసంస్థ ప్రజల డబ్బు ఎగ్గొట్టలేదు. తండ్రి రాజకీయాధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోచుకొని సిబిఐ అభియోగాలు ఎదుర్కొంటున్న వై.ఎస్.జగన్ కేసులపై ఉండవల్లి పెదవి విప్పే సాహసం చేయలేకపోయారు. నిత్యం అనేక సంస్థలకుంభకోణాలు వెలుగులోకి వస్తుంటే మీరు ఏం చేస్తున్నారు?మీనైతిక నిబద్ధత నేతిబీరచందం.ద్వంద్వ ప్రమాణాలు, శ్రీరంగనీతులు కొంతకాలం పనిచేయవచ్చు. మీ వంటి కుహనా మేధావుల వలన సమాజానికి మంచి కన్నా చెడే ఎక్కువ .

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఛార్జీలు తగ్గించాలి

వందే భారత్‌రైలు 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుండడం మన ప్రయాణీకులకు ఒక గొప్ప వరం. వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905 రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతో అవి ధనికులరైళ్లుగా మారేప్రమాదం ఉంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని వందే భారత్ రైళ్ల ఛార్జీలు తగ్గించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రాజెక్టు కాలువల విషయంలో జాగ్రత్తలు

తెలంగాణ రాష్ట్రంలో గత 40 సంవత్సరాల క్రితం తవ్వబడిన భారీ నీటిపారుదల ప్రాజెక్టు కాలువలు ఎన్నడూ లేనివిధంగా ఈ మధ్యకాలంలో ఎండాకాలంలో కూడా వర్షాకాలంలో తరహా పూర్తి నీటి సామర్థ్యంతో పుష్కలంగా ప్రవహిస్తున్నాయి. కాలువల చుట్టుపక్కల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి. వాహనదారులు, ప్రయాణికులు, రైతులు, పశువులు సైతం ఆ ప్రాంతంలో చాలా జాగ్రత్తగా మెలగాలి. అవసరమైన చోట ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చూసుకొని పని చేయండి

## రష్యాకు అమెరికా హెచ్చరిక



**వాషింగ్టన్, మార్చి 16:** నల్లసముద్రంలో అమెరికా నిఘా డ్రోన్ కూల్చివేత ఘటన ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ చట్టాలు అనుమతించిన మేర తమ కార్యకలాపాలు కొనసాగుతాయని అమెరికా స్పష్టంచేసింది. రష్యా రక్షణమంత్రి సెర్గి షొయిగుతో మాట్లాడిన అనంతరం అమెరికా రక్షణ శాఖ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అంతర్జాతీయ చట్టాలు అనుమతించిన మేర అమెరికా తన కార్యకలాపాలు కొనసాగిస్తుంది. రష్యా తన మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌ను సురక్షిత పద్ధతిలో బాధ్యతాయుతంగా నడపాలి' అని ఆస్టిన్ హెచ్చరించారు. అలాగే దీనిపై యుఎస్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ మార్క్ మిల్లే స్పందించారు. వాస్తవంగా ఏం జరిగిందో ఒక అంచనాకు వచ్చేందుకు డ్రోన్ వీడియో, డేటాను పెంటగాన్ విశ్లేషిస్తోందన్నారు. ఈ దుందుడుకు చర్య ఉద్దేశపూర్వకమని భావిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం నల్లసముద్రంలో ఎగురుతున్న అమెరికా ఎంక్యూ-9 నిఘా డ్రోన్ మార్గంలో రష్యాకు చెందిన రెండు ఎస్‌యు-27 జెట్ విమానాలు ఇంధనం చల్లాయని, తర్వాత అవి నేరుగా ప్రొఫెల్లర్‌ను ఢీకొన్నాయని, దీంతో తమ డ్రోన్ కూలిందని అమెరికా ఆరోపించింది. డ్రోనే తమ జెట్లను తాకి కుప్పకూలిందంటూ ఆ ఆరోపణలను రష్యా తిప్పికొట్టింది. తప్పు మీదే అంటే కాదు మీదే అంటూ అమెరికా, రష్యాలు పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నాయి. ఉక్రెయిన్‌పై జరుగుతోన్న సైనికచర్య నేపథ్యంలో రష్యా, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలు దిగజారాయి. ప్రస్తుత ఘటన అందుకు మరింత ఆజ్యం పోస్తోంది. ఇదిలా ఉండగా, డ్రోన్ కూల్చివేత వల్ల యేడాది తర్వాత అమెరికా, రష్యా రక్షణ మంత్రులు నేరుగా ఫోన్‌లో సంభాషించుకున్నారు. దీనిపై ఆస్టిన్ స్పందిస్తూ ఉద్రిక్తతలు పెరగడానికి అవకాశం ఉన్న పరిస్థితులను మేం తీవ్రంగా పరిగణిస్తాం. అందుకే కమ్యూనికేషన్ ఉండాలని భావిస్తాను ఇలా నేరుగా మాట్లాడుకోవడం వల్ల తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని నమ్ముతాను అని వ్యాఖ్యానించారు.

# అదానీపై జెపిసికి విపక్ష ఎంపిలు డిమాండ్

## పార్లమెంటులో మానవహారంతో నిరసన

**న్యూఢిల్లీ, మార్చి 16:** ప్రతిపక్ష పార్టీల ఎంపిలు గురువార ంకూడా ఆదాని వ్యవహారంపై విచారణజరిపించాలని కోరుతూ తమ నిరసనలు



కొనసాగించారు. పార్లమెంటు భవనం వద్ద మానవ హారం నిర్మించి జెపిసికి డిమాండ్‌చేసారు. ప్లకార్డులుచేతబట్టి, నినాదాలుచేసిన విపక్ష నేతలు జాయింట్‌పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుజరిగేంతవరకూ విశ్రమించేదిలేదని మోడీ ఇప్పటికైనా నోరువిప్పాలని వారు డిమాండ్‌చేసారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, డిఎంకె నేత టిఆర్‌బాలు, ఎస్‌పినేత రామ్‌గోపాల్‌యాదవ్, నేషనల్‌కాన్ఫరెన్స్ ఫరూక్ అబ్దుల్లా, శివసేన థాకరే నేతలు ప్రియాంక చతుర్వేది, అరవింద్ సావంత్ ఇతర విపక్ష ప్రముఖులందరూ ఈ మానవహారంలో పాల్గొన్నారు. బిజెపి ప్రభుత్వం విభజించి పాలించు జిమ్మిక్కులు అవలంభిస్తోందని దుయ్యబట్టారు. ఆదానిగ్రూప్‌పై దర్యాప్తుచేయాలని అన్ని విపక్ష పార్టీలు పట్టుబట్టాయి. ప్రధాని మోడీ తన ప్రియమిత్రుడు ఆదానిని రక్షించేందుకు తాపత్రయపడుతున్నారని అస్సాం ఎంపి గౌరవ్ గగోయ్ అన్నారు. ఢిల్లీపోలీసులు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్‌కు ర్యాలీగా వెళుతున్న తమను కావాలనే నిలిపివేసారని ఆరోపించారు. అలాగే పార్లమెంటులో కూడా ఈ అంశం లేవనెత్తేందుకు అనుమతించడంలేదని, మామైక్రోఫోన్లన్నీ మూగబోతున్నాయని గగోయ్ విమర్శించారు. ఖర్గే నివాసంలో జరిగిన అఖిల విపక్ష పార్టీ సమావేశంలోనే మానవ హారం నిర్మించాలని నిర్ణయించారు. కాంగ్రెస్, డిఎంకె, ఎన్‌సిపి, ఎస్‌పి, ఆర్‌జెడి, బిఆర్‌ఎస్, సిపిఎం, సిపిఐ, థాకరే వర్గం శివసేన, జెడియు, జెఎంఎం, ఎండిఎంకె, ఆప్, విసికె, ఐయుఎంఎల్ వంటివి ఈ సమావేశాలో పాల్గొన్నాయి. ప్రభుత్వం ప్రజాస్వామ్యవ్యవస్థను నిర్వీర్యంచేస్తోందని, కించపరుస్తోందని, ఒక బిజినెస్‌మాన్‌ను రక్షించేందుకు పార్లమెంటును సైతం స్తంభింప చేస్తోందన్నారు. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్ సెల్లర్ హిండెన్బర్గ్ రీసెర్చి సంస్థ చేసిన విభిన్న ఆరోపణలతో ఆదాని షేర్లు కూడా కుప్పకూలాయి. ఆదానిగ్రూపు ఈ ఆరోపణలను తోసిపుచ్చి అన్ని చట్టప్రకారమే నడుస్తున్నాయని, నిబందనలను అనుసరించి కొనసాగుతున్నట్లు స్పష్టంచేసింది. ముందురోజు ఇడికి ఫిర్యాదుచేసేందుకు వెళ్లిన విపక్ష ఎంపిలందరినీ విజయ్‌చౌక్‌వద్దనే అడ్డుకున్నారు. దీనితో ఇడికి ఫిర్యాదును ఇమెయిల్‌చేసారు. సిఆర్‌పిసి 144వ సెక్షన్ అమలులో ఉన్నందున వెళ్లేందుకు వీలులేదని పోలీసులు అడ్డగించారు.

# మరో వివాదంలో రిషి సునాక్

## పార్క్‌లో పెంపుడు శునకాన్ని వదిలేసి నిబంధనల ఉల్లంఘన



**లండన్, మార్చి 16:** బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తన భార్య అక్షతామూర్తి, ఇతర కుటుంబసభ్యులతో కలిసి ఓ పార్క్‌కు వెళ్లిన ఆయన అక్కడి నిబంధనలను ఉల్లంఘించారు. దీంతో పోలీసులు సునాక్‌కు నిబంధనలు గుర్తు చేయాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో టిక్‌టాక్‌లో ప్రత్యక్షమైంది. సునాక్ కుటుంబం లండన్‌లోని హైడ్ పార్క్‌కు వ్యాహ్యాళికి వెళ్లినప్పుడు తమ పెంపుడు శునకం నోవాను కూడా తీసుకెళ్లారు. అక్కడి సెర్పెంటైన్ సరస్సు సమీపంలో నడుస్తున్నప్పుడు నోవాను స్వేచ్ఛగా వదిలేశారు. ఆ పార్క్‌లో కుక్కలకు బెల్టు కట్టకుండా తిప్పడం నిబంధనలకు విరుద్ధం. ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొంటూ అక్కడ సూచిక బోర్డు ఉన్నా సునాక్ కుటుంబం దాన్ని పాటించలేదు. దీన్ని గమనించిన సునాక్ భద్రతా దళంలోని ఓ పోలీసు అధికారి ఆయనకు పార్కు నిబంధనల గురించి గుర్తు చేశారు. వెంటనే సునాక్ కుటుంబసభ్యులు శునకానికి బెల్టు కట్టారు. ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు సునాక్ క్షమాపణ చెప్పాలంటూ నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. సునాక్ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇది తొలిసారేం కాదు. రెండు నెలల క్రితం ఆయన కారులో సీటు బెల్టు పెట్టుకోకుండా వెళ్లినందుకు పోలీసులు జరిమానా విధించారు. ఆ సమయంలో సునాక్ క్షమాపణలు చెప్పారు.

# యేడాదిలోనే ప్రజలకిచ్చిన హామీలు నూరుశాతం అమలు

## రంగ్లా పంజాబ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషి: పంజాబ్ సిఎం

**అమృత్‌సర్, మార్చి 16:** పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీప్రభుత్వం ఏర్పడి ఏడాదికావస్తున్న సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేయగలిగామని ప్రకటించింది. ముఖ్య మంత్రి భగవంత్‌సింగ్‌మాన్ మాట్లాడుతూ పంజాబ్‌ను రంగ్లా పంజాబ్‌గా తీర్చి దిద్దుతా మన్నారు. ఆప్ ఇచ్చిన హామీల్లో 300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు, మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు వంటి వాటిని అమలుకు తెచ్చి నట్లు ఆయన చెప్పారు. ఏడాదిపూర్తిచేసుకున్న తమ ప్రభుత్వం ఇపుడు రెండోదశ ప్రగతిపై ఫోకస్‌పెట్టినట్లు వివరించారు. పేదల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తుందన్నారు. విద్యార్థులకోసం పాఠశాల విద్యను మరింత నైపుణ్యవంతంగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. మొదటి ఏడాదిలో చేసిన కృషికి తోడు ఇపుడు రెండో ఏడాదిమరింత ప్రగతిపథంలోకి వెళతామన్నారు. పెద్ద పారిశ్రామికవేత్తలు పంజాబ్‌లో పెట్టుబడులకు ముందుకువస్తున్నారని వారి యూనిట్లు ఇక్కడ ఏర్పాటయితే యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రజలు తమకు పట్టం కట్టారని, భావితరానికిసైతం సేవలు అందేవిధంగా చిత్తశుద్ధితోపనిచేయడమే మా కర్తవ్యమని పేర్కొన్నారు. ముందు నిరుపేదల జీవనప్రమాణాలు మెరుగుపరుస్తామన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ పంజాబ్‌లో ప్రజలకు తామిచ్చిన హామీలను



పూర్తిగా అమలుచేసామని ట్వీట్‌చేసారు. రానున్న కాలంలో మిగిలి ఉన్న హామీలను కూడా పూర్తిగా నెరవేరుస్తామని చెప్పారు. ఆమ్ ఆద్మీపై పంజాబ్‌ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయబోమని ఆయన హిందీలో ట్వీట్‌చేసారు. ఏడాదిలోనే అనేక హామీలు పూర్తిచేసామని, ప్రతి ఒక్క హామీని రానున్న ఐదేళ్లకాలంలోప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపడతామని కేజ్రీవాల్‌ఖ చెప్పారు. పంజాబ్‌ను రంగ్లా పంజాబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. మొత్తం 117 స్థానాల్లో ఆప్ 92 స్థానాలు గెలిచుకుంది. అధికారం చేపట్టిన ఏడాదిలోనే 26,797 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. 87శాతం మంది గృహిణులకు ఎలాంటి విద్యుత్ బిల్లులు రావడంలేదన్నారు. 14వేలమంది తాత్కాలిక ఉద్యోగుల సేవలు రెగ్యులరైజ్‌చేస్తునానమని, విద్యాశాఖలోపూర్తిచేసామని, ఇతరశాఖల్లో 14వేలమందిని కూడా రెగ్యులరైజ్‌చేస్తున్నట్లు తెలిపారు. న్యాయపరమైన అడ్డంకులు అధిగమించిన తర్వాత ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా పర్మనెంట్‌చేస్తామన్నారు. వ్యవసాయ రంగపరంగా ప్రభుత్వం పప్పుదినుసుల పంటలకు ఏకరానికి 1500 రూపాయలు మద్దతుధరకు అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే నేరుగా వరివిత్తన సాగు వంటి వాటికి ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు చెప్పారు. చెరకు బకాయిలు 392 కోట్లను క్లియర్‌చేసామని భగవంత్‌మాన్ తెలిపారు. 500కిపైగా మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటుఅయ్యాయ,ఇ ఇప్పటివరకూ 15 లక్షలమంది ఈ ఆరోగ్యసేవలు వినియోగించుకున్నట్లు తెలిపారు. కోట్కాపుర సంఘటనలో పోలీస్ కాల్పులకు సంబంధించి ఏడువేల పేజీల ఛార్జిషీటును దాఖలుచేసారని, రాజకీయ ప్రమేయం లేనేలేదని మాన్ అన్నారు. అవినీతిని సహించేదిలేదని, అవినీతికేసుల్లో కఠిన చర్యలుచేపట్టామని వివరించారు. అనేకమంది మాజీ మంత్రులు ఇపుడు జైళ్లలో ఉన్నారని, శక్తివంతమైన ప్రముఖులతోపాటు ఆమ్ ఆద్మీపార్టీకి చెందినవారైనాసరే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# కుప్పకూలిన ఆర్మీ హెలికాప్టర్


**ఇటానగర్, మార్చి 16:** భారత సైన్యానికి చెందిన ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని మండలా పర్వత ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. రోజువారీ విధుల్లో భాగంగా ఇక్కడి సెంగే గ్రామం నుంచి మిసామారీకి వెళ్తుండగా, మార్గమధ్యలో ఈ ప్రమాదం జరిగినట్లు సైన్యం వెల్లడించింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఇద్దరు పైలట్లు ఉన్నారని తెలిపింది. ఇద్దరూ గల్లంతయ్యారని, వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌లోని



బోమ్‌డిలా సమీపంలో గురువారం ఉదయం 9.15గంటలకు ఆర్మీకి చెందిన చీతా హెలికాప్టర్‌కు ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్‌తో సంబంధాలు తెగిపోయాయి అని సైన్యం తెలిపింది. బోమ్‌డిలాకు పశ్చిమాన ఉన్న మండలా ప్రాంతంలో ఇది కూలిపోయినట్లు వెల్లడించింది. మరోవైపు స్థానికంగా వాతావరణం పొగమంచుతో కూడి ఉందని, 5 మీటర్ల పరిధి వరకే కనిపిస్తోందని స్థానిక పోలీసులు తెలిపారు. సహాయక చర్యలు ప్రారంభించామని, హెలికాప్టర్‌లోని ఇద్దరు పైలట్ల ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు చెప్పారు.

# ఆకాశంలో హోలీ సంబరాలు

## ఇద్దరు పైలట్లపై స్పైస్‌జెట్ చర్యలు



**న్యూఢిల్లీ, మార్చి 16:** భద్రతా నియమాలను ఉల్లంఘించినందుకుగానూ దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తమ ఇద్దరు పైలట్లపై చర్యలు తీసుకుంది. విమానం గాల్లో ఉండగానే, హోలీ పండుగ రోజు కాక్‌పిట్ వారు వేడుక చేసుకున్నట్లు గుర్తించింది. దీనిపై విచారణకు ఆదేశించింది. హోలీ రోజు స్పైస్‌జెట్‌కు చెందిన ఇద్దరు పైలట్లు కాక్‌పిట్ స్వీట్లు, కూల్‌డ్రింక్స్‌ని ఎంజాయ్ చేశారు. దేశమంతా వేడుకల్లో మునిగిపోయిన సమయంలో వారు ఇలా వ్యవహరించారు. ఢిల్లీ నుంచి గువాహటికి వెళ్తోన్న విమానంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికుల భద్రతను పణంగా పెట్టి, ఇలా నిబంధనలు ఉల్లంఘించడాన్ని స్పైస్‌జెట్ తీవ్రంగా పరిగణించింది. విధుల్లో ఉన్న ఇద్దరు పైలట్లపై విచారణ ప్రారంభించాం, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాక్‌పిట్‌లో ఆహారం తీసుకునే విషయంలో కఠిన నియమావళి ఉంది' అని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# ప్రపంచంలో 68.21కోట్లమందికి కరోనా

## 68.15 లక్షల మంది మృతి

**జెనీవా, మార్చి 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులుమళ్లీ విజృంభిస్తున్నాయి. రోజురోజుకూ చిన్న దేశాల్లో పెరుగుతున్న కొత్తకేసులే ఇందుకు ఉదాహరణ. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 68.21 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.15 లక్షలమందిచనిపోయారు. మరో 40,287 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.50 కోట్లకుపైగా ఉంటే మరో 2.02 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.71 కోట్లవరకూ ఉన్నాయి. వారిలో 20.23 లక్షలమందిచనిపోయారు. మరో 6460 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.27 కోట్లవరకూ ఉంటే మరో 23.75 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.51 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.16 లక్షలమందిచనిపోయారు. మరో 7476 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.48 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.39 లక్షలమందిచనిపోయారు. మరో 15,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.94 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 68.15కోట్లమందికివైరస్‌సోకి వారిలో 13.51 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 7.63 కోట్లవరకూ ఉన్నాయి. మరో 10,184 మందిపరిస్థితి తీవ్రస్థాయిలో ఉంటే 4,65,214 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,622 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉనన్నాయి. మరో 4,65,662 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.40 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,245 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,824 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

# ఆధార్ అప్‌డేషన్ 3 నెలలు ఉచితం

**న్యూఢిల్లీ, మార్చి 16:** భారతదేశంలోని ప్రజలకు ప్రభుత్వం ఆధార్ కార్డును తప్పనిసరి గుర్తింపు సాధనంగా మార్చింది. అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను దీనితో అనుసంధానించింది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరికీ తప్పనిసరి కావడంతో పాటు, పదేళ్ల కిందట తీసుకున్న వాటిని అప్ డేట్ చేయడం తప్పనిసరి అని ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలో యుఐడిఎఐ దేశంలోని ప్రజలకు ఒక సదవకాశాన్ని అందించింది. ప్రస్తుతం దేశంలో గుర్తించిన పోస్టాఫీసులు, బ్యాంకు బ్రాంచీలు లేదా కొన్ని ఆఫ్ లైన్ ఆధార్




కేంద్రాల వద్ద ప్రజలు తమ వివరాలను అప్‌డేట్ చేయించుకునేందుకు వెసులుబాటు ఉంది. అయితే దీనికి వారు రూ.50 రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో భారతీయ నివాసితులు తమ ఆధార్ వివరాలను జూన్ 14 వరకు మూడు నెలల పాటు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చని యుఐడిఎఐ ప్రకటించింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేట్ రెగ్యులేషన్స్ 2016 ప్రకారం, ఆధార్ నంబర్ హోల్డర్ కార్డు కోసం నమోదు చేసుకున్న తేదీ నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి గుర్తింపు రుజువు, చిరునామా రుజువు పత్రాలను సమర్పించి కనీసం ఒక్కసారైనా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు. ఇది ప్రభుత్వం వద్ద ప్రజల సమాచార కచ్చితత్వాన్ని పెంచుతుందని యుఐడిఎఐ పేర్కొంది. ఈ వివరాలను తిరిగి అప్ డేట్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తోంది. ఆర్థిక సంవత్సరం చివరి నెల అయిన ఫిబ్రవరి 2023 నాటికి రూ.1,110 కోట్ల బడ్జెట్ అంచనాకు బదులుగా ఆధార్ జారీచేసేందుకు యుఐడిఎఐ రూ.1,325.41 కోట్లను ఖర్చు చేసింది. ఇది బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా ఉంది.

# దేశం మొత్తం హెల్త్‌వర్కర్ల సేవలకు ఫిదా

## వ్యాక్సినేషన్‌డేరోజున మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, మార్చి 16:** భారత్‌ను ఆరోగ్యవంతమైన దేశంగా రూపుదిద్దడంలో హెల్త్‌వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని ప్రధానిమోడీ అభినందించారు. గురువారం జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం సందర్భంగా ఆయన హెల్త్‌వర్కర్ల సేవలను అభినందించారు. జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం రోజున జాతి మొత్తం ముందువరుస కార్యకర్తలు, హెల్త్‌వర్కర్ల వ్యాక్సినేషన్‌కృషిని కొనియాడుతోందని ఆయన అన్నారు. దేశంలోప్రతి ఒక్క చిన్నారికి వ్యాక్సిన్ అందించడంలో హెల్త్‌వర్కర్ల కృషి శ్లాఘనీయమని పేర్కొన్నారు. మోడీ తన ట్వీట్‌లో అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆరోగ్యభారతావని నిర్మాణంలో మీకృషి అమోఘమని అన్నారు. అంతకుముందే కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిమన్సుక్ మాండవీయ మాట్లాడుతూదేశం మొత్తం హెల్త్‌కేర్ వర్కర్లకు గౌరవ వందనంచేస్తోందని అభినందించారు.దేశవ్యాప్తంగాచేపట్టిన వ్యాక్సినేషన్‌డ్రైవ్‌లో వీరి కృషి అమోఘమని, అందువల్లనేనేడు కరోనా రహిత భారత్‌గా రూపుదిద్దుకునేందుకు సత్వర మార్గం ఏర్పడుతోందని అన్నారు. మరో ట్వీట్‌లో వివో చిదంబర్నార్‌పోర్టు ఇప్పటివరకూ 36.03 మిలియన్ టన్నుల కార్గోను హ్యాండిల్‌చేయడాన్ని అభినందించారు. భారత్‌లోపి ఓడరేవుల రంగం శరవేగంగా వృద్ధిచెందుతున్నదని ఆర్థిక ప్రగతికి ఓడరేవుల రవాణా సామర్థ్యం కూడా కీలకం అవుతున్నదన్నారు. నారీశక్తికి నిదర్శనంగా సేరంగ్ సంధ్య నిలుస్తోందని అన్నారు. భూమి ఆకాశం, సముద్రం ఎక్కడైనా సరే మహిళాశక్తితోనే భారత్ మరింత వృద్ధిలోకి వస్తోందన్నారు. కేరళకు చెందిన 44 ఏళ్ల సంధ్య బోట్‌మాస్టర్ నిర్వహణ చేపట్టింది. వీరినే



సేరంగ్ అని కూడా పిలుస్తుంటారు. అలాగే మరొక ట్వీట్‌లో కేంద్రం చక్కెరరంగాన్ని స్వయంసమృద్ధిదిశగా అభివృద్ధిచేయనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్ర ఇనరేంద్రసింగ్ తోమర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. వీటినే ప్రధానిమోడీ రీట్వీట్‌చేసి ట్యాగ్‌చేసారు. దీనివల్ల చెరకు ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధిస్తామని, ఇథనాల్ ఉత్పత్తిని కూడా పెంచుకోగలుగుతామని మోడీ ట్వీట్‌చేసారు. రైతుసోదర సోదరీమణుల్లో స్వయంసమృద్ధిద్వారా వారి కుటుంబాల్లో ఆదాయం పెరుగుతుందని మోడీ పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 754, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,92,710

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 754 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,92,710కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,57,297 మంది కోలుకోగా 4623 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,790కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,829కి చేరగా,79,89,616 మంది వరకు కోలుకున్నారు.1,48,426మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,872కి చేరింది.అందులో 67,58,674మంది కోలుకున్నారు. 71,590మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,050కి చేరింది. అందులో 40,34,174 మంది కోలుకున్నారు. 40,316మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,359కి చేరింది. అందులో 35,57,040 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# ఎంపి, ఎమ్మెల్యేలు, మాజీలపై 2.98%మాత్రమే కేసులు

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్‌పరిధిలో నమోదవుతున్న కేసుల్లో కేవలం 2.98శాతం మాత్రమే నమోదవుతున్నాయని, మాజీ ఎంపిలు, ప్రస్తుత ఎంపి ఎమ్మెల్యేలపై శిక్షపడుతున్న శాతం మాత్రం 96శాతంగా ఉందని ఇడి వెల్లడించింది. మొత్తంకేసుల్లో మాజీ ఎమ్మెల్యేలు ఎంపిలు,ప్రస్తుత ఎంపిలు, ఎమ్మెల్యేలపై నమోదవుతున్న ఇసిఐఆర్‌లు 2.96శాతంమాత్రమేనని వివరించింది. ఇడియి ఉన్న అధికారాలప్రకారం 2005 జులై ఒకటినుంచి మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ప్రజాప్రతినిధులు, మాజీలను కూడా ప్రశ్నించే అధికారాలున్నాయని చెపుతూ ఈతరహా కేసుల్లో శిక్షలు పడుతున్న కేసులు 96శాతంగా ఉన్నాయన్నారు. ఎన్‌ఫోర్కిసమెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టులు(ఇసిఐఆర్)లప్రకారంచూస్తే ప్రస్తుత మాజీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై నమోదయిన కేసులు మొత్తంకేసుల్లో 2.98శాతంమాత్రమేనని అన్నారు. ఇప్పటివరకూ చట్టం అమలుకు వచ్చినతర్వాత 5906 ఫిర్యాదులు దాఖలయ్యాయని



అన్నారు. అలాగే ఏజెన్సీపరంగా 1919 కేసుల్లో జప్తు ఉత్తర్వులు జారీచేసింది. వీటి విలువ 1,15,350 కోట్లరూపాయలు ఉంటుందని ఇడి డైరెక్టరేట్ వెల్లడించింది యాంటిమనీ లాండరింగ్ చట్టం పరిధిలో ప్రముఖ వ్యక్తులు, ప్రస్తుత ముఖ్య మంత్రులు, ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులు, వ్యాపారసంస్థలు, కార్పొరేట్ సంస్థలు, విదేశీయులు, ఇతరులపైనా ఈకేసులునమోదుచేయవచ్చు. మనీలాం డరింగ్ నిరోధక ప్రాధికార సంస్థ 1632 కేసుల్లో జప్తు ఉత్తర్వులు అమలయ్యాయని, 71,290 కోట్లరూపాయల విలువైన ఆస్తులు స్వాధీనంజరిగిందని వివరించింది. ఇతరత్రా మరో 260 జప్తు ఉత్తర్వుల్లో ఆస్తుల స్తంభింపచేయడం జరిగింది. వీటివిలువ 40,904 కోట్ల రూపాయలుగా ఉందని డైరెక్టరేట్ ప్రకటన విడుదలచేసింది.

# ఇలా ప్రారంభమై.. అలా వాయిదా పడిన పార్లమెంట్

**న్యూఢిల్లీ, మార్చి 16:** అటు కేంబ్రిడ్జిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు, ఇటు అదానీ వ్యవహారంతో పార్లమెంట్ దద్దరిల్లుతోంది. అధికార, ప్రతిపక్షాల డిమాండ్లతో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. పార్లమెంట్ ఇలా ప్రారంభమై అలా నిమిషాల వ్యవధిలో వాయిదా పడుతోంది. వరుసగా నాలుగో రోజు అదే పరిస్థితి పునరావృతమైంది. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు నిలిచిపోయాయి. ఇటీవల లండన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ సెమినార్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి తీవ్రంగా స్పందిస్తోంది. విదేశాల్లో మన దేశాన్ని తక్కువ చేసేలా రాహుల్ వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన అనంతరం భారత్‌కు చేరుకున్న రాహుల్ పార్లమెంట్‌కు వచ్చి ఈ వివాదంపై స్పందిస్తారని తొలుత వార్తలు వచ్చాయి. కానీ ప్రస్తుతం ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. గురువారం ఉదయం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు రాహుల్‌పై విమర్శలు చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా స్వదేశంలో ప్రభుత్వాన్ని విమర్శించే వ్యక్తి విదేశాలకు వెళ్లి తనకు మాట్లాడే స్వేచ్ఛ లేదని చెప్తారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీనే ముంచేస్తున్నారు. అయినా అది మాకు అనవసరం. కానీ దేశానికి హాని చేయాలని ప్రయత్నిస్తే దేశ



పౌరుడిగా మేం నిశ్శబ్దంగా ఉండం అని కిరణ్ రిజిజు విరుచుకుపడ్డారు. అంతేకాదు రాహుల్ క్షమాపణ చెప్పాల్సిందే అని డిమాండ్ చేశారు. అయితే రాహుల్ క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని ఇదివరకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు. అలాగే అదానీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే సభా కార్యకలాపాలు జరగకుండా అధికార పక్షం వ్యవహరిస్తోందని కాంగ్రెస్, విపక్షనేతలు విమర్శలు చేస్తున్నారు.

# విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాల పెంపు బాధ్యత ప్రభుత్వాలదే




## సమస్యల పరిష్కారం దిశగా పాఠ్య ప్రణాళికలు ఉండాలి

### ఎన్ఐఇపిఎ విసి సుధాంశు భూషణ్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచే ఉన్నత విద్యారంగంలో ప్రగతిశీల మార్పు దిశగా కలసి పనిచేయాలని జాతీయ విద్యా ప్రణాళిక, పరిపాలనా సంస్థ(ఎన్ఐఈపీఏ) ఉపకులపతి, ఉన్నత, వృత్తివిద్య విభాగాధిపతి ప్రొఫెసర్ సుధాంశు భూషణ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో రెండు రోజులపాటు జరగనున్న రాష్ట్రాల ఉన్నత విద్యా మండళ్ల సమావేశాల్లో భాగంగా గురువారం జరిగిన ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉన్నత విద్యా మండళ్ల చైర్మన్లు, వైస్‌చైర్మన్లతోపాటు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాంశు భూషణ్ మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాలు పెంపొందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని.. ఇందుకు సమాఖ్య వాద స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి పనిచేయాలన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ద్వారా ఉన్నత విద్యారంగంలో అనేక సంస్కరణలకు ఆస్కారం ఉందన్నారు. ఇందుకోసం ఉన్నత విద్యా మండళ్లు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలో సమన్వయం అవసరముంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత విద్యా మండళ్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నీతిఆయోగ్, జాతీయ విద్యా విధానం ద్వారా ప్రస్తుతం విద్యారంగంలో పోటీ సమాఖ్యవాదం నెలకొందని సుధాంశు అన్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో మల్టీపుల్ ఎంట్రీ, మల్టీపుల్ ఎగ్జిట్ సిస్టమ్ పాఠ్యప్రణాళిక అనే అంశంపై మాట్లాడుతూ సమస్యల పరిష్కార దిశగా పాఠ్య ప్రణాళికలు ఉండాలని సూచించారు. పరిశోధనలు, జ్ఞానానిన ఇందుకు వినియోగించాలన్నారు. మల్టీ ఎంట్రీ, ఎగ్జిట్ సిస్టమ్ విధానం గందరగోలంగా ఉందన్నారు. 3 ఏళ్ల డిగ్రీ నుంచి 4 ఏళ్ల డిగ్రీ కోర్సు విషయమై మరింత సమాచారం అవసరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి స్వాగతోపన్యాసం చేస్తూ తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో సాధిస్తున్న ప్రగతిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మూలంగా ఉన్నత విద్యలో విద్యార్థినుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఆర్థిక, సామాజిక, కుటుంబ సమస్యలతో సహా డ్రాపౌట్లపై చర్చ జరగాలన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా విద్యార్థి కేంద్రంగా కోర్సులు అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో క్రెడిట్, బకెట్ విధానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రాల ఉన్నత విద్యామండళ్ల సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నీఫాకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాల ఉన్నత విద్యా మండళ్లు చర్చించుకునేందుకు నేటికీ సరైన వేదిక లేదని పాలసీ పరిశోధనా, విద్యా కేంద్రం, నీఫా డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ మిశ్రా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో పరివర్తన ఆహ్వానించదగినదని.. పరిశ్రమలు, ఉపాధి కేంద్రంగా పాఠ్యప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కార్యాదర్శి వాకాటి కరుణ అనానరు. డాటా సైన్స్, కట్టింగ్ ఎడ్జ్ సహా అధునాతన సాంకేతికతలు పాఠ్య ప్రణాళికలో భాగస్వామ్యం కావాలని సూచించాలని.. అప్పుడే విద్యార్థులను ఆకర్షించగలమన్నారు. పాలసీలను రూపొందించడంతోపాటు మేథో కేంద్రంగా ఉన్నత విద్యా మండలి పనిచేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం విద్యాశాఖ ఎలాంటి సహకారానైనా అందించడటానికి సిద్ధంగా ఉందని వాకాటి కరుణ స్పష్టం చేశారు. పలు అంశాల చర్చల అనంతరం సమావేశానికి హాజరైన ప్రతినిధులు టీ-హబ్‌ను సందర్శించారు.

## రేపు జెఎన్‌టియు 11వ స్నాతకోత్సవం

### 92,005 మంది విద్యార్థులకు పట్టాల పంపిణీ

### 46 మందికి గోల్డ్ మెడల్స్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొదటి సాంకేతిక విశ్వవిద్యాలయం అయిన జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్‌టీయూ) హైదరాబాద్ 11వ స్నాతకోత్సవం ఈ నెల 18న నిర్వహించనున్నారు. 11వ స్నాతకోత్సవంలో 92,005 మంది విద్యార్థులకు యూజీ, పీజీ, పీహెచ్‌డీ పట్టాలను పంపిణీ చేయనున్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తోపాటు రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ విసి కూడా స్నాతకోత్సవంలో పాల్గొననున్నారు. 92,005 మందికి పట్టాలతోపాటు వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 46 మంది విద్యార్థులకు బంగారు పతకాలు(గోల్డ్ మెడల్స్) పంపిణీ చేయనున్నారు. పట్టాల పంపిణీలో అత్యధికంగా 78,166 బీటెక్ పట్టాలు ఉన్నాయి. వాటితోపాటు బీఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్, ఎంఎస్సీ, పీహెచ్‌డీ, పీజీ డిప్లమా ఇలా మొత్తంగా 26 కోర్సుల్లో కలిపి మొత్తం 92,005 మందికి వివిధ డిగ్రీల పట్టాలను పంపిణీ చేయనున్నారు. 2021-22లో యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ యేడాది నిర్వహించిన సంగతి తెలిసిందే. 127 మంది విద్యార్థులు గేట్, జీపాట్, కాట్, నెట్, జీఆర్ఈ, టోఫెల్, ఐఈఎల్‌టీఎస్‌లో అర్హత సాధించారు.



విద్యుత్‌భవన్ వద్ద నిరసన తెలుపుతున్న పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

## కేంద్రం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే యత్నం మానుకోవాలి

### తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ సదానందం

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేసి కొందరు వ్యక్తులకు కట్టబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ పి.సదానందం అన్నారు. ఈ మేరకు ఉత్తం ప్రదేశ్‌లో విద్యుత్ కర్మచారి సంఘర్షణ సమితి పిలుపు మేరకు అక్కడి విద్యుత్ ఉద్యోగులు, ఇంజినీర్లు, 72 గంటల నిరవధిక సమ్మె చేపట్టారు. వీరికి మద్దతుగా గురువారం హైదరా బాద్‌లోని ఇంజనీర్స్ భవన్ వద్ద నిరసన తెలిపి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ ఎలాంటి ప్రైవేటీకరణ చేయమని గతేడాది డిసెంబర్ 3న చెప్పిన ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం2- 800ఎండబ్ల్యూ సామర్థ్యం గల స్టేట్ జెన్‌కో పవర్‌ప్లాంట్లు అంపారా, ఓబ్రా దానికి సంబంధించిన ట్రాన్స్‌మిషన్‌లైన్‌లను కూడా ప్రవేట్‌కు ఇవ్వాలని చూ స్తుందని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా 25 లక్షలమంది విద్యుత్ ఉద్యోగుల నుంచి తీవ్రంగా వ్యతిరేకత వస్తున్నందున కేంద్రప్రభుత్వం దొడ్డిదారిన రాష్ట్ర ప్రభుత్వాలచే ప్రైవేట్ పరం చేయాలని చూస్తుందన్నారు. తక్షణమే కేంద్రప్రభుత్వం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలు విద్యుత్ రంగ ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. విద్యుత్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట్ నారాయణరెడ్డి, కిరణ్‌కుమార్, జనప్రియ, కిశోర్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, గోపాలకృష్ణ, పవన్‌కుమార్, శ్యామ్‌ప్రసాద్, తిరుపతి, భాస్కర్, పాషా, వెంకటేష్, విద్యాసాగర్, లక్ష్మీప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాల ధర లీటరుకు రూ.2 పెంపు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణ, తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల్లో సరఫరా అవుతున్న పాల ధరను పెంచుతూ విశాఖ డెయిరీ నిర్ణయించింది. ఈ పెంచిన రేట్లు గురువారం నుండి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచినట్లు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. పెరిగిన ధరలో టోన్డ్ మిల్క్ 500 మిల్లీలీటర్ల ధర 26 రూపాయల నుండి 27 రూపాయలకు చేరింది. డబుల్ టోన్డ 500 మిల్లీలీటర్ల ధర 24 రూపాయల నుండి 25 రూపాయలకు, గంగా 500 మిల్లీలీటర్లు 27 రూపాయల నుండి 28 రూపాయలకు, ఫుల్ క్రీమ్ పాల ధర 500 మిల్లీలీటర్లు 30 రూపాయల నుండి 32 రూపాయలకు పెంచింది. పెరిగిన మేత, పాల సేకరణ, నిర్వహణ ధరల కారణంగా పాల ధరలు పెంచాల్సి వచ్చిందని వివరించింది.




సమావేశంలో మాట్లాడుతున్న కాచం రమేష్, ఆయూష్ తదితరులు

## బిఎల్ సంతోష్‌జీ కనబడటం లేదని పోస్టర్లు వేయడం హాస్యాస్పదం

### ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం రమేష్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కొనుగోలు కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న బిఎల్ సంతోష్‌జీ కనబడటం లేదని పోస్టర్లు వేయడం హాస్యాస్పదం అని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కాచం రమేష్, దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జి ఆయూష్ అన్నారు. బిఎల్ సంతోష్ ఢిల్లీలోనే ఉన్నారని ఆయన ఎక్కడికి వెళ్లలేదని వారు స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ ప్రముఖ్‌లు దేశం, ధర్మం కోసం ఏమీ ఆశించకుండా పనిచేస్తున్నారని, అలాంటి వారిలో బిఎల్ సంతోష్‌జీ ఒకరన్నారు. అలాంటివారిపై నిందలు మోపడం, వాల్‌పోస్టర్లు వేయడం సరైంది కాదని దీన్ని ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గురువారం బర్కత్‌పురాలోని కేశవ్‌నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల హరియాణా రాష్ట్రం పానిపట్టు సమీపంలోని పట్టికళ్యాణ గ్రామ వికాస్ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ అఃలభారత ప్రతినిధి సభ జరిగిందని, ఈ సమావేశంలో చేసిన తీర్మానాలను వెల్లడించారు. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ బలోపేతం చేస్తున్నామన్నారు. తెలంగాణకు స్వరాజ్యం సిద్ధించి ఈ యేడాది సెప్టెంబర్ 17కు 75 యేళ్లు నిండుతున్న సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలల్లో జాతీయ జెండాలను ఎగురవేయడం, సమర యోధుల కుటుంబాలను సన్మానిస్తున్నామని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్‌కు 2874శాఖలు ఉన్నాయని .వీటిని 10 వేలుకు పెం చాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ, దేశభక్తి గ్రామాల అభివృద్ధి, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిరోధించడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. చేతివృత్తులను ప్రోత్సహించడం, కుటుంబవిలువలను పెంపొందించడం లక్ష్యంగా ముందుకు సాగుతు న్నామని వారు అన్నారు. జైన మత స్థాపకుడు వర్తమాన మహావీరుడి వర్థంతిని ఆర్యసమాజ్ వ్యవస్థాపకులు స్వామి దయానంద సరస్వతి 200వ జయంతి వేడుకలు.. ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం చేసి 350ఏళ్లు నిండుతున్న సందర్భంగా పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారన్నారు.

## ఇంటర్ సెకండియర్ పరీక్షల్లో నాలుగు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

### 96 శాతం మంది విద్యార్థులు హాజరు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురువారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో 4 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. గురువారం జరిగిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షకు 96.63 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం మొదటి సంవత్సరం వారికి ప్రారంభం కాగా.. గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదలయ్యాయి. సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్ష జరిగింది. రాష్ట్రంలో 4,34,862 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా వారిలో 4,20,195 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.63 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గురువారం జరిగిన పరీక్షకు ఇంటర్ బోర్డు నుంచి వికారాబాద్, యాదాద్రి భువనగిరి, మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు పరిశీలకులను పంపించినట్టు బోర్డు అధికారులు తెలిపారు. కరీంనగర్‌లో 3, వరంగల్‌లో ఒకటి మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదైనట్టు అధికారులు తెలిపారు. శుక్రవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరగనుంది.

## తప్పు చేయకుంటే ఇడి విచారణకు ఎందుకు భయం?: విజయశాంతి

**మన్సూరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** లిక్కర్ స్కామ్ సంబంధించి ఎంఎల్‌సి కవిత తప్పు చేయకుంటే ఇడి విచారణకు ఎందుకు జంకుతున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మాజీ ఎంపి విజయశాంతి ప్రశ్నించారు. మన్సూరాబాద్‌లో జరిగిన మహిళా దినోత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి మహిళ తిరగబడాలి, పోరాడాలి, తెగించి కొట్లాడి అనుకున్నది సాధించాలన్నారు. రాష్ట్రంలో ఆడ పిల్లలకు రక్షణ కరువైందని, తప్పు చేసిన వాళ్లు బయట తిరుగుతున్నారని, కేసిఆర్ పాలన దుర్మార్గంగా తయారయిందన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో వృద్ధి చెందుతుంటే కల్వకుంట్ల కవిత మాత్రం లిక్కర్ స్కాంలో ఇరుక్కపోయారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబానికి ప్రజలు, కోర్టులు, ఇడిలు, సిబిఐలు అంటే గౌరవం లేకుండా పోయిందన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రముఖ మహిళలను శాలువతో సత్కరించారు.

బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయంలోకి రావడం దైవ నిర్ణయమని, మహిళలకు సాధికారత సాధించడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, నవజీవన్‌రెడ్డి, ప్రేమ్ ఈశ్వర్‌రెడ్డి, రాధ ధీరజ్‌రెడ్డి, చింతల అరుణ, కృష్ణవేణి, గీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వాటర్ బోర్డు ఎండి దానకిషోర్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ తెంగాణ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్

## వాటర్‌బోర్డు ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియాకు చర్యలు

### వాటర్ బోర్డు ఎండి దానకిషోర్ హామీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 16, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తూ సెట్లింగ్ ట్యాంక్‌లో పడి పోయిన వాటర్‌బోర్డు ఉద్యోగి ఎ.బాబురావు కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించేలా చర్యలు తీసుకుంటానని హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్ హామీ ఇచ్చారు. గురువారం వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ నేతృత్వంలో సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.రాజరెడ్డి, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సయ్యద్ అక్తర్ ఆలీ, లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బి.జైరాజ్ తదితరులతో కూడిన ప్రతినిధి బృం దం వాటర్‌బోర్డు ఎండిని కలిసి సమస్యలతో కూడినవినతిపత్రాన్ని సమర్పించింది. మృ తుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బాబురావుకు ఇవ్వాల్సిన బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని, రిజర్వాయర్లు, సరస్సులు, ఫిల్టర్‌బెడ్‌లు, మురుగునీటిపారుదల ఎలక్ట్రికల్ పంప్ గదులకు సంబంధించిన పనులలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికి తక్షణమే సరైన భద్రతా పరికరాలను అందించాలని, రిజర్వాయర్ల చుట్టూ ఉన్న సీసీటీవీ కెమెరాలకు మరమ్మతులు చేయించాలని కోరారు. ఫలితంగా ఏ ఉద్యోగికి ఎటువంటి ప్రాణాంతక సంఘటనలు జరగవన్నారు. ఉద్యోగి మృతి సంఘటనపై డైరెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో కమిటీ ఏర్పా టుచేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. గతంలో 2022 అక్టోబరు 28న ఇ అండ్ ఎం సెక్షన్ ఉద్యోగి ఎస్.నవీన్‌కుమార్ విధులు నిర్వహిస్తుండగా ఎన్‌టిఆర్ నగర్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మరణించిన విషయాన్ని ఎండికి వివరించారు. ఇకముందు ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రంజాన్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### ● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మార్చి 16, ప్రభాతవార్త:** ముస్లింలు ఎంతో పవిత్రంగా జరపుకునే రంజాన్ పండుగకు ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడి పరిశ్రల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని పశుసంవర్థక శాఖ కార్యాలయంలో హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి రంజాన్ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం రంజాన్ పండుగకు ముస్లింలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. రంజాన్ పండుగలను పురస్కరించుకొని ముస్లింలు నెల రోజులపాటు ఉపవాసదీక్షలు చేపడతారని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్లు కొలన్ లక్ష్మి, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు అత్తిలీ అరుణగౌడ్, జోనల్ కమిషనర్ రవికిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, వాటర్ వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, జీఎంలు రమణారెడ్డి, హరిశంకర్, ఇఇలు సుదర్శన్, ఇందిరా, ఎలక్ట్రికల్ డిఈ శ్రీధర్, సుధీర్, హార్టికల్చర్ డిడి శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపి జ్ఞానేందర్‌రెడ్డి, వక్స్‌బోర్డు చైర్మన్ ఉల్లాఖాన్ హాజ్ కమిటీ చైర్మన్ సలీం, వక్స్ బోర్డు సీఈఓ ఖాజా మైనోద్దున్, జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శానిటేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్.

## ప్రేమించానన్నాడు.. వేరొకరితో పెళ్లికి సిద్ధమయ్యాడు

### మోసపోయిన యువతి ఆత్మహత్యాయత్నం

**రామచంద్రాపురం, మార్చి 16, ప్రభాతవార్త:** ఆరేళ్లుగా ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుందామని నమ్మించిన యువకుడు వేరే అమ్మాయితో వివాహానికి నిశ్చితార్థం చేసుకోవడంతో ప్రేమించిన అమ్మాయి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన రాచంద్రాపురంలో గురువారం జరిగింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రాపురానికి చెందిన వినూత్నేశ్వరీ అమీన్‌పూర్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు (ఎంపిపి) ఈర్ల దేవానంద్ రెండో కుమారుడు ఈర్ల ప్రశాం త్ గత ఆరేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పటేల్‌గూడలోని ఎల్లంకి కళాశాలలో బిటెక్ చదువుతుండగా వీరిద్దరి మధ్య ప్రేమ వికసించింది. ఇంతకాలం పెళ్లి చేసుకుంటానని హామి ఇచ్చిన ప్రశాంత్ ఇప్పుడు వేరే అమ్మాయితో శుక్రవారం ఎంగేజ్ మెంట్ చేసుకునేందుకు సిద్ధమయ్యాడన్నారు. విషయం తెలుసుకున్న వినూతేశ్వరి జీవితంపై విరక్తిచెంది ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబసభ్యులు బాధితురాలిని పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించగా విషయం తెలుసుకున్న ప్రశాంత్ కుటుంబసభ్యులు ఆస్పత్రికి చేరుకుని బాధితురాలిని పరామర్శించారు. తాను ప్రశాంత్‌నే పెళ్లి చేసుకుంటానని ప్రశాంత్ కుటుంబ సభ్యులకు తేల్చిచెప్పేసింది. ప్రశాంత్ కుటుంబసభ్యులు తనకు అన్యాయం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని వినూతేశ్వరి మీడియాకు తెలిపింది.

**బాధితురాలికి అండగా ఉంటాం..**

వినూతేశ్వరి అధైర్యపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటూ న్యాయం చేస్తామని సంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ బాధితురాలికి భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు.

## రూ.4,071 కోట్ల పెట్టుబడులకు పవర్ గ్రిడ్ ఆమోదం

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ బోర్డు దేశంలోని రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల నిమిత్తం దాదాపు 4,071 కోట్ల రూపాయల మేర పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇటీవల జరిగిన పవర్ గ్రిడ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో వీటికి సంబంధించి ఆమోదం తెలిపినట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికవర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు విండ్ ఎనర్జీ జోన్, సోలార్ ఎనర్జీ జోన్‌లో పార్ట్ ఎ, పార్ట్ బి కింద 3,546.94 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది. నవంబరు 2024 సంవత్సరం నాటికి కమిషన్ చేయబడే ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌ను బోర్డు అంగీకారం తెలిపింది. అలాగే 524.04 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈస్టర్న్ రీజియన్ ఎక్స్‌పాన్షన్ స్కీమ్‌ని కూడా ఆమోదించింది. ఇది నవంబరు 2025 సంవత్సరం నాటికి ప్రారంభించబడుతుందని తెలియచేశారు.

## పెరిగిన పశు సంవర్థక స్థూల విలువ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణలో పశు సంవర్థక రంగానికి చెంది స్థూల విలువలో పెరుగుదల చోటు చేసుకుంది. తొమ్మిదేళ్ల కాలంలో పశువుల ద్వారా జోడించిన స్థూల విలువ (జివిఎ) రెండు రెట్లు పెరిగింది. సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం 2014-15 సంవత్సరంలో స్థూల విలువ 29,282 కోట్ల రూపాయలు ఉండగా, 2022-23 నాటికి అది 1,03,895 కోట్లకు పెరిగింది. వాస్తవానికి 2012 నుండి 2019 మధ్య రాష్ట్రంలో పశువుల జనాభా 22 శాతం వృద్ధితో 26.7 మిలియన్ల నుండి 32.6 మిలియనట్లకు పెరిగింది. దేశంలోని ప్రధాన రాష్ట్రాల్లో పశు సంపద పెరుగుదలలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండగా, తదుపరి స్థానంలో పశ్చిమబెంగాల్ ఉంది.

## దేశ సమైక్యతకు విఘాతం కలిగిస్తున్న బిజెపి

### మీడియా సమావేశంలో ఆ పార్టీ తీరును ఎండగట్టిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

### వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌తో కలిసే పోటీ చేస్తాం

**షాద్‌నగర్, మార్చి 16, ప్రభాతవార్త :** ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుతో దేశ సమైక్యతకు విఘాతం కలిగేలా ఉందని, రాజ్యాంగాన్ని పక్కన బెట్టి మనువాదాన్ని తెరపైకి తీసుకువస్తుందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో పార్టీ జిల్లా స్థాయి సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఉస్మానియా ప్రొఫెసర్ ఖాసింలు హాజరయ్యారు. అంతకుముందు సాంబశివరావు స్థానిక మీడియాతో మాట్లాడుతూ... దేశ సమగ్రతను, ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న బీజేపీ దేశంలో మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తే తీవ్రప్రమాదం ఏర్పాడుతుందన్నారు. ఆ పార్టీని గద్దె దించాలంటే బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపామని, రాబోయే ఎన్నికల్లో సహితం ఆ పార్టీకీ మద్దతు తెలుపుతూ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని విచ్చలవిడిగా అధికార దుర్వినియోగం చేస్తుందని ఆయన మండి పడ్డారు. ఎమ్మెల్సీ కవిత, సిసోడియా లాంటి వారిపై చట్టం తన పని తాను చేయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డు పడి రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. బెదిరింపులతో రాష్ట్ర ప్రభుత్వాలను లొంగదీసుకోవాలను కోవడం బీజేపీ మూర్ఖత్వం అని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ ఎంపీలు 58 మంది, ఎమ్మెల్యేలు 170 మంది అవినీతి అక్రమాల్లో కూరుకు పోయారని ఇవి కేంద్ర ప్రభుత్వా నికి కనిపించడం లేదని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికే 9 రాష్ట్రాల్లో బీజేపీ పార్టీ అక్రమంగా, అన్యాయంగా ప్రభుత్వాలను కూలగొట్టించి దొడ్డి దారి పాల నకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. భవిష్యత్తులో కేంద్రం పెద్దలు, మోడీ కూడా జైలు ఊచలు లెక్క పెట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. 9 సంవత్స రాల్లో గాలి జనార్దన్‌రెడ్డి, యెడ్యూరప్ప వంటి వారు ఎందరో ఆర్థిక సంపదలు కొల్లగొట్టారని, వారిపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

# ఎపి నవరత్నాల సంక్షేమ పద్దు

## మహిళా సాధికారత, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత

### చేనేత, సాగునీటి ప్రాజెక్టులకు అధిక కేటాయింపులు

### 23-24 వార్షిక బడ్జెట్ సమర్పించిన ఎపి ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి ,సుపరిపాలనపై దృష్టి సారించి, పేదల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పేదరిక నిర్మూలన కీలక లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలు,ఆలోచనలు,అభ్యున్నతి తపనలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను రూపొందించామన్నారు. బడ్జెట్ రూపకల్పన దేశాన్ని విద్యా,వైద్యం,పారిశ్రామికం,వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పటిష్ట పరిచే దిశలో తీర్చిదిద్దా మన్నారు. అన్ని వర్గాలు సంతృప్త లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సిఎం జగన్ ఆశయాలు,ఆదేశాలకు అనుగుణంగా అన్ని రంగాల అభివృద్ధికి నిధులను కేటాయించా మన్నారు. చేనేత,సాగునీటి ప్రాజెక్టులు,కీలకంగా ఉత్తరాంధ్ర ప్రయోజనాలను కీలకంగా తీసుకుని బడ్జెట్ కేటాయింపులు జరిపామన్నారు,బడ్జెట్ కేటాయింపు వివరాలు తెలిపే సందర్భాల్లో ఆయా రంగాల ప్రాధాన్యతను వివరించారు. ఆయా రంగాలను టిడిపి నిర్వీర్యం చేసిన సందర్భం నుంచి తమ ప్రభుత్వం ఆ రంగాల్లో అభ్యున్నతిని సాధించిన విషయాన్ని వెల్లడించారు. తమ బడ్జెట్‌లో జెండర్ బెస్ట్ కేటాయింపులు జరిగాయన్నారు. మహిళా సాధికారతకు,పిల్లల సంక్షేమానికి ప్రాధాన్య తను ఇచ్చామన్నారు. శాసనసభలో గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టారు,"నిరంతర కార్యదీక్షత,విశాల దృక్పథంతో మదిని మార్గదర్శనం చేసేలా,ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి చేరేలా, నా దేశాన్ని జాగృతం చేయండి తండ్రి" విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ విరచిత వచనాలను చదివిన అనంతరం మొత్తం సమాజం జాగృతం కావాలని,అందరికి మంచి జరగాలనే తమ నేత వైఎస్ జగన్మోహనరెడ్డి స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమంతో పాటు సమగ్రాభివృద్దే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం జనరంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ2లక్షల 79వేల 279 కోట్లతో వార్షిక బడ్జెటను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో ప్రవేశపెట్టారు, రెవెన్యూ వ్యయం రూ.2,28,540 కోట్లుగా చూపించారు. మూలధన వ్యయం రూ.31,061 కోట్లు, రెవెన్యూలోటు రూ.22,316 కోట్లు,జీఎస్డీపీలో రెవెన్యూలోటు 3.77శాతం, ద్రవ్యలోటు కింద 1,5శాతం చూపించారు. 2023 బడ్జెట్ కేటాయింపుల్లో ఆర్థికశాఖకు రూ.72,424 కోట్లు కేటాయించింది. వైద్యఆరోగ్యశాఖకు రూ.15,882 కోట్లు, వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు, పశు సంవర్ధకశాఖకు రూ.1787 కోట్లు కేటాయించారు. సెకండరీ విద్యకు రూ.29,690 కోట్లు కేటాయించారు. బీసీ సంక్షేమశాఖకు రూ.23,509 కోట్లు, పర్యావరణానికి రూ.685 కోట్లు,జీఏడీకి రూ.1418కోట్లు, హోంశాఖకు రూ.8206 కోట్లు కేటాయింపు, గృహనిర్మాణ శాఖకు రూ.6292 కోట్లు, గ్రామ,వార్డు సచివాలయాలకు రూ.3858కోట్లు, నీటి పారుదల రంగానికి రూ.11,908 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యం రూ.2602 కోట్లు, మౌలిక వసతులు,పెట్టుబడులు రూ.1295 కోట్లు,కార్మిక శాఖకు రూ.796 కోట్లు,ఐటి శాఖకు రూ.215 కోట్లు,న్యాయశాఖకు రూ.1058 కోట్లు కేటాయింపు చేసారు. పట్టణాభివృద్ధికి రూ.9381 కోట్లు కేటాయించారు. నగదు బదిలీ పథకాలకు రూ.54వేల కోట్లు,ఇంధనశాఖకు రూ.6546 కోట్లు కేటాయింపు చేసారు. అగ్రవర్ణ పేదల సంక్షేమానికి రూ.11,085 కోట్లు,సివిల్ సప్లై రూ.3725 కోట్లు,పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ రూ.1.6 కోట్లు, ప్రణాళిక రూ.809 కోట్లు, రెవెన్యూకూ రూ.5380కోట్లు, రియల్‌టైం గవర్నన్స్ రూ.73కోట్లు, స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.1167 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంలో మంత్రి బుగ్గన వివరణను ఇస్తూ ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ శాఖకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

రాష్ట్ర స్థాయిలో నైపుణ్య విశ్వవిద్యాలయం,జిల్లా స్థాయిలో నైపుణ్యాభివృద్ధి సంస్థలు,175 నియోజకవర్గాల్లో 192 నైపుణ్య కళాశాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మైనార్టీ సంక్షేమానికి రూ.2240కోట్లు కేటాయింపు చేసారు. అగ్రవర్ణపేదల సంక్షే మానికి రూ.11,085 కోట్లు, అమ్మఒడికి రూ.6,500కోట్లు, వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ.21,434.72 కోట్లు, వైఎస్సార్ రైతు భరోసా రూ.4,020 కోట్లు ,మొత్తంగా డీబీటీ స్కీంలకు రూ.54,228.36కోట్లు,ధర స్థిరీకరణ నిధి కింద రూ.3000కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణ రూ.1,212కోట్లు. జగనన్న వసతికు రూ.2,200 కోట్లు,వైఎస్సార్ పీఎం బీమా యోజన రూ.1600 కోట్లు, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాల కోసం రూ.1000కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాలు రూ.500కోట్లు, వైఎస్సార్ కాపు నేస్తం రూ.550కోట్లు, జగనన్న చేదోడు రూ.350 కోట్లు.వైఎస్సార్ వాహన మిత్ర రూ.275 కోట్లు, వైఎస్సాఆర్ నేతన్న నేస్తం రూ.200కోట్లు, వైఎస్సార్ మత్సకార భరోసాకు రూ.125 కోట్లు కేటాయించారు. సాంఘిక సంక్షేమం కోసం రూ.3851 కోట్లు యూత్ టూరిజం రూ.291 కోట్లు,డీబీటీ స్కీమ్‌లకు రూ.54,228.36 కోట్లు కేటాయించామన్నారు.

పెన్షన్లు రూ.21,434 కోట్లు,రైతు భరోసాకు రూ.4020 కోట్లు, వైఎస్సార్ పీఎమ్ బీమా యోజనకు రూ.700కోట్లు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.300 కోట్లు ,వడ్డీలేని రుణాలకు రూ.500కోట్లు కేటాయించారు. వాహనమిత్రకు రూ.275 కోట్లు కేటాయించారు.

మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ రూ.50కోట్లు కేటాయించారు. ఈబీసీ నేస్తం కింద రూ.610కోట్లు, వైఎస్సార్ కల్యాణమస్తు రూ.200కోట్లు, వైఎస్సార్ కల్యాణమస్తుకు రూ.200కోట్లు,వైఎస్సార్ ఆసరా కింద రూ.6700 కోట్లు, వైఎస్సార్ చేయూతకు రూ.5000 కోట్లు, అమ్మఒడికి రూ.6500 కోట్లు,ఎస్సీ కార్పోరేషన్ రూ.8384.93కోట్లు,ఎస్టీ కార్పోరేషన్ రూ.2428 కోట్లు,ఈబీసీ కార్పోరేషన్ రూ.6165 కోట్లు,కాపు కార్పోరేషన్ రూ.4887 కోట్లు, క్రిస్టియన్ కార్పోరేషన్ రూ.115.03 కోట్లు, బ్రాహ్మణ కార్పోరేషన్ రూ.346,78 కోట్లు కేటాయింపు చేసారు. ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3000 కోట్లుకు స్థిరంగా ఉండే విధంగా నిధుల కేటాయింపు, వ్యవసాయం యాంత్రీకరణకు రూ.1,212 కోట్లు విద్యా,ఆరోగ్యం కుటుంబ సంక్షేమం కోసం రూ.15,882 కోట్లు, మనబడినాడు,నేడు కింద రూ.3500 కోట్లు కేటాయించారు.

జగనన్న పాఠశాల కానుక కింద రూ.560కోట్లు కేటాయిం చారు. పంచాయతీ గ్రామీణాభివృద్ధికి రూ.15,873 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధికి రూ.9,381 కోట్లు కేటాయించారు. యువజన అభివృద్ధి, పర్యాటకం,సాంస్కృతిక శాఖ రూ.1,291 కోట్లు,షెడ్యూల్ కులాల కాంపొనెంట్ కోసం రూ.20,005కోట్లు, షెడ్యూల్ తెగల కంపోనెంట కోసం రూ.6,929 కోట్లు, వెనుబడిన తరగతుల కాంపొనెంట్ కోసం రూ.38,605 కోట్లు కేటాయించారు. మైనార్టీల సంక్షేమం కోసం రూ.4,202 కోట్లు, పేదలందరికి ఇళ్ళ కోసం 5,600 కోట్లు, పరిశ్రమలు,వాణిజ్యం రూ.2,602 కోట్లు, రోడ్లు,భవనాల శాఖకు రూ.9,118 కోట్లు, నీటివనరుల అభివృద్ధికి(ఇరిగేషన్) రూ.11,908 కోట్లు, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ రూ.685 కోట్లు, ఎనర్జీకి రూ.6456 కోట్లు, గ్రామ,వార్డు సచివాలయ శాఖకి 3,858 కోట్లు, గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రూ.532కోట్ల, కేటాయించారు.

"మీరు విజయం,విపత్తులు కలిగిన సందర్భాలను ఒకేలా చూడగలిగితే, జనసముహం మధ మాట్లాడుతున్నప్పుడు కుడా మీ ఔన్యత్యం చెక్కు చెదరదు,మీరు రాజుల మధ్య నడిచేటప్పుడు కుడా సామాన్యుడి చేతిని విడువరు,మీరు ప్రతి ఒక్కరి హృదయాలలో ఎప్పటికి నిలిచి ఉంటారు" రుడ్యార్డ్ కిప్లింగ్ అన్న వాక్యాలు సీఎం జగన్ నిజమైన వ్యక్తిత్వాన్ని చూసిస్తున్నాయన్నారు. సీఎం జగన్ మార్గ దర్శనంలో రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. 'ఒక దీపం ఉంటే వందల దీపాలను వెలిగిస్తుందన్నారు. జగన్ అందరి ప్రయోజనాన్ని ఆశిస్తారన్నారు.



గురువారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగం చేస్తున్న ఎపి ఆర్థిక మంత్రి బుగ్గన

### ఏశాఖకు ఎంతెంత!

(రూ. కోట్లలో)

| | |
|---|---|
| వైద్యం, ఆరోగ్యం | 15,882 |
| వ్యవసాయం | 11,589 |
| పశుసంవర్ధకశాఖ | 1,787 |
| సెకండరీ విద్య | 29,690 |
| బిసి సంక్షేమ శాఖ | 23,509 |
| హోం శాఖ | 8,206 |
| గృహ నిర్మాణశాఖ | 6,292 |
| నీటిపారుదల శాఖ | 11,908 |
| పట్టణాభివృద్ధి | 9,381 |
| న్యాయశాఖ | 1,058 |
| పౌర సరఫరాలు | 3,725 |
| శాసనసభ, సెక్రటేరియట్ | 111 |
| గ్రామ, వార్డు సచివాలయాలు | 3,858 |
| మైనార్టీ సంక్షేమం | 2,240 |
| అగ్రవర్ణ పేదల సంక్షేమం | 11,085 |
| అమ్మఒడి | 6,500 |
| డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు | 1,000 |
| రైతులకు వడ్డీలేని రుణాలు | 500 |
| సాంఘిక సంక్షేమం | 3,851 |

### వివిధ పథకాలు

(రూ. కోట్లలో)

| | |
|---|---|
| అమ్మ ఒడి | 6,500 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 21,434.72 |
| వైఎస్సార్ రైతు భరోసా | 4,020 |
| జగనన్న వసతి | 2,200 |
| వైఎస్సార్ పిఎం బీమా యోజన | 1600 |

### మొత్తం బడ్జెట్ రూ. 2,79,279 కోట్లు

| | |
|---|---|
| రెవెన్యూ వ్యయం | రూ. 2,28,540 కోట్లు |
| మూలధన వ్యయం | రూ. 31,061 కోట్లు |
| రెవెన్యూ లోటు | రూ. 22,316 కోట్లు |

జిఎస్డీపీలో రెవెన్యూ లోటు 3.77 శాతం



గురువారం అసెంబ్లీలో బడ్జెట్ పత్రాలు పరిశీలిస్తున్న ఎపి సిఎం జగన్

# ఢిల్లీ కేపిటల్స్‌పై గుజరాత్ జట్టు గెలుపు

### 11పరుగుల తేడాతో డిసి ఓటమి

### ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఆష్లే గార్టనర్

**ముంబయి, మార్చి 16 :** మహిళాప్రీమియర్‌లీగ్‌లో గుజరాత్‌జెయింట్స్ జట్టు రెండో విజయం సాధించింది. ఢిల్లీ కేపిటల్స్‌తో జరిగిన ఉత్కంఠపోరులో ఆజట్టు 11 పరుగుల తేడాతో గెలిచింది. గుజరాత్‌జట్టు నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ జట్టు ఛేదించలేకపోయింది. 18.4 ఓవర్లలో 136 పరుగులకే ఆలౌట్ అయింది. గుజరాత్ బైలర్లలో కిమ్‌గర్త్, తనూజ కన్వర్, గార్టనర్ తలో రెండు వికెట్లు తీసారు. తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్‌నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 147 పరుగులుచేసింది. లూరా వోల్వార్డ్ 57 పరుగులుచేసింది. 45 బంతుల్లో ఆరుఫోర్లు, ఒక సిక్స్‌తో మొత్తం 57 పరుగులు రాబట్టింది. గార్టనర్ 51 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. 33 బంతుల్లో తొమ్మిది ఫోర్లు అర్ధశతకాలతో చెలరేగగా డియోల్ 31తో రాణించింది. ఈ విజయంతో గుజరాత్‌జట్టు ఆరుమ్యాచ్‌ల్లో మూడు విక్టరీలతో ప్లే ఆఫ్ అవకాశాలు నిలుపుకుంది. 148 పరుగు లక్ష్యంతోబరిలోకి దిగిన ఢిల్లీ కేపిటల్స్ మరింతగా నిలదొక్కుకోవాల్సి ఉంది. మారిజన్నే క్యాప్ 36 పరుగులతో టాప్ స్కోరర్ కాగా అరుంధతీరెడ్డి 25 పరుగులు, ఎలిస్ క్యాప్సీ 22 పరుగులుచేసింది. ఇద్దరూ మినహా మగతా వారు పెద్దగా రాణించలేకపోయారు. యూపి వారియర్స్ బౌలింగ్‌లో తనూజా కన్వర్ రెండు వికెట్లు తీయగా అష్లే గార్టనర్ కిమ్ గార్త్ హర్లిన్ డియోల్, స్నేహ్‌రాణా తల ఒక వికెట్‌తీసారు. ఓపెనర్ లారావోల్వార్డ్ట్ 45 బంతుల్లో 57 పరుగులచేసింది. హర్లిన్‌డియోల్ 31, ఆష్లే గార్టనర్ 51పరుగులు సాధించడంతో గుజరాత్ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. లారా, గార్టనర్‌లు మోడో వికెట్‌కు 81 పరుగులు జోడించి గుజరాత్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. ఢిల్లీ కేపిటల్స్ బౌలర్లలో జెస్ జొనాసెన్ రెండు వికెట్లు తీయగా అరుంధతిరెడ్డి, మారిజన్నెకాప్ చెరొకవికెట్‌తీసారు. కాగా లీగ్‌లో గుజరాత్ జెయింట్స్‌కు రెండో విజయం కాగా ఢిల్లీకేపిటల్స్ రెండోసారి ఓటమి చవిచూసింది. కాగా ఈమ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మాచ్‌గా ఆష్లే గార్టనర్ ఎంపికయింది.





హిమాచల్‌ప్రదేశ్‌లో గురువారం కుప్పకూలిన సైనిక హెలికాప్టర్. ఇన్‌సెట్- ఈ ప్రమాదంలో మృతి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం గ్రామానికి చెందిన సైనిక పైలట్ లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పలవినయ్‌రెడ్డి (ఫైల్)

### ఎమ్మెల్సీలుగా ముగ్గురు ఏకగ్రీవం

≫ బరిలో ముగ్గురు బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రమే ఉండటంతో... ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి,అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు ప్రకటించారు. అనంతరం ముగ్గురు బిఆర్ఎస్ అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఎమ్మెల్సీ లు నవీన్‌కుమార్, దేశపతి శ్రీనివాస్,చల్లా వెంకట్రామిరెడ్డి గురువారంనాడు ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని సిఎం కెసిఆర్ ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.

### కొంపల్లే ఫార్మా కంపెనీలో భారీ అగ్నిప్రమాదం

≫ నిలువ ఉన్న డ్రమ్ములు ఒక్కొక్కటిగా పేలుతూ చుట్టు పక్కల ఉన్న జనప్రియ అపార్ట్‌మెంట్, మోడీ బిల్డర్స్ అపార్ట్‌మెంట్లలోని ప్రజలను భయాందోళనలకు గురిచేసింది. సమాచారం అందుకున్న వెంటనే జీడిమెట్ల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి, స్థానిక వాటర్ ట్యాంకర్‌లకు సమాచారం అందించారు. వెంటనే జీడిమెట్ల నుంచి రెండు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం ఎలా జరిగిందో ఇంకా తెలియరాలేదని మంటలను అదుపులోకి తెచ్చేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. కంపెనీ మూతపడి ఉండడంతో ప్రాణనష్టం జరగలేదని భావిస్తున్నామన్నారు.

# భగ్గుమన్న స్వప్నలోక్

≫ వ్యాప్తి సమయంలో భవనంలోపల పలువురు చిక్కుకున్నట్లు సమాచారం. అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఐదు ఫైరింజన్లతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మొత్తం 8 అంతస్తులు కలిగిన స్వప్నలోక్ కాంప్లెక్సులో సెల్లార్,మొదటి అంతస్తులలో ఎక్కువగా బట్టల దుకాణాలు ఉన్నాయి. మిగిలిన ఫ్లోర్లలో పలు రకాలైన కార్యాలయాలు ఉన్నాయి. మంటలు ఒక్కసారిగా ఎగసి పడుతుండటంతో ఆప్రాంతంలో దట్టమైన పొగ అలముకుంది. 5 అంతస్తులోని ఈ కామర్స్ ఆఫీసులో మొత్తం 9 మంది చిక్కుకున్నట్లు సమాచారం. వారిలో కొందరు అమ్మాయిలు,అబ్బాయిలు ఉన్నట్లు సమాచారం. వారిలో కొందరిని అగ్ని మాపక సిబ్బంది కిందికి క్షేమంగా దించారు. మరికొందరు అక్కడే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వారిని కూడా రక్షించేందుకు అగ్ని మాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. మంటల తీవ్రత పెరుగుతున్న సమయంలో 4.5అంతస్తులలో చిక్కుకున్న సుధీర్‌రెడ్డి అనే వ్యక్తి తనను కాపాడాలంటూ కింద ఉన్న వారికి తన సెల్‌ఫోన్ లైటు వేసి తనను కాపాడాలంటూ కేకలు వేసాడు. కొద్ది సేపటి తర్వాత అగ్ని మాపక సిబ్బంది ఎట్టకేలకు అతన్ని క్షేమంగా కిందికి తీసుకు వచ్చారు. తనతో పాటు అదే ఫ్లోర్‌లో మరికొందరు ఉన్నట్లు సుధీర్‌రెడ్డి తెలియజేయడంతో కొందరు వృద్దులు,మహిళలను అగ్ని మాపక సిబ్బంది క్షేమంగా కిందికి తీసుకు వచ్చారు. స్వప్నలోక్ కాంప్లెక్సు ప్రాంతం నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో మంటలు అంటుకోగానే ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. కొందరిని అగ్ని మాపక సిబ్బంది క్షేమంగా కిందికి తీసుకు రావడం,మరికొందరు చిక్కుకున్న వారిని కూడా వారు క్షేమంగా తీసుకు వస్తారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

బర్ధన్ కాంపౌండ్ నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు.

స్వప్నలోక్ కాంప్లెక్సు లో అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే కాంప్లెక్సు వెనుక వైపు ఉన్న బర్ధన్ కాంపౌండ్ బస్తీ వాసులు తీవ్ర భయాందోళణకు గురయ్యారు. భవనంలో మంటల ధాటికి భవనం పెచ్చులూడి పడుతుండటంతో పెద్ద పెద్ద శబ్దాలు వస్తుండటం,మంటల వేడి,దట్టమైన పొగ ధాటికి ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు ఇళ్లకు తాళాలు వేసుకుని బయటకు పరుగులు తీసారు.

విదు త్ నిలిపివేతతో ఇక్కట్లు....

స్వప్నలోక్ కాంపెల్క్సులో అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో సెల్‌ఫోన్ల వెలుతురులోనే సహాయక చర్యలు కొనసాగించారు. టార్చిలైట్లు వెలుతురులో భవనంలోనికి వెళ్లారు. భవనంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు క్రేన్ తెప్పించి సహాయక చర్యలు మొదలు పెట్టారు.

సహాయక చర్యల్లో అధికారులు...

అగ్నిప్రమాదం సంభవించిన ప్రాంతంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో ఆ ప్రాంతం నుంచి ట్రాఫిక్‌ను మళ్లించారు. ఈ ప్రాంతాన్ని పోలీసు ఉన్నతాధికారులు,పోలీసులు,అగ్ని మాపక శాఖ అధికారులు సంఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి తలసాని.

అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ ఇప్పటి వరకు భవనంలో ఉన్న ఏడుగురిని అగ్ని మాపక సిబ్బంది రక్షించారని,తెలిపారు. స్వప్నలోక్ కాంప్లెక్సు ఎప్పుడూ రద్దీగా ఉంటుందని,లోపల ఎంత మంది ఉన్నారనేది స్పష్టంగా తెలియడం లేదన్నారు. భవనం పై నుంచి కొందరు కాపాడాలంటూ కేకలు వేసారని,వారిని కాపాడేందుకు అగ్ని మాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారని,తెలిపారు. మంటలు అదుపులోకి వచ్చాయని,ప్రమాద తీవ్రత తగ్గిందని మంత్రి స్పష్టం చేసారు.

### ఆపరేషన్ విజయవంతం, రోగి మృతి అన్నట్లుగా బడ్జెట్: టిడిపి నేతలు



**విజయవాడ,మార్చి 16,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీలో ప్రభుత్వం రూ.2.79 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినా రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్‌లో వాస్తవాలు లేవన్నారు. ఈ విషయాన్నే అడిగితే తెలుగుదేశం సభ్యులను సస్పెండ్ చేశారని మండిపడ్డారు. ఆర్థిక ప్రణాళిక పత్రాలు చదివిన తరువాతనే మంత్రిని నిలదీసామన్నారు.

వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రవేశ పెట్టితన చిట్టచివరి బడ్జెట్ కూడ మోసపూరితమేనన్నారు. ఘనంగా కేటాయింపులు చూపుతూ ఖర్చు మాత్రం భూతద్దంలో వెతికినా కనిపించని విధంగా ఉన్న గత బడ్జెట్‌ల నుండి గుణపాఠాలు నేర్చుకోలేదన్నారు.

శస్త్ర చికిత్స విజయవంతం... రోగి మృతి అన్నట్లుగా బడ్జెట్‌ను రూపొందించారని ఆయన ఎద్దేవా చేశారు. కమీషన్ల కోసమే సాగునీటి రంగానికి రూ.22 వేల కోట్లు కేటాయింపులు చూపా రన్నారు. జగన్మోహనరెడ్డి ప్రారంభించిన రెండు ప్రాజెక్టులు టిడిపి ప్రభుత్వ హయాంలో 90 శాతం పనులు పూర్తి చేసుకున్నవేనని తెలిపారు.

6 లక్షల పైచిలుకు ఉద్యోగాలు కల్పించినట్లు సిగ్గులేకుండా అసత్యాలు చెప్పారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్‌ను మంత్రి బుగ్గన అసెంబ్లీలో ప్రవేశపెట్టాతరని టిడిపి శాసనసభ పక్ష ఉపనేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

# నాగచైతన్య 'కస్టడీ' టీజర్



అక్కినేని నాగచైతన్య , వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. వేసవిలో ప్రధాన ఆకర్షణగా విడుదలకు సిద్ధమవుతోంది.. మరోవైపు ఈచిత్రానికి సంబంధించి ప్రమోషనల్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. తాజాగా టీజర్‌తో యూనిట్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. నాగచైతన్య వాయిస్ ఓవర్ తో టీజర్ ప్రారంభమవు తుంది.. గాయపడిన ఆ మనిషిని ఎంత దూరమైనా తీసుకెళ్తుంది.. అది అపుడు నన్ను తీసుకొచ్చింది ఓ యుద్ధానికి ఇక్కడ నన్ను చావుదాకా వెంటాడు తుంది.. అది ఎటువైపు వస్తుందో ఎపుడు, ఎలా వస్తుందో నాకు తెలీదు. తెలుసుకోవాలని కూడ నాకు లేదు. ఎందుకంటే నా చేతిలో ఉన్న ఆయుధం ఒకే నిజం. నిజం ఒక ధైర్యం నిజం ఒక సైన్యం యస్.. దట్ ట్రూత్ ఈజ్ ఇన్‌మై కస్టడీ... అనే వాయిస్ ఓవర్ చాలా ఆసక్తికరంగా సాగింది. నాగ చైతన్య అద్భుతమైన పెర్ఫామెన్స్‌తో అదరగొట్టారు. కృతిశెట్టి అతని గర్ల్‌ఫ్రెండ్‌గా కన్పించింది.. అరవింద్ స్వామి తన విలనీ యాక్టింగ్‌తో క్యారెక్టర్‌కి మంచి ఇంటెన్సిటీ తీసుకొచ్చారు. నాగచైతన్య తన అద్భుతమైన పెర్ఫామెన్స్‌తో అదరగొట్టారు.. కృతిశెట్టి అతని గర్ల్‌ఫ్రెండ్‌గా కూల్‌గా కన్పించింది.. అరవింద్ స్వామి తన విలనీ యాక్టింగ్‌తో క్యారెక్టర్‌కి మంచి ఇంటెన్సిటీని తీసుకొచ్చారు.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు..

# ఆది పినిశెట్టి 'శబ్దం'లో సిమ్రాన్



డాషింగ్ హీరో ఆది పినిశెట్టి మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతు న్నారు.. వైశాలి సూపర్‌హిట్ తర్వాత దర్శకుడు అరి వళగన్‌తో కలిసి ఆది పినిశెట్టి చేస్తున్న చిత్రం శబ్దం... 7జి ఫిల్మ్స్ శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్.భానుప్రియ శివ సహనిర్మాతగా వ్యహరిస్తున్నారు. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషలోలన ఏకకాలంలో రూపొందిస్తున్నారు. ఈచిత్రంలో కథానాయికగా లక్ష్మీ మీనన్ నటిస్తోంది. తాజాగా ఈచిత్రంలో ప్రముఖ సీనియర్ హీరోయిన్ సిమ్రాన్ కీలకపాత్రను పోషిస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం కోసం ప్రముఖ నటీనటులు, ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# ఓటిటి స్ట్రీమింగ్



యువ నటుడు కిరణ్ అబ్బవరం హీరోగా కాశ్మీరా పర్దేశీ హీరోయిన్‌గా యువ దర్శకుడు మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. యాక్షన్ థ్రిల్లింగ్ మూవీగా రూపొందింది.. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీవాసు ఎంతో గ్రాండ్‌గా నిర్మించారు. ఈమూవీ ఇటీవల విడుదలైన ప్రేక్షకులను అలరించటంతోపాటు బాక్సాఫీసు వద్ద మంచి విజయం అందుకుంది.. మురళీశర్మ, శుభలేఖ సుధాకర్,ఎల్బీ శ్రీరామ్, ఆమని తదితరులు నటించారు. ఈమూవీకి చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు. ఈ మూవీ ఈనెల 22న ప్రముఖ ఓటిటి 'ఆహా' ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు చేరువ కానుంది..






# ఇన్‌స్టాలో హాట్ ఫొటోలు

కన్నడ ముద్దుగుమ్మ నభానటేష్.. తన మాతృభాషలో శివరాజ్‌కుమార్ మూవీ 'వజ్రకాయ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రమే పెద్ద సక్సెస్ అందుకుంది..ఆ తర్వాత రెండేళ్లకు టాలీవుడ్‌లో 'నన్ను దోచుకుందువటే' మూవీతో తెరంగేట్రం చేసింది. ఈచిత్రానికి సుధీర్‌బాబు హీరోగా నటించారు.. ఇదికూడ సూపర్‌సక్సెస్‌కావటంతో ఈ బ్యూటీకి వెంటవెంటనే అవకాశాలు వచ్చిపడ్డాయి.. ప్రముఖ దర్శకుడు పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్‌శంకర్ సినిమా ఆమెకు అంతులేని విజయాన్ని చేకూర్చిపెట్టాంది.. ఈ సినిమాలో ఆమె తెలంగాణ యాసలో చేసిన చాందిని పాత్ర ప్రేక్షకులను అలరించింది.. అతర్వాత డిస్కోరాజా, సోలోబ్రతుకే సో బెటరు.. అల్లుడు అదుర్స్, మాస్ట్రో వంటి చిత్రాలు చేసింది. కాగా ఇటీవల రోడ్డుప్రమాదం నుంచి కోలుకున్న ఈ భామ ఇపుడు తనను తాను ప్రమోట్ చేసుకునే ప్రయత్న ంచేసింది.. అందులో భాగంగా గ్లామర్ షోకు 'తెర' తీస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ ఫొటోలను పోస్ట్‌చేసింది.. తాజా ఫొటోలో ఆమె మునుపెన్నడూ లేనంత గ్లామర్‌షోతో ఓ కన్పించింది.. బ్లాక్‌డ్రెస్ ధరించి కుర్రకారుకు అందాల విందు వడ్డించేలా ఉందని కామెంట్లు వచ్చిపడుతున్నాయి..పైగా స్విమ్మింగ్ పూల్‌లో ఉండి మరీ ఫోజులిచ్చిన ఈ ఫొటోలతో ఈ భామ మళ్లీ బాలీవుడ్‌లో బిజీ కావటం ఖాయం అంటున్నారు.

# డిస్నీ ప్లస్‌స్టార్‌లో 'శ్రీదేవి శోభన్‌బాబు'

మోస్ట్ వాంటెడ్ యాక్టర్‌గా పేరు తెచ్చుకున్న సంతోష్ శోభన్ హీరోగా నటించిన చిత్రం శ్రీదేవి శోభన్‌బాబు.. తమిళంలో 96, తెలుగులో జానుచిత్రాల్లో చిన్నప్పటి జాను పాత్ర పోషించిన గౌరి కిషన్ హీరోయిన్‌గా నటించింది.. రోహిణి, నాగబాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ప్రశాంత్‌కుమార్ దిమ్మల డైరెక్టు చేసిన ఈచిత్రాన్ని మెగాస్టార్ చిరంజీవి కూతురు సుస్మిత నిర్మించారు.. రీసెంట్‌గా థియేటర్లలో విడుదలైన ఈచిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. ఫ్యామిలీతో కలిసి చూదదగ్గ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. చిత్రం ఈనెల 30 నుంచి ఓటిటిలో స్ట్రీమ్ కానుంది.. ప్రముఖ ఓటిటి సంస్థ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈచిత్రం స్ట్రీమింగ్ కానుంది.. ఓటిటిలో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఈచిత్రం మరింత బాగా ఆకట్టుకుంటుంది.. ఇలాంటి సినిమాలను థియేటర్స్‌లో కంటే ఓటిటిలోనే మంచి స్పందన ఉంటుందని ఇప్పటికే విడుదలైన చాలా సినిమాలు నిరూపించాయి.. ఆ కోవలోనే ఈ శ్రీదేవి శోభన్‌బాబు కూడ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈనెల 30 నుంచి ప్రేక్షకులను మరోసారి అలరించబోతోంది.



# సమ్మర్‌లో అసలుసిసలైన ఎంటర్‌టైనర్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకు మీటర్ చాలా ప్రత్యేకమైన చిత్రం.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహించారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇందులో కిరణ్ అబ్బవరం పోలీసు పాత్రలో కన్పించనున్నారు.




ఈసినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇపుడు మేకర్ సింగిల్ చమ్మక్ చమ్మక్ పోరీ పాటను విడుదల చేశారు. హైదరాబాద్ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య 70 ఎంఎం థియేటర్‌లో భారీ ప్రేక్షకల సందోహం మధ్య ఈ పాటను విడుదల చేశారు. విలన్, ఆయన అసిస్టెంట్ కిరణ్ అబ్బవరం డిఫరెంట్ మీటర్ గురంచి మాట్లాడారు . సన్నీ నోట్‌లో ఈపాట ప్రారంభమవుతుందన్నారు. మాస్, ఫుల్ ట్యాపింగ్ నంబర్‌ను సాయి కార్తీక్ స్కోర్ చేశారన్నారని అన్నారు. భారీ సెట్‌లో లావిష్‌గా చిత్రీకరించారు. ఇందులో హీరో సరసన అతుల్య చక్కగా కన్పించింది.. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, పాటలన్నీ బాగుంటాయన్నారు.. మంచి మాస్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. పరీక్షలన్నీ చక్కగా రాయండి.. ఏప్రిల్ 7న మీకోసం మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ప్లాన్ చేశామన్నారు. సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ మీటర్ ఎక్కడా తగ్గదన్నారు. కారక్రమంలో నిర్మాత చక్రి, దర్శకుడు రమేష్, సాయికార్తీక్ తదితరులు మాట్లాడారు. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

తెలుగు ప్రేక్షకుల హృదయాను గెల్చుకున్న హిట్ కాబినేషన్లలో హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కాబో ఒకటి.. వీరి కలయికలలో వచ్చిన చిత్రాలు హిట్ అందుకున్నాయి..



చిత్ర సహనిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడారు.. నాగశౌర్య, మాళవికల సహ జమైన నటన కోసం ఈసినిమాచూడొచ్చని అన్నారు. ఈసినిమాలో వాళ్లు కన్పించరని, పాత్రలు మాత్రమే కన్పిస్తాయన్నారు. కార్యక్రమంలో చిత్ర సహనిర్మాత వివేక్ కూచిభొట్ల, నిర్మాత దాసరి ప్రసాద్, చిత్ర దర్శకుడు శ్రీనివాస్ అవసరాలు, హీరోయిన్ మాళవిక నాయర్ నటిస్తున్నారు.

# 'సుస్వరాల గని కెవి మహదేవన్'

స్వరాల కంటే సాహిత్యానికి పెద్దపీట వేసి గొప్ప సంగీత దర్శకుడు కెవి మహదేవన్ అని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. గురువారం హస్తినాపురం , శ్రీనివాస పురంలో స్వరబ్రహ్మ కెవి మహదేవన్105వ జయంతి ఉత్సవం జరిగింది..ముఖ్యఅతిథిగా



చంద్రకుమార్ మాట్లాడారు.. కవి పాట రాసిన తర్వాతే మహదేవన్ స్వరాలను కూర్చేవారన్నారు.. ఆయన సంగీతం అందింఇచన మంచి మనసులు చిత్రంలో మామ మామా పాట అప్పటికీ, ఇప్పటికీ అత్యంత ప్రజాదరణ పాటగా నిలిచిందన్నారు. ఆ పాటతోనే ఆయనను అందరూ మామా అని పిలిచేవారని అన్నారు..విశిష్ట అతిథిగా విచ్చేసిన మాజీ ఐసిఎస్ అధికారి టి.సత్యనారాయణరావు మాట్లాడుతూ, సంగీతం విశ్వజనీనమైందన్నారు. ముఖ్యంగా కెవి మహదేవన్ సంగీతం అందించిన శంకరాభరణం సంగీత ప్రపంచంలో గొప్ప మైలురాయి. అంటూ ప్రశంసించారు.. కార్యక్రమంలో గౌరవ అతిథి మాజీ సైనికాధికారి మేజర్ జనలర్ శ్రీనివాసరావు, ఆకృతి సుధాకర్ తదితరులు ప్రసంగించారు.

# మహేశ్వరి మూవీస్ తొలి చిత్రం




క్షణం, కృష్ణ అండ్ హిస్ లీల లాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు రవికాంత్ పేరపు, మహేశ్వరి మూవీస్ బ్యానర్‌లో కొత్త చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ యాంకర్ సుమ కనకాల, నటుడు రాజీవ్ కనకాల కుమారుడు రోషన్ కనకాల ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని పి.విమల నిర్మిస్తున్నారు.. రోషన్ కనకాల పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ డిజెగా వైబ్రెంట్ అవతార్ పోస్టర్‌ను విడుదల చేశారు.. పోస్టర్‌లో రోషన్ గిరజాల జుట్టు, సన్ గ్లాసెస్‌తో డిజె సిస్టమ్‌తో మ్యూజిక్ ప్లే చేస్తూ హెడ్‌సెట్ ధరించి కన్పించారు. ఈపోస్టర్ చాలా ట్రెండీగా ఉంది. ఇంకా పేరు పెట్టని ఈచిత్రం న్యూ ఏజ్ రోమ్ కామ్‌గా రూపొందుతోంది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.

# శ్రీకళాసుధ తెలుగు అసోసియేషన్ పురస్కారాలు

శ్రీకళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా తెలుగు సినీ పరిశ్రమలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అవార్డులు అందిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తోంది.. ఈసంస్థ ఈ ఉగాదిసందర్భంగా కళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వ సిల్వర్ జూబ్లీ ఉగాది పురస్కారాలను అందించనుంది. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడ బేతిరెడ్డి శ్రీనివాస్




మాట్లాడారు. 1996 నుంచి నవంబర్ 21న ప్రారంభింపబడి గత 25 ఏళ్లుగా తెలుగు సినీ కళాకారులకు అవార్డులు అందిస్తున్నామన్నారు. ఈఏడాది 25వ సిల్వర్ జూబ్లీ లోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఉగాది రోజుల చెన్నైలో పురస్కారాల్ని అందజేయనున్నారు. ఈసందర్భంగా ఎంపిక చేసిన 25 మంది అవార్డు గ్రహీతలకు వెండి మెమోంటోలు ప్రదానం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ నరసింహ, మండలి బుద్ధప్రసాద్, డాక్టర్ ఆలీ, పి.సుశీల, నిర్మాత రవిశంకర్ వంటి ప్రముఖులు హాజరవుతున్నారు. ఉగాది రోజుల చెన్నైలో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

# 37 ఏళ్ల తర్వాత డిగ్రీ పట్టా



టాలీవుడ్‌లో ఫిల్మ్‌మేకింగ్‌లో ఓ ట్రెండ్‌కు శ్రీకారం చుట్టినవారిలో రామ్‌గోపాల్‌వర్మ ఒకరు. ఇప్పటికీ ఆయన నుంచి వచ్చిన చిత్రాలో సంచలనం రేపుతూనేఉన్నాయి.. ఇదిలా ఉంటే సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా కన్పించే ఆర్జీవీ తాజాగా ఓ ఆసక్తికరమైన అంశాన్ని పంచుకున్నారు. తాను ఇపుడు 37 ఏళ్ల తర్వాత ఆచార్య నాగార్జున వర్సిటీ నుంచి తన డిగ్రీ పట్టా అందుకున్నానని తెలిపారు. తాను 1985లో అప్పటి నాగార్జున వర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ చేస్తున్న సమయంలో అపుడు తీసుకోవటానికి ఇంట్రెస్ట్ చూపించలేదుని, కానీ ఇపుడు ఫైనల్‌గా తీసుకున్నానంటూ ఆ మూమెంట్‌ను పంచుకున్నారు. బుధవారం ఎపిలోని గుంటూరు జిల్లాలోని ఆచార్యనాగార్జున యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆర్జీవీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్జీవీ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది..


# వేసవిలోనూ పెదాలు పొడిబారుతుంటే..



**శీతల వాతావరణం, గాలిలోని తేమ కారణంగా పెదాలు పొడిబారిపోయి అక్కడి చర్మం పొలుసులుగా ఊడిపోవడం మనలో చాలామందికి అనుభవమే! అయితే కొంతమందికి వేసవిలోనూ ఈ సమస్య తలెత్తుతుంటుంది. అందుకు వాతావరణంతో పాటు అనేక కారణాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. కాబట్టి అవేంటో తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎండను తట్టుకుంటూ అధరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చంటున్నారు. మరి, ఇంతకీ ఎండాకాలంలో పెదాలు ఎందుకు పగులుతాయి. ఈ సమస్య నుంచి ఎలా బయటపడచ్చు?**

**అసలు కారణాలివే ! ...** ఎండాకాలంలో పెదాలు పొడిబారిపోయి పగలడానికి వాతావరణంతో పాటు మనం చేసే కొన్ని పొరపాట్లే కారణమంటున్నారు నిపుణులు.

- వేసవిలో వేడికి శరీరం డీహైడ్రేట్ అయిపోవడం సహజమే! దీనికి తోడు నీళ్ల సరిగ్గా తాగకపోతే దాని ప్రభావం ఆరోగ్యం పైనే కాదు. చర్మం పైనా పడుతుంది. దీంతో పెదాలు పగలడం గమనించచ్చు. కొంతమందిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది.
- ఎండ ప్రభావం పెదాలపై పడడం వల్ల కూడా అవి పొడిబారిపోతాయి. ముఖ్యంగా సూర్యరశ్మిలోని అతినీలలోహిత కిరణాలు చర్మానికి హాని చేస్తాయి. సున్నితంగా ఉండాల్సిన పెదాల చర్మాన్ని మందంగా, అట్టలు కట్టినట్లుగా మారుస్తాయి.



- వేసవిలోనూ అధరాల ఆరోగ్యానికి లిప్‌బామ్ ఉపయోగించడం చాలామందికి అలవాటే అయితే నాణ్యత లేని లిప్‌బామ్ కూడా ఇలా పెదాలు పొడిబారిపోవడానికి ఓ కారణం అంటున్నారు నిపుణులు. వీటి తయారీలో వాడే రసాయనాల వల్లే ఇలా జరుగుతుందట.
- కొంతమందికి పదే పదే నాలుకతో పెదాల్ని అద్దే అలవాటుంటుంది. నిజానికి మన నోటిలోని లాలాజలంతో పెదాల్ని ఇలా తేమగా మార్చుకుంటున్నామని అనుకుంటాం. కానీ ఈ అలవాటు అధరాల వద్ద ఉండే చర్మాన్ని పొడిబారుస్తుదని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. ఇదే అలవాటు ఎక్కువ కాలం పాటు కొనసాగితే పెదాల చర్మంపై ఈస్ట్ ఇన్ఫెక్షన్ కూడా వస్తుందట.

**ఇలా మృదువుగా మార్చుకోవచ్చు !.** ఎండ వేడిని తట్టు కుంటూ పెదాల వద్ద చర్మం తేమను సంతరించు కోవాలంటే ముందుగా చేయాల్సిన పని. నీళ్ల ఎక్కువగా తాగడం, నీటి శాతం అధికంగా లభించే పండ్లు, కాయగూరలు తినడం, దాహం, వేసినా వేయకపోయినా ఈ చిట్కాలు పాటిస్తే కొన్ని రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది.

- బయటి నుంచి తెచ్చుకున్న లిఫ్‌బామ్ కంటే వంటింట్లో దొరికే పదార్థాలతోనే అధరాల చర్మాన్ని మృదువుగా మార్చేసుకోవచ్చు. ఈ క్రమంలో జొజోబా నూనె, షియా, బటర్.. వంటివి నిర్ణీత వ్యవధుల్లో పెదాలకు అప్లై చేసి కాసేపు మర్దన చేయాలి.
- మనం తీసుకునే ఆహారంలో విటమిన్-బి లోపించినా పెదాలు పొడిబారి పోతాయంటున్నారు నిపుణులు. అందుకే ఈ విటమిన్ అధికంగా లభించే గుడ్లు, మాంసం, లివర్, ఆకుకూరలు, చేపలు, పాలు, ఛీజ్.. వంటివి రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

**విటమిన్లు లోపించడంవల్లే ..** మోతాదుకు మించి ఇవి ఎక్కువైనా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా విటమిన్-ఎ అధికంగా తీసుకుంటే అది కాలేయంలోకి చేరుతుంది. అలా పోగైన ఈ విటమిన్ ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి సప్లిమెంట్స్ తీసుకోవడం కంటే సహజసిద్ధం గానే దీన్ని తీసుకోవడం మంచిదంటున్నారు.

- కప్పు నీళ్లలో టీస్పూన్ జీలకర్ర వేసుకొని మరిగించుకోవాలి. ఆపై చల్లారనిచ్చి వడకట్టుకొని తాగాలి. ఇలా చేస్తే పలిగిన పెదాల నుంచి క్రమంగా ఉపశమనం కలుగుతుంది.
- గాలి, వెలుతురు ప్రసరించని చిన్న చిన్న గదుల్లో హ్యుమిడిటీ అధికంగా ఉంటుంది. ఈ కాలంలో పెదాలు పొడిబారడానికి ఇది కూడా ఓ కారణమే. కాబట్టి కిటికీలు, సరైన వెంటిలేషన్ లేని చోట హ్యుమిడిఫయర్‌ని అమర్చుకుంటే ఈ సమస్య తగ్గుతుంది.
- వీటితో పాటు కలబంద గుజ్జు, కొబ్బరి నూనె, కీరాదోస గుజ్జు, తేనె-చక్కెర స్క్రబ్.. వంటివి పెదాలపై అప్లై చేసి కాసేపు మర్దన చేసుకొని శుభ్రం చేసుకున్నా ఫలితం ఉంటుంది. ఈ పదార్థాలన్నీ చర్మానికి తేమను సైతం అందిస్తాయి. ❑

# యవ్వన చర్మానికి కలబంద!

**సీజన్‌కు తగ్గట్టుగా చర్మ సంరక్షణలోనూ మార్పులు చేసుకోవాలి. అయితే అన్ని సీజన్లలోనూ చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచే కలబంద సౌందర్య సాధనంగా ఎలా ఉపయోగపడుతుదంటే..**

- అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ కలబంద చక్కని మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది.
- ముఖం మీద కలబంద గుజ్జుతో రుద్దుకుంటే చర్మం బిగుతుగా మారుతుంది. నల్ల మచ్చలు తగ్గిపోతాయి.



- బాదం నూనె, అరటిపండు, అలోవెరా జెల్ ఫేస్‌ప్యాక్ పొడి చర్మానికి తేమను అందిస్తుంది. దాంతో చర్మం మృదువుగా మారుతుంది. ❑

# మహిళల్ని ఆర్థిక సాధికారత దిశగా..



**సాధారణంగా ఇంటర్మీడియట్ చదివే అమ్మాయిలు సినిమాలూ షికార్లంటూ కాలక్షేపం చేస్తారు. కానీ, బెంగళూరుకు చెందిన అనయ జేతానందని ఆ వయసుకే పెద్దరికం తెచ్చుకుని ఎందరికో చేయూతనందిస్తోంది. వారాంతాల్లో వర్క్‌షాపులు నిర్వహిస్తూ.. ఎందరో మహిళల్ని ఆర్థిక సాధికారత దిశగా నడిపిస్తోంది.**

'బెంగళూరు ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పదకొండో తరగతి చదువుతున్నా. గతేడాది ఓ రోజు మా వంటమనిషి ఏడ్చుకుంటూ వచ్చింది. ఏమైందని అడిగితే భర్త మద్యానికి బానిసయ్యాడని, తన సంపాదనతోనే ఇల్లు గడుస్తున్నా అతడిదే అధిపత్యమని, పిల్లల చదువుకోసం కూడా డబ్బు ఆదా చేయలేకపోతున్నానంటూ చెప్పింది. ఆ సంఘటన నన్ను కదిలించింది. మార్పునకు ప్రేరేపించింది. నాకున్న ఆర్థిక సమానత్వం వీళ్లకెందుకు లేదని పరిశోధన చేశాను. కష్టపడి సంపాదించిన సొమ్ము మీద వాళ్లకు నియంత్రణ ఉండదు. ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసుకునే లక్ష్యంతో వాళ్లకి బ్యాంకు ఖాతాలున్నాయా, ఖర్చు మీద నియంత్రణ ఉందా, భర్తలు లేదా తండ్రులే ఆర్థిక వ్యవహారాలు నిర్వహిస్తారా- అంటూ సర్వేలు నిర్వహించాం. వాటి సమస్య తీవ్రత అర్థమైంది. పురుషాధిక్య సమాజంలో ఆర్థిక స్వాతంత్ర్యం, వృత్తి నైపుణ్యాలు లేకపోవడం వల్లే ఇలా జరుగుతోందని అర్థమయ్యాక సాయం చేయాలనుకున్నా. వాళ్ల ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకున్నా. నిపుణులతో, నాకు మార్గదర్శకులైన అమ్మానాన్నలతో, శ్రేయాభిలాషులతో మాట్లాడా. మహిళలూ-ఆర్థిక అంశాలు-అధికారం అనే విషయాలకు సంబంధించి కోర్సు కూడా చేశాను. ఇలా అనేక అంశాలపట్ల అవగాహన పెంచుకుని ఫిన్విన్ స్థాపించాను. సొసైటీకి చెందిన వాళ్ల కథలు దయనీయం.

ఫిన్‌విన్ ఆర్థిక అక్షరాస్యత వర్క్‌షాప్‌లు నిర్వహిస్తుంది. ఇందులో వాళ్ల ఖర్చులను ట్రాక్ చేయడం. 50.30.20 నిష్పత్తిలో బడ్జెట్ తయారుచేయడం, ఎక్కడ ఖర్చు చేయొచ్చు. ఎక్కడ తగ్గించాలి. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం, బ్యాంకు ఖాతా తెరవడం, వివిధ మోసాల పట్ల అప్రమత్తత లాంటివెన్నో నేర్పుతాం. మొబైల్ క్లినిక్‌లు నిర్వహిస్తూ బ్యాంకులకూ సహకరిస్తున్నాం. మా సొసైటీలో ఒకరైన మాలతి తాను ఖాతా తెరవాలని ప్రయత్నిస్తే ఏవో పత్రాలు అడుగుతారు. చాలా సమయం పడుతుంది. కిట్‌లు స్టాక్‌లో లేవు. తర్వాత వస్తాయంటూ..కారణాలు చెప్పి పంపించేస్తున్నారని చెప్పింది. అది వినగానే వర్క్‌షాప్ తీరు మార్చేశాను. వాళ్ల ఆధార్ కార్డ్‌తో ఖాతా తెరిపించి, అరగంటలో గూగుల్ పే యాక్టివేట్ చేయడంతో, ప్రభుత్వ పథకాలను పొందగలుగుతున్నారు. వారి ఖాతాకు జీతాలు బదిలీ అవుతున్నాయి. పొదుపు చేయగలుగుతున్నాం. అవసరమైన వస్తువులు కొనుక్కుంటున్నామని సంతోషిస్తున్నారు. వీళ్లలో చాలామందికి ఫోన్ లేదు. భర్త లేదా తండ్రి నంబర్ ఆధార్‌కార్డుకు లింక్‌చేసి ఉంటుంది. అందుకే ఖాతా తెరవబోతే విఫలమవుతుంటుంది. అందుకే ఆధార్ నంబర్లను అప్‌డేట్ చేస్తున్నాం.



ఇంతవరకూ బెంగళూరు చుట్టుపక్కల సర్జాపూర్, జైనగర్ వంటి ప్రాంతాలకు చెందిన 750 మంది స్త్రీలకు శిక్షణ ఇచ్చాం. 200 మంది స్త్రీలకు ఖాతాలు తెరిచాం. మురికివాడల్లో 15 వర్క్‌షాపులను నిర్వహించాం. నాకు లాభాపేక్ష కానీ ప్రశంసల మీద మోజు కానీ లేదు. వీళ్ల జీవితాలు బాగుండాలనేదే ఆశయం. అది నెరవేరితే చాలు'.

## చెలి చిట్కా




గ్రేవీల తయారీకి ఇంట్లో ఉల్లి పాయలు లేకపోతే క్యాబేజీ తురుమును ప్రత్యామ్నాయంగా వాడి చూడండి. కూరలు అదే రుచితో నోరూరించడం ఖాయం.

# ఆర్థిక ప్రణాళిక పక్కాగా..

**కొంత మంది మహిళలకు వచ్చే జీతం సర్దుకుంటే సరిపోతుంది. అనవసర ఖర్చులను తగ్గించుకోలేకపోవడంతో నెలాఖరుకి వారి చేతిలో పైసా ఉండదు. ఆదాయం సరిపోయేలా జాగ్రత్తపడటంకన్నా, ఆర్థికపరమైన ఖర్చుల్లో చేసే పొరపాట్లే అప్పుల బారిన పడేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ఇలా కాకుండా ఉండాలంటే పాటించాల్సిన సూచనలు, సలహాలను చెప్పుకొస్తున్నారిలా..**

ఆదాయాన్ని అవసరాలకు తగ్గట్లు వినియోగించడంలో సరైన ఆర్థిక ప్రణాళికను పాటించాలి. జీతం కన్నా ఎక్కువ ఉండే వ్యయాన్ని నియంత్రించు కోగలగాలి. ఏయే చోట్ల ఎక్కువ ఖర్చు అవుతుందో గుర్తించి, వాటి అవసరమెంతుందో ఆలోచించి ఆచితూచి అడుగులేయాలి. ముందుగానే కుటుంబం, పిల్లల ఖర్చులు, వ్యక్తిగతం అంటూ ఒక బడ్జెట్ వేసుకోవాలి.



వీటితోపాటు పండుగలు, ప్రత్యేకదినాలు అనారోగ్యాలు సహా అత్యవసర ఖర్చులు, భవిష్యత్తు అవసరాలనూ దృష్టిలో ఉంచుకోవాలి. రిటైర్‌మెంట్ తర్వాత కావాల్సిన ఫండ్‌నూ ఇప్పటి నుంచే పొదుపు చేయాలి. వీటన్నింటినీ సమన్వయం చేయడానికి ప్రస్తుతం చాలారకాల ఆన్‌లైన్ ఫోరమ్స్ చేయూతగా నిలుస్తున్నాయి.

**ఖర్చులను...** రెండు మూడు నెలలు ఖర్చుపెట్టే ప్రతిపైసాను ఒక పుస్తకంలో రాయాలి. అలాగే ఫోన్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా కూడా ఈ వివరాలను పొందుపరిస్తే, నెలంతా దేనికి ఎంత ఖర్చుపెట్టామో తెలుస్తుంది. రెండు నెలల తర్వాత అవసరం, అనవసరం అని రెండుగా వీటిని విడదీస్తే, ఎక్కువ నగదు వృథా అవుతోందో గుర్తించొచ్చు. రవాణా, బయటి ఆహారం, ఎంటర్‌టైన్‌మెంట్, మితిమీరిన షాపింగ్ వంటి ఖర్చులు తెలుస్తాయి. అవసరం కాని వాటిని నియంత్రించి, మరో ముఖ్యమైన పొదుపు కోసం కేటాయిస్తే మంచిది.

**దూరంగా...** క్రెడిట్ కార్డుపై అందించే రుణాలకు వీలైనంత దూరంగా ఉండాలి. ఎలక్ట్రానిక్ వస్తువుల కొను గోలులో తప్పనిసరై క్రెడిట్‌కార్డ్‌ను వినియోగించినా, వీలైనంత తక్కువకాలంల చెల్లించాలనే లక్ష్యం పెట్టుకొని ప్రయత్నించాలి. అలాగే ఒకేసారి రెండు మూడు రుణాలు తీసుకోవద్దు. అప్పుడు భారమనిపించదు. తిరిగి కట్టడం తేలిక అవుతుంది. తక్కువ సమయంలోనూ చెల్లించేయొచ్చు. వడ్డీ, చెల్లించే కాలం వంటివాటిలో ఏది అనువైనదో సలహా లేదా ప్రణాళిక అవసరమైనప్పుడు ఫైనాన్షియల్ ప్లానర్ లేదా క్రెడిట్ కౌన్సెలర్‌ను అడిగి తెలుసుకొంటే మంచిది.

**దూరంగా..** క్రెడిట్ కార్డుపై అందించే రుణాలకు వీలైనంత దూరంగా ఉండాలి. ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలులో తప్పనిసరై క్రెడిట్‌కార్డ్‌ను వినియోగించినా, వీలైనంత తక్కువకాలంలో చెల్లించాలనే లక్ష్యం పెట్టుకొని ప్రయత్నించాలి. అలాగే ఒకేసారి రెండు మూడు రుణాలు తీసుకోవద్దు. అప్పుడు భారమనిపించదు. తిరిగి కట్టడం తేలిక అవుతుంది. తక్కువ సమయంలనూ చెల్లించేయొచ్చు. వడ్డీ, చెల్లించే కాలం వంటివాటిలో ఏది అనువైనదో సలహా లేదా ప్రణాళిక అవసరమైనప్పుడు ఫైనాన్షియల్ ప్లానర్ లేద ఆక్రెడిట్ కౌన్సెలర్‌ను అడిగి తెలుసుకొంఏట మంచిది. ❑

# జొన్న దోసె..



**కావలిసినవి :** మినపప్పు- కప్పు, జొన్నపిండి-3 కప్పులు, అటుకులు-పావుకప్పు, మెంతులు-పావు టీ స్పూన్- ఉప్పు-అరటీస్పూన్, నూనె లేదా నెయ్యి-4 టీ స్పూన్‌లు.

**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి మంచి నీటిలో ఐదారు గంటల సేపు నానబెట్టాలి. ఆ తర్వాత నీటిని వంపేసి మిక్సీలో వేసి, ఉప్పు కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఆ పిండిని ఒక పెద్ద పాత్ర లోకి తీసుకుని, అదే జార్‌లో జొన్న పిండి, నీరు వేసి బాగా కలవడం కోసం కొద్దిసేపు గ్రైండ్ చేయాలి. దీనిని మినపప్పు మిశ్రమంలో వేసి బాగా కలిపి గట్టిగా మూత పెట్టి రాత్రంతా ఉంచాలి. ఉదయం పిండిని గరిటెతో కలిపి చూసుకుని తగినంత నీరు, ఉప్పు కలిపి దోసెలు వేసుకోవడమే. ఈ దోసెలు వేరుశనగపప్పు చట్నీ లేదా కొబ్బరి-పచ్చి శనగపప్పు చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి. ఇవి బరువు తగ్గాలనుకునే వారికి డయాబెటిస్ పేషెంట్‌లకు మంచి ఆహారం. ❑

# ఒమెగా 3తో సమస్యలు దూరం

**చక్కని చర్మం, రోగనిరోధకత, చురుగ్గా పనిచేసే మెదడు.. ఇవేగా మనం కోరుకునేది! ఇవి కావాలంటే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఇవి కొరవడితే.. అనేక సమస్యలూ చుట్టుముడతాయి.**



- పొడిబారిన చర్మం, కళ తప్పిన వెంట్రుకలు, ఊరికనే విరిగిపోయే గోళ్లు.. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు తగినంత లేకపోవడానికి చిహ్నాలే. ఒక్కోసారి చర్మంపై దద్దుర్లు, చుండ్రుకీ కారణమవుతాయి.
- ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. దేనిమీదా శ్రద్ధ చూపలేకపోతున్నా. చిన్న చిన్న విషయాలూ మరిచిపోతున్నా వీటిని ఆహారంలో చేర్చుకోవడం ప్రారంభించండి.
- ప్రసరమయ్యాక, మెనోపాజ్‌లో నడుము, జాయింట్ల, నొప్పులు వేధిస్తుంటాయి. వీటిని దూరం చేసుకోవడానికే కాదు. ఊరికే అలసిపోవడం, నిద్ర సరిగా పట్టకపోవడం వంటి సమస్యలకూ ఈ ఫ్యాటీ యాసిడ్‌లు తప్పనిసరే !
- చేపల నుంచి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా లభిస్తాయి. శాఖాహారులైతే అవిసెలు, చియా, వాల్‌నట్స్, సోయాబీన్ ఆయిల్, అవకాడో, నట్స్ నుంచి పొందొచ్చు. వీటిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోండి. అందం, ఆరోగ్యం, చురుకుదనం మీ సొంతం. ❑

# పిల్లలు మెచ్చే పుస్తకాల అరలు

పిల్లలకు సంబంధించిన వస్తువు ఏదైనా కానీ.. అది కచ్చితంగా వారిని ఆకట్టుకునేలా ఉండి తీరాలంతే. అందుకే మరి, పుస్తకాల బ్యాగు నుంచి పెన్నుల బాక్సు వరకూ ప్రతిదీ పిల్లలు మెచ్చే మోడళ్లలోనే వస్తున్నాయి. ఇప్పుడు అదే తరహాలో 'కిడ్స్ బుక్ షెల్ఫ్'కూడా వచ్చేసింది. కారూ, జీపూ, చెట్టూ, ఇల్లూ.. ఇలా చిన్నారులకిష్టమైన బొమ్మల రూపాల్లో ఈ పుస్తకాల అరలు అందుబాటులో ఉన్నాయి గదిలో గోడ పక్కన పెట్టుకునేలా ఉండే ఈ అరల్లో పుస్తకాలూ, బొమ్మల్లాంటివి దేనికదె సర్దుకునేలా విడివిడిగా బోలెడన్ని అరలు ఉంటాయి. అవసరమైతే అక్కడే కూర్చుని హోంవర్క్‌లాంటివి రాసుకునేలా ప్రత్యేకంగా కుర్చీలాంటి ఏర్పాటూ ఉంటుంది. ఇలా రెడీమేడ్‌గా దొరుకుతున్నవే కాకుండా కావాలంటే మీ బుజ్జాయిల గదికి సరిపోయే పుస్తకాల అల్మారానీ ప్రత్యేకంగా డిజైన్ చేయించుకోవచ్చు కూడా.



# అష్టలక్ష్మి

ఒకసారి తుకారాం భార్యనది నుంచి నీరు తెస్తోంది. ఇంతలో ఒక స్త్రీ ఎదురుగా వస్తోంది. ఆపాదమస్తకం మేలిమి బంగారు నగలు ధరించిన ఆమెను చూడగానే కళ్ల మిరిమిట్లు గొల్పగా అమ్మ! మీరెవరు! అనడిగింది తుకారం భార్య. 'అష్టలక్ష్మిని' అందామె. అంటే స్పష్టత కోసం అడిగింది తుకారాం భార్య. సకల సంపదలను ఇచ్చే మహాలక్ష్మిని. నేను నివాసమున్న చోట ధనధాన్యాలతో పాటు సర్వ సుఖాలూ ఉంటాయి అంది దేవత. నువ్వు లేకపోవడం వల్లే మేం అష్ట కష్టాలూ పడుతున్నాం. మా ఇంటికి కూడా రావచ్చు కదమా? అంది తుకారాం భార్య ఆశగా. సరే రేపు ఉదయం మీ ఇంటికి తప్పక వస్తాను అంటూ అక్కణ్ణించి మాయమైంది లక్ష్మీదేవి. తుకారం భార్య ఆనందంగా ఇంటికి వెళ్లింది. మర్నాడు అష్టలక్ష్మి తుకారాం ఇంటికి వచ్చి తలుపు తట్టింది. పరుగున వచ్చి తుకారాం భార్య ఆనందంగా తలుపులు తీసింది. అమ్మా నీ కోసమేఎదురు చూస్తున్నాను అంది. కానీ అష్టలక్ష్మి ఇంట్లో ప్రవేశించలేదు. గుమ్మానికి బయటే నిలుచుంది. తుకారాం భార్య ఎంత ప్రార్థించినా.. నన్ను ఆహ్వానించాల్సింది నువ్వొక్కదానివే కాదు. నా భక్తుడు తుకారాం కూడా వచ్చి పిలిస్తే గానీ లోనికి రాలేను అంది. లోపల ఉన్న తుకారాంకు ఆ మాటలు వినిపించాయి. పరుగున వచ్చి సాష్టంగపడి అమ్మా నేనెన్నడూ నిన్నురమ్మని కోరలేదు నువ్వు గనుక ఇంట్లో నివాసం ఉంటే.. ఆ సంపదల వ్యామోహంలో పడి, దేవునిపై సరిగా ధ్యాస నిలవదు. స్వామిని స్మరించని నా జీవితానికి ధన్యత లేదు కదా! కనుక మమ్మల్ని ఆశీర్వదించి వెళ్లమా! అంతే చాలు అంటూ ప్రార్థించాడు. జీవిత పరమార్థం బోధపడిన తుకారాం భార్య కూడా అష్టలక్ష్మికి మౌనంగా నమస్కరించింది. ❑



ఆధ్యాత్మికం

# ఐపిఎల్‌కు ఈ స్టార్‌క్రికెటర్లు దూరం!




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఐపిఎల్ మరికొన్ని రోజుల్లో మొదలవుతోంది. 31వ తేదీ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ మధ్య తొలి మ్యాచ్‌జరుగుతుంది. అన్ని ఫ్రాంచైజీలు ఈ లీగ్‌కోసం రెడీ అవుతున్నాయి. కొందరు కీలకమైన ఆటగాళ్లు మాత్రం ఈసారి పిఎల్‌కు దూరం అయ్యారు. ఈఆటగాళ్లు వివిధ కారణాలతో ఐపిఎల్ 2023కి దూరం అవుతున్నారు. టీమిండియా స్టార్లు రిషబ్‌పంత్, జస్‌ప్రీత్‌బుమ్రా, శ్రేయస్ అయ్యర్‌తోపాటు ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ విల్‌జాక్స్ కూడా దూరం అవుతున్నవారి జాబితాలో ఉన్నాడు. బంగ్లాతో జరిగిన వన్డేసిరీస్‌లో గాయపడిన విల్‌జాక్స్ ఈ ఏడాది ఐపిఎల్‌కు దూరం అవుతున్నట్లు తేలింది. వెన్నునొప్పితో శస్త్రచికిత్స చేయించుకున్న బుమ్రా మరికొన్ని నెలలపాటుక్రికెట్‌కు దూరం కాకతప్పదు. ఈక్రమంలోనే ఆతడు ఐపిఎల్‌కు దూరం అవుతున్నాడు.

గత ఏడాదిచివరిలోన్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కోసం ఇంటికి వెళుతూ కారు ప్రమాదానికి గురైన టీమిండియా కీపర్‌బ్యాటర్ రిషబ్‌పంత్ పూర్తిగా కోలుకోలేదు. కాళ్లకు పలు శస్త్రచికిత్సలుచేసారు. ఈక్రమంలోనే ఆతడు ఈ ఏడాద ఇఐపిఎల్ ఆడటంలేదని ఢిల్లీ కేపిటల్స్ మేనేజ్‌మెంట్‌తెలిపింది. ఆతనిస్థానంలో ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు జట్టుపగ్గాలు అప్పగిస్తోంది. ఇక టీమిండియా యంగ్‌ప్లేయర్ శ్రేయస్ అయ్యర్‌కూడా ఈ జాబితాలో చేరాడు. గవాస్కర్‌ట్రోఫీలో నాలుగో టెస్టు ఆడుతున్న సమయంలో ఆతనికి మరోసారి వెన్నునొప్పిరావడంతో ఆటకు దూరం అవుతున్నాడు. ఇందుకోసం మరో కెప్టెన్‌కోసం కోల్‌కత్తా నైట్‌రైడర్స్ అన్వేషిస్తోంది. మొత్తంగా జస్‌ప్రీత్‌బుమ్రా, రిషబ్‌పంత్, కైల్ జెమీసన్, ఝైరిచర్డ్‌సన్; ప్రసిద్‌కృష్ణ, విల్‌జాక్స్‌లు దూరంకాగా అదే జాబితాలో జానీ బెయిర్‌స్టో, అన్రిచ్‌నోర్జే, శ్రేయస్ అయ్యర్ తదితరులు చేరుతున్నారు.



## ప్రపంచ బాక్సింగ్ పోటీల్లో నిఖత్‌జరీన్ బోణీ

### అజర్‌బైజాన్ బాక్సర్‌పై గెలుపు

**న్యూఢిల్లీ, మార్చి 16:** బాక్సింగ్ ఛాంపియన్‌ప్రపంచపోటీల్లో తెలంగాణ మహిళా బాక్సర్ నిఖత్‌ఝరీన్ బోణీ చేసింది. 50 కిలోల విభాగంలో అజర్‌బైజాన్‌కుచెందిన ఇస్మయిలోవా అనఖానిమ్‌ను చిత్తుచేసి రౌండ్ ఆఫ్ 32లోకి ప్రవేశించింది. మ్యాచ్మ ఒదలుకాగానే తన పంచ్‌ల వర్షం కురిపించిన నిఖత్ ఎక్కడాప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వలేదు. తొలిబౌట్‌లోనే ఆధిపత్యంచూపించిన నిఖత్ ఇస్మయిలోవా మొహంపై పంచ్‌లతో దాడిచేసింది. అయితే రిఫరీ అడ్డుకుని ఆర్ఎస్‌సికింద నిఖత్ గెలిచినట్లుప్రకటించాడు. రిఫరీ స్టాప్స్ కంటెస్ట్(ఆర్ఎస్‌సి)కింద జరీన్‌ను గెలిచినట్లేప్రకటించాడు. ఇక 32వ రౌండ్‌లో ఆఫ్రికాకు చెందిన రౌమైసా బౌలమ్‌ను ఎదుర్కొనబోతోంది. మరోవైపు సాక్షి కూడా కొలంబియాకు చెందిన మారియాను 5:0తో చిత్తుచేసింది.

## వన్డే తొలిమ్యాచ్‌కు ఓపెనర్లు వాళ్లే!

### క్లారిటీ ఇచ్చిన కెప్టెన్ హార్ధిక్ పాండ్యా



**ముంబయి:** ఆస్ట్రేలియా భారత్ జట్లమధ్య జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలిమ్యాచ్ వాంఖడే స్టేడియంలో శుక్రవారం ప్రారంభం అవుతోంది. బావమరిది పెళ్లి కావడంతో కెప్టెన్ రోహిత్ శర్మ తొలివన్డేకు దూరం అయ్యాడు. ఈక్రమంలో టీమిండియాకు హార్ధిక్ పాండ్యా కెప్టెన్సీ పగ్గాలుచేపట్టాడు. తొలి వన్డేలో జట్టుకు శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు ఓపెనర్లుగావస్తారని తెలిపాడు. ఈమ్యాచ్‌లో వరుసగా గిల్, కిషన్‌ఓపెనర్లు కాగా మూడో స్థానంలో కోహ్లీ తర్వాత వరుసగా సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా బ్యాటింగ్‌చేసే అవకాశం ఉంది. అయితే వెన్నునొప్పితో బాధపడుతున్న శ్రేయస్ స్థానంలో ఎవరన్నది చెప్పలేదు. జూన్‌నెలలో జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆతడు ఆడే అవకాశం కూడా లేకపోలేదని అన్నాడు. టెస్టు జట్టులోస్థానం కోసం తను కనీసం 10శాతం కూడా కష్టపడలేదని, అలాంటపుడు తనకు ఛాన్స్ ఇవ్వడం కరెక్ట్‌కాదన్నాడు. తాను ఎథికల్‌గా చాలా బలమైన విలువలతో ఉంటానని చెప్పాడు. జట్టు అక్కడివరకూ చేరడానికినేను 10శాతం కాదు కనీసం ఒక్కశాతంకూడా ఏంచేయలేదు. అలాంటప్పుడు వేరేవాళ్లస్థానం నేను తీసుకోవడం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదు. టెస్టుల్లో ఆడాలని నేను అనుకుంటే కష్టపడి జట్టులో చోటుసాధిస్తా, అలాజరిగేవరకూ టెస్టులకు నేను అందుబాటులో ఉండనని క్లారిటీ ఇచ్చాడు.

## రన్‌మెషీన్‌ను ఊరిస్తున్న అవార్డులు!



**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగిన గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్టులోకోహ్లీ శతకంతో రాణించాడు. ఈ క్రమంలోనే వన్డేసిరీస్‌కోసం కూడా సిద్ధం అవుతున్నాడు. ఈ సిరీస్‌లో కోహ్లీకి కొన్ని అవార్డులు అడుగుదూరంలో ఉన్నాయి. అహ్మదాబాద్ టెస్టులో ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అందుకున్న కోహ్లీ వన్డే సిరీస్‌లో కూడాచెలరేగుతాడని ఫ్యాన్స్ అంటున్నారు. ఒక్కమ్యాచ్‌లో అయినాకోహ్లీకి ప్లేయర్ ఆఫ్‌దిమ్యా చ్ దక్కితే అతనుఅరుదైన ఘనతసాధిస్తాడు. ఆసీస్‌పైఅత్యధికంగా అవార్డులుఅందుకున్న క్రికెటర్లలోకోహ్లీ రెండోస్థానంలో ఉంటాడు. అహ్మదాబాద్ టెస్టులో వచ్చిన అవార్డు ఆసీస్‌పై కోహ్లీకి తొమ్మిదో అవార్డు. మరొక్క అవార్డు అందుకుంటే వివ్‌రిచర్డ్స్,ఇయాన్‌బోథమ్‌లతో సమానంగా పది ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డులతో జాయింట్ సెకండ్ ర్యాంక్‌లో ఉంటాడు. ఈజాబితాలోసచిన్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఆసీస్‌పై ఏకంగా 17 అవార్డులు గెలిచాడు. కాగా అహ్మదాబాద్‌లో కోహ్లీ75వ సెంచరీచేసాడు.ఇకవన్డేలవరకే తీసుకుంటూ కంగారూలపైకోహ్లీ ఎనిమిదిసెంచరీలుచేసాడు. మూడు వన్డేల్లో ఒక్కసెంచరీచేసినా ఆసీస్‌పై అత్యధిక సెంచరీలుచేసిన ఆటగాడిగా సచిన్‌రికార్డు సమంచేస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 13వేల పరుగుల మైలురాయిని అందుకోడానికి కోహ్లీ చేరువలో ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీ 262 వన్డేల ఇన్నింగ్స్‌లో 12,809 పరుగులతోఉన్నాడు. ఈ సిరీస్‌లో 191 పరుగులుచేస్తే 13 వేల పరుగులు రికార్డుకూడా అందుకుంటాడు.

## ధోనీ రిటైర్మెంట్‌పై రైనా టీజర్!



**ముంబయి:** భారత మాజీ కెప్టెన్ మహీంద్రసింగ్‌ధోనీ ఇంటర్నేషనల్‌క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచాయి. కానీ ఐపిఎల్‌లోమాత్రం ఈ కెప్టెన్‌కూల్ ఇంకా కొనసాగుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుని 4సార్లుటైటిల్ విజేతగానిలిపివేధోనీ ఐపిఎల్ 2023సీజన్‌కోసం ప్రస్తుతం చెన్నైలో టీమ్‌తోకలిసి ప్రాక్టీస్‌చేస్తున్నాడు. ధోనీ కూడా ఐపిఎల్ రిటైర్మెంట్‌ప్రకటన చెన్నైలోని చేపాక్‌స్టేడియంలోనే చేస్తాడని సంకేతాలిచ్చాడు. కరోనా కారణంగా 2019 తర్వాత మళ్లీ ఈ ఏడాది చేపాక్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ మ్యాచ్‌లు ఆడుతున్నది. ధోనీ రిటైర్మెంట్ రూమర్లపై మాజీ క్రికెటర్ సురేష్ రైనా స్పందించాడు. జట్టుతోపాటు ఇద్దరూ ఆడారు. రైనా ధోనీ ఫ్యామిలీ ఫ్రెండ్, ధోనీ కూతురు జీవాపుట్టినపుడు తొలుత రైనాకి చెప్పిన దోనీ బార్యసాక్షి ఆతర్వాత దోనీకిచెప్పమంది. ధోనీ,జడేజా,రైనాలు చాలాకాలం ఆప్తమిత్రుల్లాగా మెలిగారు. రెండేళ్లక్రితం చెన్నై జట్టులో రేగిన సమస్యకారణంగాధోనీతో విభేదించిన రైనా ఆ తర్వాత ఐపిఎల్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. ప్రస్తుతం దోహాలో లెజెండ్స్ లీగ్ ఆడుతున్న రైనా ధోనీ రిటైర్మెంట్‌పై స్పందించాడు. ధోనీ ఐపిఎల్ 2024 లో కూడా ఆడగలడు. నెట్స్‌లోచక్కగా బ్యాటింగ్‌చేస్తాడు. ఫిట్‌నెస్‌తోకనిపిస్తున్నాడు. అయితే ఐపిఎల్ 2023లో ఆతని ప్రదర్శనతోనే రిటైర్మెంటఠ్ ఆధారపడి ఉంటుంది. ఏడాదిపాటు ఆటకి దూరంగా ఉంటూ కేవలం ఐపిఎల్‌లోమాత్రమే ఆడటం పెద్దసవాల్ అన్నాడు.

## అంపైరింగ్‌కు గుడ్‌పై చెప్పిన అలీమ్‌దార్




**న్యూఢిల్లీ:** అంపైరింగ్‌లో దిగ్గజంగా వెలుగొంది 19 ఏళ్లపాటు నిరాఘాటంగా కెరీర్‌ను కొనసాగించిన అలీమ్‌దార్ ఇక కెరీర్‌కు గురువారం గుడ్‌బై చెప్పాడు. పాకిస్థాన్‌కు చెందిన 54 ఏళ్ల లీమ్‌దార్ ఐసిసి ఎలైట్ ప్యానెల్ అంపైర్‌గా విధులు నిర్వహించాడు. దిగ్గజ అంపైర్‌గా పేరుపొందిన ఆయన రికార్డుస్థాయిలో 435 అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైరింగ్‌చేసారు. ఇందులో 2007, 2011 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్స్‌తోపాటు 2010, 2012, టి20 ప్రపంచకప్‌ఫైనల్స్‌కు కూడా అంపైరింగ్‌చేసాడు. రెండువేలవ సంవత్సరంలో కెరీర్‌ప్రారంబించిన అలీమ్‌దార్ పాకిస్థాన్‌నుంచి ఐసిసి ఎలైట్ ప్యానెల్ అంపైరింగ్ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. మొత్తంగా 435 మ్యాచ్‌ల్లో 222 వన్డేలు, 144 టెస్టులు, 69 టి20 మ్యాచ్‌ల్లో అంపైరింగ్‌నిర్వహించారు. ఇక ఐదు వన్డే వరల్డ్‌కప్ ఏడు టి20 వరల్డ్‌కప్స్‌కు అంపైర్‌గాపనిచేసారు. 2009, 2010, 2011ల్లో వరుసగా మూడుసార్లు డేవిడ్‌షెపర్డ్‌ట్రోఫీలో ఐసిసి అంపైర్ ఆఫ్‌ది ఇయర్‌గా గెలిచాడు. అంపైర్‌గా లాంగ్‌జర్నీని బాగా ఎంజాయ్‌చేసానని, ఒక అంపైర్‌గా నాబాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పేరు తెచ్చుకోవడం గౌరవంగా ఫీలవుతున్నట్లు తెలిపాడు. అంపైరింగ్‌కెరీర్‌నుప్రారంభించిన కొత్తలో ఈస్థాయికి చేరుకుంటానని కలలో కూడా అనుకోలేదన్నాడు. మూడుసార్లు ఐసిసి అంపైర్‌ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలుచుకోవడం పెద్ద రికార్డు అని 19 ఏళ్ల తర్వాత ఇదే సరైన సమయం అని భావించి రిటైర్ అవుతున్నట్లు తెలిపాడు. కష్టపడి, మర్యాదగా నడుచుకుంటే కొత్తవిషయాలు నేర్చుకోవడం వంటివాటితో నేటి తరం అంపైర్లు వృద్ధిలోకి రాగలరనిఅన్నాడు. ఇక ఐసిసి తమ ఎలైట్‌ప్యానల్ అంపైరింగ్ సభ్యులను 12కి పెంచింది.

# వాణిజ్యం

## కుప్పకూలిన ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు

**వాషింగ్టన్, మార్చి 16:** సిలికాన్ వ్యాలీ బ్యాంకు వైఫల్యం తర్వాత మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకుతో పాటు మరో ఐదుగురు అమెరికా బ్యాంకుల డౌన్‌గ్రేడ్ కోసం సమీక్షలో ఉంచింది. క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ బ్యాంకులు ఇన్సూర్ చేయని నిధుల లిక్విడిటీపై ఆధారపడడం, అవాస్తవికత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. ట్రేడింగ్ నిలిపి వేయబడటానికి ముందు ప్యాక్‌వెస్ట్ బ్యాంకు షేర్లు 82శాతం క్షీణతకు గురికాగా, వెస్ట్రన్ అలయన్స్ బాన్ కార్ప్ బ్యాంకు స్టాక్స్ ధర సగానికిపైగా దిగజారింది. పదేళ్ల కింద ఆర్థిక మాంద్యం గరిష్టానికి చేరుకున్న సమయంలో వాషింగ్టన్ మ్యూచువల్ బ్యాంకు కుప్పకూలడం తర్వాత ఇది అతిపెద్ద సంక్షోభంగా ఉంది. అమెరికాలోని ప్రైవేట్ రుణదాత ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు విక్రయంతో సహా వ్యూహాత్మక ఆప్షన్లను అన్వేషిస్తోందని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. సమస్యాత్మక బ్యాంకు తన లిక్విడిటీని పెంచుకోవడానికి ఆప్షన్లను




పరిశీలిస్తోంది. పెద్ద ప్రత్యర్థి బ్యాంకుల నుంచి కొనుగోలు ఆసక్తిని పొందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నిధులు, లిక్విడిటీకి నష్టాలను ఉటంకిస్తూ రేటింగ్ ఏజెన్సీలు ఫిచ్, ఎస్అండ్‌పిలు బ్యాంకు రేటింగ్ డౌన్‌గ్రేడ్ చేశాయి. ఫెడరల్ రిజర్వ్, జెపి మోర్గాన్ సహా ఒప్పందాల కార్యకలాపాల ద్వారా నిర్వహణ కోసం 70 బిలియన్ డాలర్లకుపైగా నగదు నిల్వలు ఉన్నాయని బ్యాంకు వెల్లడించింది. ఈ ప్రకటన వచ్చినప్పటికీ స్టాక్ మార్కెట్లో తీవ్ర ఒత్తిడిని కంపెనీ షేర్లు ఎదుర్కొన్నాయి. ప్రస్తుతం అమెరికా, యూరప్ వ్యాప్తంగా ఉన్న బ్యాంకులపై ప్రజల నమ్మకం సన్నగిల్లుతున్న నేపథ్యంలో అక్కడి బ్యాంకింగ్ స్టాక్స్ వేగంగా పడిపోతున్నాఇయ. ఈ పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంపై తీవ్ర ఆందోళనలకు కారణ మవుతూ ప్రజల్లో భయాలను పెంచుతున్నాయి.

## ఫాక్స్‌కాన్‌కు ఆపిల్ ఎయిర్‌పాడ్ కాంట్రాక్ట్!

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఆపిల్ ఎయిర్‌పాడ్ల తయారీ కాంట్రాక్టును ఫాక్స్‌కాన్ దక్కించుకున్నట్లు సమాచారం. ఐఫోన్లు సహా మరి కొన్ని సెమీకండక్టర్లను మాత్రమే ఇప్పటి వరకు అందిస్తున్న ఈ సంస్థ ఇకపై ఎయిర్ పాడ్లు కూడా తయారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. ప్రస్తుతం ఎయిర్‌పాడ్లను చైనాకు చెందిన కంపెనీలు ఆపిల్‌కు సరఫరా చేస్తున్నాయి. అయితే చైనా నుంచి తయారీని ఇతర దేశాలకూ విస్తరించాలనే ప్రణాళికలో భాగంగానే తాజాగా




ఫాక్స్‌కాన్‌కు ఈ డీల్‌ను కట్టబెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ఫాక్స్‌కాన్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. సంస్థ సిఇఒ యాంగ్ లియూ ఇటీవల భారత్‌లో పర్యటించి ఆ విషయాన్ని ధృవీకరించారు. పర్యటనలో భాగంగా తెలంగాణలోనూ సందర్శించిన ఆయన ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తాజా ఎయిర్‌పాడ్ల తయారీ కేంద్రాన్ని తెలంగాణలోనే ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకోసం 200 మిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టొచ్చని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఒక నివేదిక పేర్కొంది. దీనిపై ఫాక్స్‌కాన్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ ఇంటర్‌కరెక్ట్ టెక్నాలజీ ద్వారా ఫాక్స్‌కాన్ తెలంగాణలో ప్లార్ నెలకొల్పే అవకాశం ఉందని కంపెనీలోని ఓ ఉన్నతాధికారి తెలిపినట్లు పేర్కొంది. ఈ యేడాది ద్వితీయార్థంలోనే నిర్మాణ పనులు ప్రారంభం కావొచ్చని తెలుస్తోంది. 2024 ఆఖరుకల్లా తయారీ ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. ఆపిల్ సూచన మేరకే ఫాక్స్‌కాన్ భారత్‌లో ఎయిర్‌పాడ్లను తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా పూర్తి వివరాలు కంపెనీ నుంచి రావాల్సి ఉంది.

## అమ్మకాల్లో డిఎల్‌ఎఫ్ జోరు

**న్యూఢిల్లీ, మార్చి 16:** గురుగావ్‌లోని తమ హౌసింగ్ ప్రాజెక్టులో 1,137 విలాసవంతమైన ఫ్లాట్లనువిక్రయించినట్లు ప్రముఖ స్థిరాస్తిసంస్థ డిఎల్‌ఎఫ్ లిమిటెడ్ గురువారం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ ధర రూ.7 కోట్లకుపైనే ఉంటుందని పేర్కొంది. ఆ లెక్కన రూ.8000 కోట్లఆదాయం లభించినట్లు వెల్లడించింది. కేవలం మూడు రోజుల్లోనే విక్రయాలు పూర్తయినట్లు తెలిపింది. ప్రధాన నగరాల్లో ప్రీమియం ఫ్లాట్లకు ఉన్న గిరాకీకి ఇది నిదర్శనమని పేర్కొంది. "గురుగావ్‌లోని సెక్టార్ 63, గోల్ఫ్ కోర్స్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ప్రాంతంలో 'ది ఆర్బర్' పేరుతో ఈహౌసింగ్ ప్రాజెక్టును 25ఎకరాల్లో అభివృద్ధిచేశాం. ఈప్రాజెక్టులో మొత్తం ఐదుటవర్లు ఉంటాయి. ఒక్కోదాంట్లో 38-39 అంతస్తులుంటాయి. ఒక్కో ఫ్లాట్‌లో 4 బెడ్‌రూమ్‌లు ఉండనున్నాయి" అని డిఎల్‌ఎఫ్ తెలిపింది. అయితే విక్రయాలను అధికారికంగా ప్రారంభించడానికి ముందు నిర్వహించిన 'ప్రీ-ఫార్మల్ లాంచ్'లోనే ఈఫ్లాట్లన్నీ అమ్ముడైనట్లుతెలిపింది. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా భారత్‌లో డిఎల్‌ఎఫ్ అతిపెద్ద స్థిరాస్తి సంస్థ. ఏప్రిల్-డిసెంబర్ మధ్య కంపెనీసేల్స్ బుకింగ్‌లు 45శాతం వృద్ధితో రూ.6599కోట్లకు చేరాయి. క్రితంయేడాదితో పోలిస్తే రూ.4,544కోట్లుగా ఉంది. ఈ యేడాది ఢిల్లీ, గురుగావ్, పంచకుల, చెన్నైలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులు ప్రారంభించింది. ఈ కంపెనీ ఇప్పటి వరకు 330 మిలియన్ చదరపు అడుగుల్లో 153 ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది.

## 12% పెరిగిన వంటనూనె దిగుమతులు!

**న్యూఢిల్లీ, మార్చి 16:** ముడిపామాయిల్ దిగుమతుల్లో గణనీయమైన వృద్ధి కారణంగా ఈ యేడాది ఫిబ్రవరిలో వంటనూనె దిగుమతులు గతేడాది కంటే 12శాతం పెరిగి 10.98లక్షల టన్నులకు చేరుకున్నాయి. ఈ మేరకు పరిశ్రమల సంఘం సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్‌ఆఫ్‌ఇండియా (ఎఫ్‌ఇఎ)ప్రకటించింది.



గతేడాది ఇదేనెలలో వంట నూనె దిగుమతులు 9.83లక్షల టన్నులుగా ఉన్నాయి. సమీక్షించిన నెలలో నాన్-ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 36,389టన్నుల నుంచి 16,006 టన్నులకు తగ్గాయి. 2022 నవంబర్ నుంచి 2023 ఫిబ్రవరి మధ్య కాలంలో వంటనూనె దిగు మతులు 45.91లక్షల టన్నుల నుంచి 58.44 లక్షల టన్నులకు పెరిగాయి. ఇదే సమ యంలో నాన్-ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 99,938 టన్నుల నుంచి 43,135 టన్నులకు పడిపోయాయి. పరిశ్రమల సంస్థ ఈగణాంకాలను నవంబర్ -అక్టోబర్ మధ్యకాలానికి లెక్కిస్తుంది. కాగా నాన్ ఎడిబుల్ ఆయిల్ అనేవి వివిధ పరిశ్రమల్లో ఇంధనం, సబ్బు, డిటర్జెంట్, పెయింట్ వంటి వాటిని ఉత్పత్తి కోసం వినియోగిస్తారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం సూచీలు నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించాయి. అయితే సెంట్రల్ బ్యాంకు నుంచి 54 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకోనున్నట్లు క్రెడిట్ స్యూయిస్ ప్రకటించడంతో మార్కెట్లకు కాస్త ఉపశమనం కలిగింది. చివరికి సెన్సెక్స్ 78.94 పాయింట్లు లాభపడి 57,634.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.45 పాయింట్లు లాభపడి 16,989.60 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్, రిలయన్స్, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. క్వాంట్ సిస్టమ్స్ కొనుగోలును సొనాటా సాఫ్ట్‌వేర్ పూర్తి చేసింది. సొనాటా సాఫ్ట్‌వేర్ షేరు గురువారం 2.41శాతం క్షీణించి 806.85 రూపాయల వద్ద నిలిచింది. దివాలా ప్రక్రియ పరిష్కారంలో భాగంగా 8.67కోట్ల రూపాయలు ఇండస్ ఇండ్ బ్యాంకుకు చెల్లించేందుకు జీ ఎంటర్ టైన్ మెంట్ అంగీకరించింది. దీంతో ఈ షేరు 10శాతం పుంజుకొని రూ.207.95 వద్ద నిలిచింది. సుమితోమో వైరింగ్ సిస్టమ్స్ బ్లాక్ డీల్ ద్వారా 230 మిలియన్ షేర్లను విక్రయించనున్న నేపథ్యంలో సంవర్ధన మదర్‌సన్ షేరు 10.55 శాతం క్షీణించి 68.70 రూపాయల వద్ద నిలిచింది.

## గెయిల్ చేతికి జెబిఎఫ్ పెట్రో కెమికల్స్

**న్యూఢిల్లీ, మార్చి 16:** దివాలాపరిష్కార చర్యల్లో ఉన్న జెబిఎఫ్ పెట్రోకెమికల్స్ కంపెనీని ప్రభుత్వరంగ సంస్థ గెయిల్ కొనుగోలు చేయనుంది. రూ.2,079 కోట్లతో గెయిల్ వేసిన బిడ్‌కు జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదం లభించింది. పెట్రోకెమికల్స్ వ్యాపారాన్ని విస్తరించాలన్న పట్టుదలతో గెయిల్ కొంతకాలంగా ఉంది. ఇప్పుడు జెబిఎఫ్ కొనుగోలుతో కంపెనీ తన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు వీలు పడుతుంది. తాము ఇచ్చిన రుణాలను జెబిఎఫ్ చెల్లించకపోవడంతో రుణదాతలు ఎన్‌సిఎల్‌టి అనుమతితో విక్రయానికి పెట్టారు. దీనికి గెయిల్ సమర్పించిన పరిష్కార ప్రణాళికకు ఎన్‌సిఎల్‌టి అహ్మదాబాద్ బెంచ్ ఆమోదం తెలిపినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం ఇచ్చింది. ఇండియన్ ఆయిల్, ఒఎన్‌జిసి కన్సార్షియంతో పోటీ పడి మరీగెయిల్ జెబిఎఫ్ బిడ్డింగ్‌లో విజేతగా నిలిచింది. ఐడిబిఐ బ్యాంకు రూ.5628 కోట్లను రాబట్టుకునేందుకు జెబిఎఫ్‌ను వేలం వేసింది. కొనుగోలులావాదేవీ ఇంకా పూర్తి కావాల్సి ఉందని గెయిల్ తెలిపింది. జెబిఎఫ్‌కు మంగళూరు సెజ్‌లో 1.25 మిలియన్ టన్నుల టెరెఫ్తాలిక్ యాసిడ్ తయారీ ప్లాంట్ ఉంది. గెయిల్‌కు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని పతా వద్ద పెట్రోకెమికల్ ప్లాంట్ ఉంది. ఇక్కడ 8,10,000 టన్నుల వార్షిక పాలీమర్స్ తయారు చేయగలదు. వచ్చే యేడాదికి మహారాష్ట్రలోని ఉసార్‌లో ప్రొపేన్ డీహైడ్రోజెనేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది.




## లెన్స్‌కార్ట్‌లో అబుదాబీ పెట్టుబడులు!

**ముంబై, మార్చి 16:** అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరణ దిశగా దేశీయ కళ్లజోళ్ల రిటైలర్ లెన్స్‌కార్ట్ సిద్ధపడుతోంది. ఇందుకుగాను 500 మిలియన్ డాలర్ల పెట్టుబడులు సమీకరించేందుకు ప్రణాళికలు రచించింది. ఈ మేరకు అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో కచ్చిత ఒప్పందంపై సంతకాలు చేసినట్లు లెన్స్‌కార్ట్ ప్రకటించింది. గతేఏడాది ఫండింగ్‌కు ఇది అదనం అని స్పష్టం చేసింది. ప్రారంభమద్దతుదారుల నుంచి ద్వితీయ వాటాల కొనుగోలు ద్వారా ఈ మొత్తాన్ని లెన్స్‌కార్ట్‌లో ఎడిఐఎ పెట్టుబడి పెట్టనున్నట్లు తెలుస్తోంది. తద్వారా 4.5 బిలియన్ విలువైన స్టార్టప్‌గా అవతరించనుంది. డేటా ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారం ట్రాక్సెన్ ప్రకారం మొదటి, రెండవ రౌండ్లలో మొత్తం 1.5 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. సాఫ్ట్ బ్యాంకు, ఆల్ఫా వేవ్ వంటి గ్లోబల్ సంస్థల మద్దతుతో గత 12యేళ్లుగా లెన్స్‌కార్ట్ అభివృద్ధి చెందుతోంది. మార్కెట్లో పోటీని తట్టుకుంటూనే, ప్రీమియం గ్లాసెస్, ఇతర కళ్లజోళ్ల ఉత్పత్తులను దేశీయంగా సరసమైన ధరలకు అందిస్తోంది. తద్వారా ఈ విభాగంలో భారత దేశపు అతిపెద్ద ప్లేయర్‌లలో ఒకటిగా ఎదిగింది.

## ఇద్దరు పైలట్లపై స్పైస్‌జెట్ వేటు!

**న్యూఢిల్లీ, మార్చి 16:** భద్రతా నియమాలను ఉల్లంఘించినందుకుగానూ దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తమ ఇద్దరు పైలట్లపై చర్యలు తీసుకుంది. విమానం గాల్లో ఉండగానే, హోలీ పండుగ రోజు కాక్‌పిట్ వారు వేడుక చేసుకున్నట్లు గుర్తించింది. దీనిపై విచారణకు ఆదేశించింది. హోలీ రోజు స్పైస్‌జెట్‌కు చెందిన ఇద్దరు పైలట్లు కాక్‌పిట్ స్వీట్లు, కూల్‌డ్రింక్స్‌ని ఎంజాయ్ చేశారు. దేశమంతా వేడుకల్లో మునిగిపోయిన సమయంలో వారు ఇలా వ్యవహరించారు. ఢిల్లీ నుంచి గువాహటికి వెళ్తోన్న విమానంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికుల భద్రతను పణంగా పెట్టి, ఇలా నిబంధనలు ఉల్లంఘించడాన్ని స్పైస్‌జెట్ తీవ్రంగా పరిగణించింది. 'ఆ సమయంలో విధుల్లో ఉన్న ఇద్దరు పైలట్లపై విచారణ ప్రారంభించాం, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాక్‌పిట్‌లో ఆహారం తీసుకునే విషయంలో కఠిన నియమావళి ఉంది' అని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.